# నా సంఘము

# మరియు ఇతరులు

# My Church and Others


## Mueller

ముల్లర్

Translated by

Rev. Jyothi Benjamin, Principal



CLCI BIBLE INSTITUTE NIDUBROLU

Church of the Lutheran Confession of India

# నా సంఘము మరియు ఇతరులు

**(My Church and Others)**

A Summary of the teachings of the Lutheran Church
As distinguished from those of other denominations

**ఇతర క్రైస్తవ గ్రూపుల నుండి ప్రత్యేకపర్చబడిన లూథరన్ సౌవార్తిక సంఘ బోధల యొక్క సారాంశము**

**జాన్ థియోడార్ ముల్లర్**

**John Theodore Mueller**

**Translated by**
**Rev. Jyothi Benjamin, Principal**

Now I beseech you, brethren, mark them which cause divisions and offences contrary to the doctrine which you have learned and avoid them. Rom 16:17

సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా బేధములు ఆటంకములు కలుగజేయువారిని కనిపెట్టుకొని యుండుడని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. రోమా 16:17

**Church of the Lutheran Confession of India**
Christianpet - NIDUBROLU

# విషయసూచిక


1. పరిశుద్ధ లేఖనములను గూర్చిన సిద్ధాంతము
2. దేవుని సహజ జ్ఞానమును గూర్చిన సిద్ధాంతము
3. దేవుని గూర్చిన సిద్ధాంతము
4. దేవదూతల గూర్చిన సిద్ధాంతము
5. సృష్టిని గూర్చిన సిద్ధాంతము
6. మానవుడు మరియు దేవుని స్వరూపమును గూర్చిన సిద్ధాంతము
7. పాపమును గూర్చిన సిద్ధాంతము
8. రక్షణను గూర్చిన దేవుని ప్రణాళిక లేదా కృప యొక్క ఎన్నికను గూర్చిన సిద్ధాంతము
9. దేవుని కుమారుడైన క్రీస్తును గూర్చిన సిద్ధాంతము
10. క్రీస్తు యొక్క పని మరియు అధికారమును గూర్చిన సిద్ధాంతము
11. మార్పు చెందుటను గూర్చిన సిద్ధాంతము
12. క్రీస్తునందు విశ్వాసముంచుటను గూర్చిన సిద్ధాంతము
13. నీతిమంతులుగా తీర్చబడుటను గూర్చిన సిద్ధాంతము
14. మారుమనస్సును గూర్చిన సిద్ధాంతము
15. పరిశుద్ధ పరచబడుట మరియు సత్క్రియలను గూర్చిన సిద్ధాంతము
16. ప్రార్థనను గూర్చిన సిద్ధాంతము
17. కృపా సాధనములు లేదా కృపా వాహనములను గూర్చిన సిద్ధాంతము
18. సువార్త మరియు ధర్మశాస్త్రమును గూర్చిన సిద్ధాంతము
19. సంస్కారములను గూర్చిన సిద్ధాంతము
20. పరిశుద్ధ బాప్తీస్మమును గూర్చిన సిద్ధాంతము
21. ప్రభురాత్రి భోజనము లేక బల్లారాధన సంస్కారమును గూర్చిన సిద్ధాంతము
22. సంఘమును గూర్చిన సిద్ధాంతము
23. పరిచర్యను గూర్చిన సిద్ధాంతము
24. అంత్య క్రీస్తును గూర్చిన సిద్ధాంతము
25. సంఘము మరియు ప్రభుత్వమును గూర్చిన సిద్ధాంతము
26. వివాహమును గూర్చిన సిద్ధాంతము
27. మృతుల పునరుత్థానమును గూర్చిన సిద్ధాంతము
28. తీర్పును గూర్చిన సిద్ధాంతము
29. నిత్యజీవము మరియు నిత్య నాశనమును గూర్చిన సిద్ధాంతము

# 1. పరిశుద్ధలేఖనముల గూర్చిన సిద్ధాంతము

## Doctrine of the Holy Scriptures

**ఈ క్రింది విషయములను మేము నమ్ముచున్నాము.**

**(ఎ).** పరిశుద్ధ లేఖనములు ఈ లోకములోని ఇతర రచనలవలే కాకుండా ప్రత్యేకముగా ఉండి అవి దేవుని వాక్యమైయున్నవని మేము నమ్ముచున్నాము. ఎందుకనగా పరిశుద్ధ రచయితలు వాటిని తమ స్వంత ఆలోచనలతో కాకుండా పరిశుద్ధాత్ముని ప్రేరణతో రచించిరి.

2 తిమోథీ 3:16-17 - దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది.

2 పేతురు 1:21 - ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా పలికిరి.

(యోహాను 17:8 - నీవు నాకు లనుగ్రహించినవన్నియు నీవలననే కలిగినవని వారిప్పుడు ఎరిగి యున్నారు.)

(1కొరింధి 2:13 - మనుష్యజ్ఞానము నేర్పు మాటలతోగాక ఆద్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము.)

**(బి).** ఆదినుండి ఈ పరిశుద్ధ లేఖనములు దేవుని వాక్యమైయుండి ఏవిధమైన తప్పులు, వ్యత్యాసములు మరియు విరుద్ధములు లేనివిగా కనుగొనబడటమే కాకుండ వాటియందంతట అమోఘమైన సత్యాలతో నిండియున్నవని మేము నమ్ముచున్నాము.

యోహాను 10:35 - లేఖనము నిరర్థకము కానేరదు గదా;

యోహాను 17:17 - సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీవాక్యమే సత్యము

**(సి).** సంఘములలో బోధింపబడుచున్న అన్ని సిద్ధాంతములు తీసుకొనుటకు ఈ పరిశుద్ధ లేఖనభాగములే మనకు ఒక దివ్యమైన ఊటగా ఉన్నవని, మరియు ఈ సంఘాలలో చెప్పబడుచున్న సిద్ధాంతములను మరియు బోధలను సరిగా అంచనా వేయుటకు ఈ పరిశుద్ధలేఖనభాగములే సరియైన ప్రమాణము మరియు కొలతయై ఉన్నవని మేము నమ్ముచున్నాము.

ఎఫెసి 2:20 - క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపోస్తలులును ప్రవక్తలను వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు.

1 పేతురు 4:11 - ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించునట్లు బోధింపవలెను;

యోహాను 5:39 - లేఖనములయందు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు, అవి నన్నుగూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

గమనిక: ఈ దినములలో అనేక క్రైస్తవ శాఖలవారు సిద్ధాంతములకు ఏ మాత్రము ప్రాముఖ్యతను ఇవ్వకపోవుచుండటవలన వారు చెప్పుచున్నది ఏ సిద్ధాంతమునకు సంబంధిచినదో కూడా మనము సరిగా నిర్ధారణ చేయలేకపోవుచున్నాము.

**(1).** రోమను కతోలిక సంఘమువారు మరియు తూర్పు సనాతన సంఘములవారు బోధించుచున్నట్లు ప్రాథమిక విశ్వాసమునకు ఉత్పత్తి స్థానము పరిశుద్ధ లేఖనములతోబాటుగా అప్రమాణిక గ్రంథములు మరియు పితృపారంపర్యాచారములు కూడా అవసరమను దానిని మేము తిరస్కరించుచున్నాము. ద్వి.కా 4:2; లూకా 16:27; యోహాను 8:31-32; (మార్కు 7:13; కొలస్సి 2:8)

**(2).** ఆధునిక కాలమునకు సంబంధించిన సంఘములైన రక్షణ సైన్యము, మోర్మన్లు (మోర్మను గ్రంథములోని ప్రత్యక్షతలు), క్వాకర్లు (ఆత్మలోని అంతరంగిక వెలుగు ద్వారా ప్రత్యక్షతలు), షేకర్లు (యానీ లీ యొక్క ప్రత్యేక ప్రత్యక్షతలు), నూతన యెరూషలేము సంఘము (స్వీడను ప్రత్యక్షతలు), ఆత్మలను ఆరాధించువారు (ఆత్మల లోకముద్వారా నూతన ప్రత్యక్షతలు), క్రైస్తవ శాస్త్రజ్ఞులు (శ్రీమతి మేరి బెకర్, జి.ఎడ్డిల యొక్క విజ్ఞాన మరియు ఆరోగ్య శాస్త్రము), సియోను లోని క్రైస్తవ కతోలిక సంఘము (లేక డొవైటీస్) మొదలగువారు చెప్పుచున్నట్లు ప్రమాణికమైన విశ్వాస ఊటకు మూలము "నూతన ప్రత్యక్షతలు" కూడా కారణము అను దానిని మేము తిరస్కరించుచున్నాము. హెబ్రీ 1:1-2; గలతీ 1:8; మత్తయి 28:19; 2తిమోథీ 3:15-17; లూకా 16:31.

**(3).** యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు, అతివాదులు, ఆధునిక మతవాదులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా ప్రమాణికమైన విశ్వాస ఊటకు మూలమైనవి లేఖనములు అయితే అది ఆ ప్రస్తుత కారణములకు సరిపోయినంత వరకు మాత్రమే అంగీకరించబడును అను దానిని మేము తిరస్కరించుచున్నాము. 1 కొరింథీ 1:21; కొలస్సీ 2:8; 2కొరింథీ 10:5; 1కొరింథీ 2:4,5,14 (1తిమోథీ 6:20-21)

**(4).** యూనిటేరియన్లు, అతివాదులు, క్వాకర్లు, ఆధునిక సెక్టేరియన్ సంఘములు (అనేక శాఖలలో ఆధునికమైనవారు) చెప్పుచున్నట్లుగా లేఖనములలో కేవలము కొద్దిగా మాత్రమే దేవుని మాటలు ఇమిడియున్నవి అనుదానిని మేము తిరస్కరించుచున్నాము. మత్తయి 5:18-19; (1కొరింథీ 15:54 - గ్రీకులో - వ్రాయబడినదైన వాక్యము)

**(5).** యూనిటేరియన్లు, అతివాదులు, ఆత్మలనారాధించువారు, నూతన యెరూషలేము సంఘములు, క్రిష్టియన్ చర్చ్ అను సంఘములు, ఆధునికి సెక్టేరియన్ సంఘములు మొదలగువారు చెప్పుచున్నట్లుగా లేఖనభాగములన్నియూ దేవుని ప్రేరణతో వ్రాయబడలేదు కనుక వ్రాసినవారు కొన్ని తప్పులు వ్రాయుటకు అవకాశము కలదు అను దానిని మేము తిరస్కరించుచున్నాము.

**(6).** రోమను కతోలిక సంఘము, తూర్పు సనాతన సంఘములు,షేకర్లు, మోర్మన్లు చెప్పుచున్నట్లు లేఖనములు అసంపూర్ణమైనవి అనుదానిని; రోమను కతోలిక సంఘము, తూర్పు సనాతన సంఘమువారు చెప్పుచున్నట్లు లేఖనములు మర్మముగా ఉన్నవి వాటికి సంఘముయొక్క వివరణ అవసరము అనుదానిని;

క్వాకర్లు మరియు మెన్నొనైట్లు చెప్పుచున్నట్లు లేఖనములకు అంతరంగిక వెలుగుతో వివరణ అవసరము అనుదానిని; క్రైస్తవ శాస్త్రజ్ఞులు చెప్పుచున్నట్లు లేఖనముల వివరణకు క్రైస్తవ విజ్ఞాన శాస్త్రము అవసరము అనుదానిని; క్రీస్తు సంఘములు, యూనిటేరియన్లు,ఆర్మేనియన్లు, ఆధునికవాదులు చెప్పుచున్నట్లు లేఖనముల వివరణకు మానవుని జ్ఞానము అవసరము అను మొదలగు వాదనలన్నిటిని మేము తిరస్కరించుచున్నాము. కీర్తనలు 119:105, 130; 2కొరింధీ 4:3-4; యోహాను 20:31; యోహాను 5:39; (ఎఫెస్సీ 3:3-4; కీర్తనలు 19:8)

**(7).** క్వాకర్లు, కాల్వనిస్టిక్ సంఘములు, కాంగ్రిగేషనిస్టులు, ప్రెస్బిటేరియనిస్టులు, మెథడిస్టులు, కాంబ్పెలిస్టులు (క్రీస్తు శిష్యులు), ఆధునికవాదులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా లేఖనములు పాపులను లేపుటకు మరియు వారిని మార్చుటకు శక్తిలేనివిగా ఉన్నవి అనుదానిని మేము తిరస్కరించుచున్నాము. యోహాను 6:63; రోమా 1:16; యాకోబు 1:21; యోహాను 17:20.

**(8).** రోమను కతోలిక సంఘము, తూర్పు సనాతన సంఘములు చెప్పుచున్నట్లు దైవబోధకులు మరియు సేవకులు కానివారు పరిశుద్ధ లేఖనభాగములను చదువుటను నిషేదించుట అను దానిని మేము తిరస్కరించుచున్నాము. మత్తయి 23:13; 1థెస్స 5:27; యోహాను 5:39; 2తిమోథీ 3:15

**గమనిక**: ప్రొటెస్టెంటుల పోటిని తట్టుకొనేందుకు ఈ సిద్ధాంతమును ఇంకా రోమను పీఠాధిపతులు అమలు చేస్తూ వారి సభ్యులందరిని అభిషేకము పొంది పరిశుద్ధ గ్రంథమును చదువమని చెప్పుచుందురు.

**గమనిక**: ఈ విధంగా లేఖనముల గురించి తప్పుడు సిధాంతములను ఆచరించు విధానము పైన పేర్కొనిన సంఘములలో మాత్రమే కాకుండ ఇంకా అనేక ఇతర సంఘములలో కూడా బోధించబడుచున్నవి. మనమున్నది ఆధునిక అతివాదయుగములో. ఈ దినాలలో బహు కొద్ది సంఘములు మాత్రమే నిజమైన ఆత్మ ప్రేరణతో కూడిన సిద్ధాంతములను బోధించుచున్నవి.

## 2. దేవుని సహజ జ్ఞానమును గూర్చిన సిద్ధాంతము
## Doctrine of the Natural Knowledge of God

**ఈ క్రింది విషయములను మేము నమ్ముచున్నాము.**

**(ఎ).** స్వాభావికముగా మనుష్యులందరు దేవునియొక్క సహజజ్ఞానమును కలిగియున్నారని మేము నమ్ముచున్నాము.

రోమా 1:18-20 దుర్నీతిచేత సత్యమును అడ్డగించు మనుష్యులయొక్క సమస్త భక్తిహీనతమీదను, దుర్నీతిమీదను దేవుని కోపము పరలోకమునుండి బయలుపరచబడుచున్నది. ఎందుకనగా దేవునిగూర్చి తెలియ శక్యమైనదేదో అది వారి మధ్య విశదమైయున్నది. ఆయన అదృశ్యలక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుటవలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులైయున్నారు.

**(బి).** ఈ సహజ జ్ఞానము పకృతిలోని దేవుని క్రియలవలన మాత్రమే కాకుండా, దేవుడు మానవుని హృదయములో ధర్మశాస్త్రమును వ్రాసియున్నాడు గనుక మానవుని మనస్సాక్షి వలనకూడా ఈ సహజ జ్ఞానమును పొందుకొనవచ్చునని మేము నమ్ముచున్నాము.

రోమా 2:14-15 - ధర్మశాస్త్రము లేని అన్యజనులు స్వాభావికముగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసినయెడల వారు ధర్మశాస్త్రము లేనివారైనను, తమకు తామే ధర్మశాస్త్రమైనట్టున్నారు. అట్టివారి మనస్సాక్షి కూడా సాక్ష్యమిచ్చుచుండగను, వారి తలంపులు ఒక దానిమీద ఒకటి తప్పు మోపుచు లేక తప్పులేదని చెప్పుచుండగను, ధర్మశాస్త్రసారము తమ హృదయములయందు వ్రాయబడినట్టు చూపుచున్నారు.

**(సి).** కాని మానవుని ఈ సహజజ్ఞానము అతడు రక్షింపబడుటకు ఏమాత్రమును సరిపోదని మేము నమ్ముచున్నాము.

రోమా 10:17 - కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును.

అపో.కా 4:12 - ఈ నామముననే మనము రక్షణ పొందవలెనుగాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏనామమున రక్షణ పొందలేము అనెను.

ఇంకా ఎఫెస్సి 2:11,12; రోమా 16:25; 1కొరింథీ 1:18-30 కూడా పోల్చండి.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

**(1).** యూనిటేరియన్లు, మోరమన్లు చెప్పుచున్నట్లు మానవుడు స్వాభావికముగా దేవుని సహజజ్ఞానమును కలిగియుండలేదను వాదమును మేము తిరస్కరించుచున్నాము. అపో.కా 17:27; కీర్తన 94:9; కీర్తన 10:1-3.

**(2).** క్వాకర్లు, ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు, నూతన యెరుషలేము సంఘములు, రక్షణ సైన్యము, కాల్వినిస్టిక్ సంఘములు, ఆధునికవాదులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా మనుష్యుడు, సువార్త ద్వారా బయల్పరచబడిన సత్యమునుబట్టి కాకుండ తనయొక్క స్వాభావికమైన జ్ఞానముద్వారా రక్షణ పొందగలడు అనుదానిని మేము తిరస్కరించుచున్నాము. యోహాను 1:18; యోహాను 17:3.

గమనిక:- ఈ తప్పుడు సిద్ధాంతము ఇప్పుడు సర్వసాధారమైపోయింది. స్వతంత్రవాదులు చేత ఇది ఇంకా విస్తారముగా ప్రబలుచున్నది. పుణ్యకార్యములు ఎన్ని ఎక్కువగా చేస్తే ఎవరైనా సరే రక్షణ పొందవచ్చుననేది వారియొక్క నినాదముగా ఉన్నది. ఆధునిక ఉదారవాదులు ఈ తప్పుడు సిద్ధాంతము ఇంకా ఎక్కుగా ప్రబలుటకు కృషిచేసినారు.

## 3. దేవుని గూర్చిన సిద్ధాంతము

## Doctrine of God

**ఈ క్రింది విషయములను మేము నమ్ముచున్నాము.**

**(ఎ).** మహత్తరమైన పరిశుద్ధ త్రిత్వ సిద్ధాంతమును మేము నమ్ముచున్నాము. అనగా ఒకే నిజమైన త్రియేక దేవుడు, తండ్రి కుమార పరిశుద్ధాత్ముడు అను ముగ్గురు భిన్నమైన వ్యక్తులుగాను, ఒకే దేవత్వమును కలిగినవారుగాను, ఒకే సమానమైన శక్తి కలిగినివారుగాను, ఒకే నిత్యత్వములోను మరియు ఒకే

మహాత్మ్యమును కలిగినవారుగాను ఉన్నారు. ఈ ముగ్గురిలో ప్రతి ఒక్కరు ఒకే దైవిక స్వభావమును చూపగలుగుటయే దీనికి కారనమైయున్నది.

1 కొరింథీ 8:4 - ఒక్కడే దేవుడు తప్ప వేరొక దేవుడు లేడనియు ఎరుగుదుము.

మత్తయి 28:19 - కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తీస్మమిచ్చుచు.....

యోహాను 10:30 - నేను (యేసును) తండ్రియును ఏకమై యున్నాము.....

**(బి).** ఈ విశ్వాస సంబంధమైన త్రిత్వసత్యము ఎంతో ప్రాథమికమైనదని మేము నమ్ముచున్నాము. ఈ పరిశుద్ధ త్రిత్వసిద్ధాంతమును త్రోసివేయు బోధకులందరు మరియు క్రైస్తవ తెగలన్నియు క్రీస్తు సంఘమునకు వెలుపలనే ఉన్నారు మరియు వార రక్షణపొందుకొనే అవకాశము ఏమాత్రమును లేకయున్నారు. ఈ సిద్ధాంతము స్వతంత్రవాదత్వమును ఖండించుచున్నది.

1యోహాను 2:23 - కుమారుని ఒప్పుకొనని ప్రతివాడును తండ్రిని అంగీకరించువాడు కాడు; కుమారుని ఒప్పుకొనువాడు తండ్రిని అంగీకరించువాడు.

**<u>లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.</u>**

**(1).** మోర్మన్లు, ఏడవదిన ఆరాధన సంఘములు చెప్పుచున్నట్లు దేవుడు పదార్థముతో సృష్టింపడినాడు అనుబోధను మేము తిరస్కరించుచున్నాము. యోహాను 4:24; (యెషయా 57:15).

**(2).** యూనిటేరియన్లు, ఆర్మేనియన్లు, మోర్మన్లు, ఏడవదిన ఆరాధన సంఘములు చెప్పుచున్నట్లు నిత్యత్వమునుండి ఉన్నవాడు ఒక్క దేవుడే కాకుండా నిత్యత్వమునుండి వచ్చినవారు ఇంకా ఇతరమైన వారుకూడా ఉన్నారనుదానిని మేము తిరస్కరించుచున్నాము. కీర్తన 90:2; రోమా 11:36; (యోహాను1:1-3)

**(3).** యూనిటేరియన్లు చెప్పుచున్నట్లుగా దేవుడు జరుగబోవు విషయములు ఎరుగనివాడు అను దానిని మేము తిరస్కరించుచున్నాము. హెబ్రీ 4:13; కీర్తన 139:1-4.

**(4).** యూనిటేరియన్లు, ఆర్మేనియన్లు, మోర్మన్లు, ఏడవదిన ఆరాధన సంఘములు చెప్పుచున్నట్లు దేవుడు సర్వంతర్యామి కాడు అనుదానిని మేము తిరస్కరించుచున్నాము. అపో.కా 17:27-28; యెషయా 6:3; (కీర్తన 139:7-13).

**(5).** యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు, నూతన యెరూషలేము సంఘములు, క్రిష్టియన్ చర్చ్ అను సంఘములు, క్వాకర్లు, మోర్మన్లు, షేకర్లు, ఏడవదిన ఆరాధనా సంఘములవారు, ఆత్మలను ఆరాధించువారు, క్రైస్తవ శాస్త్రజ్ఞులు, ఆధునికవాదులు మొదలగువారు చెప్పునట్లు దేవుడు త్రిత్వము కాదు అనువాదనను మేము తిరస్కరించుచున్నాము. (యోహాను 3:36; 5:23; 1యోహాను 5:12).

**(6).** ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు, నూతన యెరూషలేము సంఘములు, క్రిష్టియన్ చర్చ్ అను సంఘములు, క్వాకర్లు, మోర్మన్లు, షేకర్లు, ఏడవదిన ఆరాధనా సంఘములవారు, ఆత్మలను ఆరాధించువారు, రస్సెలైట్లు, క్రైస్తవ శాస్త్రజ్ఞులు, ఆధునికవాదులు, స్వతంత్రవాదులు మొదలగువారు చెప్పునట్లుగా కుమారుడైన క్రీస్తు, తండ్రి మరియు పరిశుద్ధాత్మలవలే దైవికస్వభావమ కలవాడు కాడు, వారివలే నిజమైన దేవుడు కాడు అనువాదనను మేము తిరస్కరించుచున్నాము. యోహాను 10:30; యోహాను 14:9; యోహాను 20:28; రోమా 9:5; 1యోహాను 5:20; యోహాను 5:23; 1యోహాను 2:23.

**(7).** ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు, నూతన యెరూషలేము సంఘములు, కాంబ్బెలైట్లు, క్వాకర్లు, మోర్మన్లు, షేకర్లు, ఏడవదిన ఆరాధనా సంఘములవారు, ఆత్మలను ఆరాధించువారు, క్రైస్తవ శాస్త్రజ్ఞులు, ఆధునికవాదులు, స్వతంత్రవాదులు మొదలగువారు చెప్పునట్లుగా పరిశుద్ధాత్ముడు, తండ్రి మరియు కుమారునివలె దైవికస్వభావమ కలవాడు కాడు, వారివలే నిజమైన దేవుడు కాడు అనువాదనను మేము తిరస్కరించుచున్నాము. అపో.కా 5:3-4; 1కొరింథీ 3:16; 2కొరింథీ 13:13.

**(8).** తూర్పు సనాతన సంఘము, ఇర్వింగైట్లు, పాత కాథలికులు, మొరావియన్ సహోదరులు చెప్పునట్లుగా పరిశుద్ధాత్ముడు, తండ్రియొద్ద నుండి గాని కుమారుని యొద్దనుండిగాని వచ్చువాడు కాడు అనుఅనుదానిని మేము తిరస్కరించుచున్నాము. యోహాను 15:26; గలతీ 4:6; యోహాను 16:14-15.

గమనిక:- ఈ ఆధునికవాదులు, లేక ఉదారవాదులు పరిశుద్ధ గ్రంథమును నమ్మని అతివాదులుగా ఉండి వారి యొక్క గ్రుడ్డి నమ్మకములనే అనుసరించువారు. అదేవిధంగా సెక్టేరియన్ సంఘములుకూడా ఈదినాలలో ఆధునికవాదులతో నిండిపోయిఉన్నది. వారియొక్క తప్పులు ఆధునికమైనవి కావు గాని ఎంతో పాతవి.

## 4. దేవదూతల గూర్చిన సిద్ధాంతము

## Doctrine of Angels

**ఈ క్రింది విషయములను మేము నమ్ముచున్నాము.**

**(ఎ).** అదృశ్యజీవులలో అత్యంత ప్రాముఖ్యమైనవి దేవదూతలు అని మేము నమ్ముచున్నాము.

కీర్తనలు 103:20-21 - యెహోవా దూతలారా, ఆయన ఆజ్ఞకులోబడి ఆయన వాక్యము నెరవేర్చు బలశూరులారా, ఆయనను సన్నుతించుడి. యెహోవా సైన్యములారా, ఆయన చిత్తమును నెరేర్చు ఆయన పరిచారకులారా, మీరందరు ఆయనను సన్నుతించుడి.

**(బి).** నిత్యము దేవుని స్తుతించుచూ దేవుని ఆజ్ఞలను చేరవేయుచూ మానవాళికి సేవచేయుచున్న దేవదూతలు, ఎల్లప్పుడు గొప్ప శక్తిగలిగి అనందించునవిగా స్థిరపరచబడియున్నవని మేము నమ్ముచున్నాము.

హెబ్రీ 1:14 - వీరందరు రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారము చేయుటకు పంపబడిన సేవకులైన ఆత్మలు కారా?

మత్తయి 25:31 తన మహిమతో మనుష్యకుమారుడు ఆయనతో కూడా సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనముమీద ఆసీనుడై యుండును.

కీర్తనలు 91:11-12 నీమార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును. నీపాదములకు రాయి తగులకుండ వారు నిన్ను తమ చేతులమీద ఎత్తి పట్టుకొందురు.

**(సి).** చెడ్డ దేవదూతలు పడిపోయిన ఆత్మలై, అంతము వరకు నిరాకరింపబడి, దేవునికిని మానవునికిని శత్రువులుగా ప్రకటింపబడి దేవుని కార్యములను నాశనముచేయుటకు ప్రయత్నించునవని మేము నమ్ముచున్నాము.

యూదా 6 - మరియు తమ ప్రధానత్వమును నిలుపుకొనక, తమ నివాసస్థలమును విడిచిన దేవతూతలను, మహాదినమున జరుగు తీర్పువరకు కటిక చీకటిలో నిత్యపాశములతో ఆయన బంధించి భద్రము చేసెను.

ఎఫెస్సి 6:12- ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోకనాధులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము.

1 పేతురు 5:8 - నిబ్బరమైన బుద్ధిగలమారై మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు.

**<u>లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.</u>**

**(1).** నూతన యెరూషలేము సంఘములు, ఆత్మలను ఆరాధించువారు చెప్పునట్లుగా దేవదూతలు చనిపోయినవారి ఆత్మలు అనుదానిని మేము తిరస్కరించుచున్నాము. యోహాను 8:44; (మత్తయి 22:30)

మోర్మన్లు, ఆత్మలను ఆరాధించువారు చెప్పునట్లుగా ఉన్నత స్థానమునకు లేపబడిన చనిపోయినవారి ఆత్మలే మంచి దేవదూతలని మరియు అపవిత్రమైన మరియు సంతోషములేక చనిపోయినవారి ఆత్మలే చెడ్డ దేవదూతలు అను వాదనను మేము తిరస్కరించుచున్నాము. మత్తయి 25:41; 1పేతురు 5:8; యూదా6; (2పేతురు 2:4; ప్రకటన 12:7-9)

**(3).** మోర్మన్లు, షేకర్లు చెప్పునట్లుగా దేవదూతలు లింగబేధము కలిగియుందురను దానిని మేము తిరస్కరించుచున్నాము. మత్తయి 22:30.

**(4).** క్రైస్తవ విజ్ఞానము చెప్పునట్లుగా దేవునినుండి మానవునికి చేరు ఆలోచనలు మరియు సమాచారములే దేవదూతలు అను వాదనను మేము తిరస్కరించుచున్నాము. పైన వివరించబడిన వాక్యభాగములను చూడుడి.

**(5).** యూనిటేరియన్లు, **ఈ క్రింది విషయములను మేము నమ్ముచున్నాము.**

**(ఎ).** యూనివర్సలిస్టులు, నూతన యెరూషలేము సంఘములు, ఆత్మలను ఆరాధించువారు, క్రైస్తవ శాస్త్రజ్ఞులు, చెప్పునట్లుగా వ్యక్తిగతమైన చెడు ఆత్మలు లేవు అను దానిని మేము తిరస్కరించుచున్నాము.

గమనిక:- ఆధునికవాదులందరు వ్యక్తిగతమైన చెడ్డ ఆత్మల ఉద్భవమును అంగీకరింపక చెడ్డ ఆత్మ అనునది కేవలము చెడుకు మాత్రమే పోలిక అని చెప్పుచున్నారు.

## 5. సృష్టిని గూర్చిన సిద్ధాంతము
## Doctrine of Creation

**ఈ క్రింది విషయములను మేము నమ్ముచున్నాము.**

**(ఎ).** దేవుడు పరలోకమును భూమిని తన శక్తిగల వాక్కుద్వారా ఆరు రోజలులలో లేఖనములలో వ్రాయబడిన సమయము ప్రకారము, ఒక క్రమపద్ధతిలో సృజించెనని మేము నమ్ముచున్నాము.

**(బి).** దేవుడు ఎంతో మంచిగా ప్రపంచమును సృష్టించినప్పుడు దానికి సాక్ష్యముగా ఏ మానవుడు లేనందువలన సృష్టికి సంబంధించిన విషయములకు మనము కేవలము పరిశుద్ధ గ్రంధములో దేవునిచేత వ్రాయబడిన ఈ వృత్తాంతము మీదనే మనము ఆధారపడవలెనని మేము నమ్ముచున్నాము.

గమనిక: పైరెండు విషయములకు ఈ క్రింది వాక్యభాగములను చూడుము.
ఆదికాండము 1:1 - ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. ఆదికాండము 1:31 ...ఆరవదినమాయెను. నిర్గ.కా 20:11 ఆరుదినములలో...

హెబ్రీ 11:3 ప్రపంచములు దేవుని వాక్యమువలన నిర్మాణమైనవనియు, అందునుబట్టి దృశ్యమైనది రనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసముచేత గ్రహించుకొనుచున్నాము.

కీర్తన 115:3 మాదేవుడు ఆకాశమందున్నాడు తన కిచ్ఛవచ్చినట్లుగా సమస్తమును ఆయన చేయుచున్నాడు.

కొలస్సి 1:16 ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను అధికారులైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయనద్వారాను ఆయననుబట్టియు సృజింపబడెను.

(2పేతురు 1:16-17 ఏయలనగా చమత్కారముగా కల్పించిన కథలను అనుసరించి మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క శక్తిని ఆయనరాకడను మేము తెలుపలేదు గాని ఆయన మహాత్మ్యమును మేము కన్నులార చూచినవారమై తెలిపితిమి.

జీవాణు పరిమాణ వృద్ధి సిద్ధాంతులు చెప్పునట్లుగా లోకము, దానిలోనివి అన్నియు జీవాణుపరిమాణ వృద్ధి ప్రకారము కాలానుగుణముగా ఒకదానిని నుండి మరియొకటి ఉద్భవించి వ్యాపించెను అనుదానిని మేము తిరస్కరించుచున్నాము. మరియు దైవ సృష్టిని గురించి లేఖనముల ప్రకారము ప్రకటింపబడని ప్రతి లేఖనానుసారము కాని సిద్ధాంతమును, బోధలను మేము తిరస్కరించుచున్నాము. కీర్తన 33:6; యోహాను 1:1-3; కీర్తన 148:5.

గమనిక: ఈ దినములలో అనేక ెన్క్టేరియన్ బోధకులు ఈ జీవాణు పరిమాణ సిద్ధాంతమును ఒప్పుకొనినను, వారలో కొందరు దైవానుసారమైన జీవపరిమాణ సిద్ధాంతమునకు అనుకూలము ఉన్నారు. అయితే ఇది కూడా లేఖనానుసారమైనది కాదు.

## 6. మానవుడు మరియు దేవుని స్వరూపమును గూర్చిన సిద్ధాంత ము

## Doctrine Man and the Image of God

దేవుడు మనయొక్క ఆది తల్లితండ్రులను మృగములవలెను మరియు తెలివిలేనివారుగాను లేక పూర్తిగా అభివృద్ధి చెందనివారుగాను సృజింపలేదు. వారిని తన స్వంత స్వరూపము, పోలిక చొప్పున, నిజమైన తన జ్ఞానముతోను, తనయొక్క ఖచ్చితమైన నీతితోను మరియు పరిశుద్ధతతోను మరియు నిజమైన ప్రకృతి జ్ఞానముతో సృజించెనని మేము నమ్ముచున్నాము.

ఆదికాండము 1:26-27 దేవుడు - మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదుము; వారు సముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను. దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను.

ఎఫెస్సి 4:24 నీతియు యధార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమును ధరించుకొనవలెను.

కొలస్సి 3:10 ఏలయనగా ప్రాచీనస్వభావమును దాని క్రియలతో కూడా మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలిక చొప్పున నూతనపరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారు.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

**(1).** రోమను కాథలిక్ సంఘమువారు చెప్పునట్లుగా మానవుని స్వాతంత్ర్యములోనే దేవుని పోలిక ఉన్నదని, అతనికి ఇవ్వబడిన అధికారము కేవలము అతనియొక్క కోర్కెలమీద మాత్రమేనని, అంతేకాకుండా, అతనికి ఇవ్వబడిన అసలయిన నీతి దేవునియొక్క స్వరూపములోని భాగము కాదని అది దేవునియొక్క కానుకయను

వాదనను మేము తిరస్కరించుచున్నాము. ఎఫెస్సీ 4:24; కొలస్సీ 3:10.

**(2).** రోమను కాథలిక్ సంఘము, యూనిటేరియన్లు, ఆర్మేనియన్లు, అతివాదులు చెప్పుచున్నట్లుగా దేవుని పోలిక అనునది ధృఢమైన నీతి మరియు పరిశుద్ధతలో లేదనియు, భూమిమీద ఉన్న సమస్తజీవులపై మానవునికి ఉన్న అధికారములో ఉన్నదను వాదనను మేము తిరస్కరించుచున్నాము. (పైన ఇవ్వబడిన వాక్యభాగములను చూడండి.)

**(3).** నూతన యెరూషలేము సంఘములు చెప్పునట్లుగా అసలు మొదటిగా మానవునికి ధృఢమైన నీతిలేదనియు తనయొక్క స్వశక్తి వలన తనలో దేవుని పోలికను ఏర్పరచుకొనినాడు అను వాదనను మేము తిరస్కరించుచున్నాము. (పైన ఇవ్వబడిన వాక్యభాగములను చూడండి.)

**(4).** యాడ్వెంటిస్టులు చెప్పునట్లుగా ఆదాము పరిపూర్ణమైన పరిశుద్ధుడు కాడుగాని నిజంగానే అమాయకుడు. ఆదికాండము 1:26-27 (పైన ఇవ్వబడిన వాక్యభాగములను చూడండి.)

**(5).** రస్సెలైట్లు, జీవాణు పరిమాణ సిద్ధాంతులు, ఆధునికవాదులు చెప్పునట్లుగా మానవుడు దేవుని పోలిక చొప్పున సృజింపబడలేదనియు మరియు మానవునికి మృగమునకు మధ్య ఎటువంటి తారతమ్యము లేదను వాదనను మేము తిరస్కరించుచున్నాము. (పైన ఇవ్వబడిన వాక్యభాగములను చూడండి.)

**(6).** రోమను కాథలిక్ సంఘము చెప్పునట్లు మానవుడు దేవుని ప్రత్యేకమైన కృపద్వారా మాత్రమే మానవుని శరీరము అక్షయతను పొందగలదను వాదనను మేము తిరస్కరించుచున్నాము. ఆ.కా 2:17.

**(7).** యూనిటేరియన్లు, ఆర్మేనియన్లు చెప్పునట్లుగా మొదట మానవుని శరీరము క్షయమైనదిగా సృజింపబడినదను వాదనను మేము తిరస్కరించుచున్నాము. రోమా 5:12; రోమా 6:23.

**(8).** ఏడవదిన ఆరాధన సంఘములవారు చెప్పునట్లుగా కేవలము మానవుని శరీరమే కాదు ఆత్మకూడా క్షయమైనదిగానే సృజింపబడినదను వాదనను మేము తిరస్కరించుచున్నాము. ఆ.కా 2:17; రోమా 6:23; మత్తయి 10:28.

**(9).** క్రైస్తవ శాస్త్రజ్ఞులు చెప్పునట్లుగా మానవుడు పడిపోయినప్పటికి నిజముగానే అక్షయమైనవాడు అనువాదనను మేము తిరస్కరించుచున్నాము. (పైన ఇవ్వబడిన వాక్యభాగములను చూడండి.)

గమనిక: దేవుని పోలిక అనగా అది నిజమైన దేవుని యొక్క జ్ఞానమును, పరిశుద్ధతను మరియు నీతి కలిగియున్నది అనునదియే దానిని సరైన అర్థము.

## 7. పాపమును గూర్చిన సిద్ధాంతము

## Doctrine Sin

**ఈ క్రింది విషయములను మేము నమ్ముచున్నాము.**

**(ఎ).** పడిపోయిన మనయొక్క ఆది తల్లితండ్రుల ద్వారా పాపము ఈ లోకములోనికి ప్రవేశించినదని మేము నమ్ముచున్నాము.

1యోహాను 3:8 అపవాది మొదటనుండి పాపము చేయుచున్నాడు గనుక పాపముచేయువాడు అపవాది సంబంధి.

యాకోబు 1:13-14దేవుడు కీడువిషయమై శోధింపబడనేరడు; ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు - నేను దేవునిచేత శోధింపబడుచున్నానని అనకూడదు. ప్రతివాడును తన స్వకీయమైన దురాశలచేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును.

**(బి).** పాపము ద్వారా కేవలము ఆది తల్లితండ్రులు మాత్రమేకాక వారియొక్క సహజవారసులందరు కూడా మొట్టమొదటి నీతిని కోల్పోయినారని నమ్ముచున్నాము.

**(సి).** అందువలన మానవులందరు కూడా పాపమువలన చనిపోవలసినవారై దేవుని ఉగ్రతకు గురికావలసినవారుగా ఉండిరని నమ్ముచున్నాము.

ఎఫెస్సి 2:1-3 మీ అపరాధములచేతను పాపములచేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతోకూడా బ్రతికించెను. మీరు వాటిని చేయుచు, వాయుమండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైనవారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, ఈ ప్రపంచ ధర్మముచొప్పున మునుపు నడచుకొంటిరి. వారితో కలిసి మనమందరము శరీరముయొక్కయు మనస్సుయొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమవారివలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమైయుంటిమి.

ఆదికాండము 8:21 ...నరుల హృదయాలోచన వారి బాల్యమునుండి చెడ్డది.

యోహాను 3:5-7 యేసు ఇట్లనెను - ఒకడు నీటిమూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. శరీరమూలముగా జన్మించినది శరీరమును ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది.

**(డి).** కాబట్టి మానవులు తమ స్వంత సామర్ధ్యతల ద్వారాకాని, లేదా తమయొక్క మంచి క్రియల ద్వారాగాని లేదా తమయొక్క అభివృద్ధి ద్వారాగాని, లేదా తమయొక్క నాగరికతను ద్వారాగాని మరణమును మరియు నిత్యనాశనమును తప్పించుకొని దేవునితో సమాధాన పడలేరని మేము నమ్ముచున్నాము.

రోమా 7:18 నాయందు, అనగా నాశరీరమందు మంచిది ఏదియు నివసింపదని నేనెరుగుదును. మేలైనది చేయవలెనను కోరిక నాకు కలుగుచున్నది గాని, దానిని చేయుట నాకు కలుగుటలేదు.

యాకోబు 2:10 ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు ఒక ఆజ్ఞ విషయములో తప్పిపోయినయెడల ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును.

2 కొరింథీ 3:5 మావలన ఏదైన అయినట్లుగా ఆలోచించుటకు మాయంతట మేమే సమర్థులమనికాదు; మా సామర్థ్యము దేవునివలనే కలిగియున్నది.

(కీర్తనలు 130:3 యెహోవా, నీవు దోషములను కనిపెట్టి చూచినయెడల ప్రభువా, ఎవడు నిలువగలడు?)

**(ఇ).** కాని మానవులందరు లోకముయొక్క దివ్యవిమోచకుడైన యేసుక్రీస్తులోని కృపద్వారా విశ్వాసముచేతనే రక్షింపబడిరని మేము నమ్ముచున్నాము.

రోమా 3:28 కాగా ధర్మశాస్త్రసంబంధమైన క్రియలు లేకుండా విశ్వాసమువలననే మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుచున్నారని యెంచుచున్నాము.

రోమా 8:1 కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్నవారికి ఏ శిక్షావిధియు లేదు.

రోమా 5:16-18 మరియు పాపము చేసిన యొకనివలన శిక్షావిధి కలిగినట్టు ఆ దానము కలుగలేదు. ఏలయనగా తీర్పు ఒక్క అపరాధమూలముగా వచ్చినదై శిక్షావిధికి కారణమాయెను; కృపావరమైతే అనేకమైన అపరాధముల మూలముగా వచ్చినదై మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుటకు కారణమాయెను. మరణము ఒకని అపరాధమూలముగా వచ్చినదై ఆ యొకనిద్వారానే యేలినయెడల కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకనిద్వారానే యేలుదురు. కాబట్టి తీర్పు ఒక్క అపరాధమూలమున వచ్చినదై, మనుష్యులకందరికిని శిక్షావిధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో, ఆలాగే ఒక్క పుణ్యకార్యమువలన కృపాదానము మనుష్యులకందరికిని జీవప్రదమైన నీతి విధింపబడుటకు కారణమాయెను.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

**(1).** కాల్వనిస్టిక్ సంఘములవారు చెప్పుచున్నట్లు, దేవుడు మానవుని పాపమును భరించునట్లుగా సృజించెను అనుబోధను మేము తిరస్కరించుచున్నాము. కీర్తనలు 5:5; యోహాను 3:16; 1యోహాను 2:16 (ద్వికా 32:4; ఆ.కా 1:26-27; 5:1-3)

**(2).** షేకర్లు మరియు క్రైస్తవ ఇశ్రాయేలీయులు చెప్పుచున్నట్లు, మన ఆది తల్లితండ్రులు చేసిన పాపము గొప్ప అతిక్రమముగా ఎంచబడి అది శిక్షకు పాత్రమైన ఆజ్ఞయైయున్నదను బోధను మేము తిరస్కరించుచున్నాము. ఆదికాండము 3:6.

**(3).** నూతన యెరూషలేము సంఘములు మరియు ఆధునికవాదులు చ్పెచున్నట్లు, లేఖనములలో లెక్కించబడిన మానవుని పతనస్థితి అది నిజముగా చారిత్రాత్మకమైన సంఘటనకాదుగాని అది కేవలము అలంకారమైనదను బోధను మేము తిరస్కరించుచున్నాము. రోమా 5:12; 1కొరింథీ 15:21-22; 1 కొరింథీ 11:3

**(4).** రోమను కథోలిక సంఘమువారు, తూర్పు సనాతన సంఘమువారు చెప్పుచున్నట్లు, మొదటి పాపము మానవజాతి యొక్క స్వభావమును పూర్తిగా పాడుచేయలేదుగాని, కేవలము మానవునికి ఇవ్వబడిన స్వాతంత్ర్యమును బలహీనపరచి, దేవుడు మనకు ఇచ్చిన కృపావరములను కోల్పోవునట్లుచేసినదను బోధను మేము తిరస్కరించుచున్నాము. యోహాను 3:5-6; ఎఫెసి 2:1; రోమా 3:23

**(5).** ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, నూతన యెరూషలేము సంఘములు, కాంపెబెల్లెట్లు, అడ్వెంటిస్టులు, ఆధునికవాదులు మొదలగువారు చెప్పునట్లుగా మొదటి పాపము అనేది లేదని, మరియు మానవుని స్వభావము సంపూర్తిగా ఆ మొదటి పాపముచేత చెడిపోలేదు, నాశనముచేయబడలేదను బోధను మేము తిరస్కరించుచున్నాము. రోమా 7:18; ఆ.కా 8:21; రోమా 5:12, కీర్తనలు 14:1; మత్తయి 7:17-18, ఎఫెస్సి 4:22.

**(6).** క్రైస్తవ శాస్త్రజ్ఞులు చెప్పునట్లుగా అసలు పాపమను మాటకు అర్థమేలేదను బోధను మేము తిరస్కరించుచున్నాము. పైన ఇవ్వబడిన వాక్యభాగములను పరిశీలించుము.

**(7).** రోమను కథోలిక సంఘమువారు చెప్పునట్లుగా, కామ క్రోధ మద మత్సర్యములను శరీర కోరికలు పాపములోనుండి ఉద్భవించినవికావను బోధను మేము తిరస్కరించుచున్నాము. రోమా 7:7; గలతీ 5:17; యాకోబు 1:15.

**(8).** రోమను కథోలిక సంఘమువారు చెప్పుచున్నట్లుగా, మరియమ్మ పాపములో గర్భమునపడి జన్మించిలేదను బోధను మేము తిరస్కరించుచున్నాము. యోహాను 3:6; యోబు 14:4; లూకా 1:46-47.

**(9).** ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు, నూతన యెరూషలేము సంఘములు, క్వాకర్లు, మోర్మన్లు, షేకర్లు, మెన్నోనైట్లు, ఏడవదిన ఆరాధనా సంఘములవారు, ఆధునికవాదులు, మొదలగువారు చెప్పునట్లుగా, ఆదాముయొక్క పాపకారణముగా మానవుడు దేవుని ఉగ్రతకు శాపమునకు గురికాలేదను బోధను మేము తిరస్కరించుచున్నాము. ఎఫెస్సి 2:3; ఆ.కా 2:17; రోమా 5:12.

**(10).** రోమను కథోలిక సంఘమువారు, తూర్పు సనాతన సంఘములవారు, ఆర్మేనియన్లు, సోకీనుయన్లు మొదలగువారు చెప్పునట్లుగా, కొన్ని పాపములు వాటంతటఅవే మాసిపోవునవి, మరికొన్ని ధర్మయుతమైనవి అను బోధను మేము తిరస్కరించుచున్నానము. యాకోబు 2:10; గలతీ 3:10; మత్తయి 5:18-19, యెహె 18:20.

**(11).** యూనిటేరియన్లు, కాంబెల్లట్లు, ఆర్మేనియన్లు, మోర్మన్లు, యాడ్వెంటిస్టులు, స్వతంత్ర బాప్టిస్టు మిషనువారు, మెన్నోనైట్లు, ఆధునికవాదులు చెప్పునట్లుగా చిన్న బిడ్డలలో పాపములేదను బోధను మేము తిరస్కరించుచున్నాము. ఆ.కా 6:5; కీర్తనలు 58:3; కీర్తనలు 51:5; యెషయా 48:8.

**(12).** రోమను కతోలిక సంఘమువారు చెప్పుచున్నట్లుగా కొన్ని పాపములు నిత్యత్వములో కాకుండా తాత్కాలికముగా శిక్షించబడును అను బోధను మేము తిరస్కరించుచున్నాము. ద్వి.కా 27:26; గలతీ 3:10; మత్తయి 12:36.

**(13).** రోమను కథోలిక సంఘవమువారు, ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, నూతన యెరూషలేము సంఘములు, మెథడిస్టులు, క్వాకర్లు, మోర్మన్లు, షేకర్లు, ఏడవదిన ఆరాధనా సంఘములవారు, ఆత్మలను ఆరాధించువారు, తూర్పు సనాతన సంఘములవారు, కాంబెల్లట్లు, మెన్నోనైట్లు, స్వతంత్ర బాప్టిస్టు మిషనువారు, మొరేవియన్లు మొదలగువారు చెప్పునట్లుగా మానవుడు పడిపోయినప్పటికినీ అతడు తన స్వతంత్ర చిత్తమును తిరిగి పొందుకొని, కొంత మంచి చేయుటకు అర్హతను పొందియున్నాడను బోధను మేమే తిరస్కరించుచున్నాము. 2కొరింథీ 3:5; ఎఫెస్సీ 2:1; రోమా 3:11-12; రోమా 7:18.

గమనిక: ఈ దినములలో హేతువాద భావాలతో చెడిపోయిన ఆధునిక ప్రెస్బిటేరియన్ సంఘములవారు లేఖనములలోని మొదటిపాపమును త్రోసిపుచ్చుచున్నారు. కొందరు ఆధునిక సిద్ధాంతవాదులు కూడా ఈ లేఖనభాగమును త్రోసివేయుచున్నారు.

## 8. కృపచేత ఎన్నికచేయబడుట లేదా ముందుగా నిర్ణయింపబడుటను గూర్చిన సిద్ధాంతము

## Doctrine of the Election of Grace or Predestination

**(ఎ).** కృపద్వారా ఎన్నికచేయబడుట లేదా రక్షణ కొరకు ముందుగా నిర్ణయింపబడుటను మనము నమ్ముచున్నాము. కాని, ఉగ్రత కొరకు ఎన్నికచేయబడుట లేదా శిక్షింపబడుటకొరకు నిర్ణయింపబడుటను మనము తిరస్కరించుచున్నాము.

రోమా 11:5-6 అలాగుననే అప్పటికాలమందు సయితము కృపయొక్క యేర్పాటుచొప్పున శేషము మిగిలియున్నది. అది కృపచేతనైన యెడల ఇకను క్రియల మూలమైనది కాదు.

రోమా 8:28-30 దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందుగా ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారగుటకు వారిని ముందుగా నిర్ణయించెను. మరియు ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను; ఎవరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చెను; ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమ పరచెను. ( 2పేతురు 3:9, యోహాను 3:16 కూడా పోల్చుము.)

**(బి).** దేవుని కృపద్వారాను మరియు క్రీస్తుయొక్క సద్గుణములద్వారా తప్ప మరి ఏ కారణము చేతనైనను మనము నిత్యత్వము కొరకు రక్షణపొందుదము అను ప్రతి సిద్ధాంతమును కూడా మనము తిరస్కరించుచున్నాము. కాని ఆయన ముందుగా మనలను ఎన్నుకొనుటకు గల కారణము మనము రక్షణపొందిన తదుపరి చేయబోవు మంచిపనులు, సరియైన గుణము, మనోనిశ్చయముగలిగి మన విశ్వాసమును మనము కాపాడుకొనగలమని ఆయన ముందుగానే తెలుసుకొనియున్నాడు గనుక.

రోమా 9: 11-12, 16 దేవుని ఏర్పాటుననుసరించిన సంకల్పము, క్రియల మూలముగా కాక పిలుచువాని మూలముగానే నిలకడగా ఉండు నిమిత్తము, పిల్లలింక పుట్టి మేలైనను కీడైననూ చేయకముందే పెద్దవాడు చిన్నవానికి దాసుడగును అని ఆమెతో చెప్పబడెను. ( కాగా పొందగోరువానివలననైనను, ప్రయాసపడువానివలనైను కాదుగాని, కరుణించు దేవునివలననే అగును.)

2 తిమోథీ 1:9 మన క్రియలనుబట్టికాక తన స్వకీయ సంకల్పమునుబట్టియు, అనాదికాలముననే క్రీస్తుయేసునందు మనకు అనుగ్రహింపబడినదియు, క్రీస్తుయేసను మన రక్షకుని ప్రత్యక్షతవలన బయలు పరచబడినదియునైన తన కృపనుబట్టియు, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలనుపిలిచెను. (రోమా 8:29-30; ఎఫెస్సీ 1:3-5 కూడా పోల్చుము)

**(సి).** ఎవరుకూడా నశింపకూడదని దేవుని కోరికయైయున్నది మరియు ఈ పాపపు లోకము కొరకు ఆయనయొక్క ప్రేమ సర్వజనీనమైనట్లుగా క్రీస్తుయొక్క విమోచన ప్రతిఒక్కరికొరకని మనము నమ్ముచున్నాము.

యోహాను 3:16-17 దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు.

మత్తయి 23:37 యెరూషలేమా, యెరూషలేమా, ప్రవక్తలను చంపుచును నీయొద్దకు పంపబడినవారిని రాళ్లతో కొట్టుచును ఉండుదానా, కోడి తన పిల్లలను రెక్కల క్రింద కేలాగు చేర్చుకొనునో ఆలాగే నేనును నీ పిల్లలను ఎన్నోమారులు చేర్చుకొనవలెననియుంటినిగాని మీరు ఒల్లకపోయిరి. (1తిమోథీ 2:4-6; అపో.కా 13:46, అపో.కా 7:51 కూడా పోల్చుము.)

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

**(1).** కాల్వనిస్టిక్ బాప్టిస్టువారు, కాల్వనిస్టిక్ మెథడిస్టువారు చెప్పునట్లుగా, దేవునియొక్క రక్షణకృప అనునది సర్వజనులకు కాదుగాని కేవలము ఎన్నికచేయబడినవారికొరకు మాత్రమే అను బోధను మేము తిరస్కరించుచున్నాము. రోమా 11:32, రోమా 3:19, మరియు పై వాక్యభాగములను చూడుడి.

**(2).** ఆర్మేనియన్లు, కాంబెల్లట్లు, తూర్పు సనాతన సంఘములవారు, స్వతంత్ర బాప్టిస్టువారు, సినెర్జిస్టులు, సెక్టేరియన్ సంఘములు మొదలగువారు చెప్పునట్లుగా, కృపద్వారా ఎన్నికచేయబడుట అనునది మానవునియొక్క మంచి ప్రవర్తనమీద ఆధారపడునను బోధను మేము తిరస్కరించుచున్నాము. రోమా 11:5-6; ఎఫెస్సీ 1:3-6; 2 తిమోథీ 1-9 రోమా 9:11.

**(3).** ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, షేకర్లు, మెథడిస్టులు, కంబర్లాండ్ ప్రెస్బుటేరియన్లు, రక్షణసైన్యము మొదలగువారు చెప్పునట్లుగా కృపద్వారా ఎన్నికచేయబడుట అనునది నిత్యత్వములో ఏర్పాటు చేయబడినది కాదుగాని, కాలానుగుణముగా అది జరుగును అను బోధను మేము తిరస్కరించుచున్నాము. 2తిమోథీ 1:9; రోమా 9:11; ఎఫెస్సీ 1:3-5.

**(4).** యూనిటేరియన్లు, నూతన యెరూషలేము సంఘములు, మోర్మను మొదలగువారు చెప్పునట్లుగా అసలు కృపద్వారా ఎన్నికచేయబడుట అనునది లేదుగాని కేవలము మానవుడు తనకు తానుగానే తన ఎన్నికను మరియు రక్షణను కనుగొనవలసియున్నదను బోధను మేము తిరస్కరించుచున్నాము. ఎఫెస్సీ 1:3-6; 2 థెస్స 2:13; యోహాను 15:16 (ఆర్మేనియన్లు మరియు మరికొందరు అధునిక సంఘములవారు)

**(5).** కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, ప్రెస్బుటేరియన్లు, కాల్వనిస్టిక్ బాప్టిస్టులు, కాల్వనిస్టిక్ మెథడిస్టులు మొదలగువారు చెప్పునట్లుగా కృపద్వారా ఎన్నికచేయబడుట అనునది క్రీస్తుద్వారా కాకుండా మరియు క్రీస్తు పాప ప్రాయిశ్చితకార్యముతో నిమిత్తములేకుండా కేవలము తండ్రియైన దేవునిమీద ఆధారపడిన కార్యము అను బోధను మేము తిరస్కరించుచున్నాము. ఎఫెస్సీ 1:3-6; 2 తిమోథీ 1:9.ఔ

**(6).** కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, ప్రెస్బుటేరియన్లు, కాల్వనిస్టిక్ బాప్టిస్టులు, కాల్వనిస్టిక్ మెథడిస్టులు మొదలగువారు చెప్పునట్లుగా ఎన్నిక అనునది అంతా కేవలము కృపనుండే రాదు లేదా గొప్ప పాపములతో నిమిత్తము లేకుండా విశ్వాసమును కోల్పోయినవారికి కూడా ఈ ఎన్నికలేదు అను బోధను మేము తిరస్కరించుచున్నాము. కీర్తనలు 51:10-13; మత్తయి 26:69; 2 సమూ 12:1-13; కీర్తనలు 37:24; యోహాను 20:25, 29.

**(7).** రోమను కథోలిక సంఘమువారు చెప్పునట్లుగా కృపద్వారా ఎన్నిక చేయబడుట అనునది క్రీస్తునందు విశ్వాసముతో నిమిత్తము లేకుండా వారికి రక్షణ ఇచ్చునని ఖచ్చితముగా చెప్పలేము అను బోధను మేము తిరస్కరించుచున్నాము. రోమా 8:38-39, 2 తిమోథీ 1:12; ఫిలిప్పి 1:6; లూకా 10:20; 1 థెస్స 1:4; 1పేతురు 5:12; 2 పేతురు 1:10.

**(8).** రిఫార్మడ్ ప్రెస్బుటేరియన్లు, కాల్వనిస్టిక్ సంఘములు, కాల్వనిస్టిక్ బాప్టిస్టులు, కాల్వనిస్టిక్ మెథడిస్టులు, కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, సంస్కరించబడిన సంఘములు మొదలగువారు చెప్పునట్లుగా దుష్టులు తప్పిపోవుట అనునది వారి యొక్క పాపము మరియు అవిశ్వాసమును బట్టిగాక, అటువంటివారు తన కృపలోనికి, రక్షణలోనికి రాకుండా దేవుడే తనయొక్క చట్టముద్వారా వారిని దూరముపరిచెనను బోధను మేము తిరస్కరించుచున్నాము. హోషేయ 5:9; లూకా 14:16-24; గలతీ 5:4; యెహె 18:26; 1తీమోథీ 1:19.

**(9).** చివరిగా సర్వజనులకు కృప అనుదాని ఒప్పుకొనని ప్రతి కాల్వనిస్టిక్ సిద్ధాంతమును, కృపద్వారా మాత్రమే రక్షణ అనుదానిని ఒప్పుకొనని ప్రతి సినెర్జిసమ్ సిద్ధాంతమును మేము తిరస్కరించుచున్నాము. 1తిమోథీ 2:4; 2పేతురు 3:9, రోమా 3:20-28.

గమనిక:- ఈ దినాలలో అనేక ఆధునిక సంఘములు, అతివాద సంఘములు కూడా 'క్రీస్తు దేవత్వము, ప్రాయిశ్చితము, విశ్వాసముద్వారా రక్షణ, మరియు కృపద్వారా ఎన్నిక'' మొదలగు మాటలను వాడుచున్నారుకాని, వారి సిద్ధాంతములకు తగ్గట్లుగా వాటి అర్థములను మార్చి వేయుచున్నారు.

## 9. దేవుని కుమారుడైన క్రీస్తును గూర్చిన సిద్ధాంతము

## Doctrine of Christ the Son of God

**(౧).** దేవుని కుమారుడు మానవ స్వభావమును ధరించుకొని ధన్యతపొందిన కన్య మరియ గర్భాన పుట్టాడని మేము నమ్ముచున్నాము. ఒక వ్యక్తిలో రెండు స్వభావములు అనగా దైవ స్వభావము మరియు మానవ స్వభావమును కలిగిన వ్యక్తిగా క్రీస్తు జన్మించెను. ఒకే క్రీస్తులో నిజమైన దేవుడు మరియు నిజమైన మానవునిగా క్రీస్తు కన్య మరియకు పుట్టియున్నాడని మేము నమ్ముచున్నాము.

రోమా 9:5 పితరులు వీరివారు; శరీరమునుబట్టి క్రీస్తు వీరిలో పుట్టెను. ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడు.

1 తిమోథీ 2:5-6 దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు. ఈయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను. దీనిని గూర్చిన సాక్ష్యము యుక్తకాలమందు ఇయ్యబడును.

యోహాను 1:14 ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను. తండ్రివలన కలిగిన అద్వితీయకుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి.

1యోహాను 5:20 మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమును అనుగ్రహించియున్నాడు అని ఎరుగుదము. మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తునందున్నవారమై సత్యవంతునియందున్నాము. ( యోహాను 20:28, యిర్మీయా 23:6 యోహాను 5:23, మత్తయి 1:21, 1తిమోతి 3:15, 1 కొరింథీ 15:47 కూడా పోల్చుము.)

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1. యూనిటేరియన్లు, నూతన యెరూషలేము సంఘములు, క్వాకర్లు, మోర్మన్లు, షేకర్లు, ఏడవదిన ఆరాధనా సంఘములవారు, ఆత్మలను ఆరాధించువారు, రస్సెలైట్లు, క్రైస్తవ శాస్త్రజ్ఞులు, అతివాదులు, ఆధునికవాదులు మొదలగువారు చెప్పునట్లుగా నిత్యత్వములోని దేవునికుమారుడు అనగా త్రిత్వములోని రెండవ వ్యక్తి అవతారిగా ఈ లోకములోనికి రాలేదు అను దానిని మేము తిరస్కరించుచున్నాము. హెబ్రీ 2:14, హెబ్రీ 4:15, గలతీ 4:4-5, 1తిమోథీ 2:5, యోహాను 1:14, మత్తయి 16:13, 16.

2. మెన్నోనైట్లు చెప్పుచున్నట్లుగా దేవునికుమారునికి కన్య మరియకు పుట్టుటవలన మానవస్వభావము రాలేదని, ఆ మానవ స్వభావము అనునది తండ్రినుండియే స్వభావసిద్ధముగా వచ్చినదను బోధను మేము తిరస్కరించుచున్నాము. హెబ్రీ 2:16-17, రోమా 1:3, ఎఫెస్సీ 5:30, లూకా 1:42.

3. ఏడవదిన ఆరాధన సంఘమువారు చెప్పునట్లుగా క్రీస్తుకు ఒకే స్వభావము ఉన్నదని కేవలము దేవునికుమారుని స్వభావము మాత్రమే ఉన్నదను బోధను మేము తిరస్కరించుచున్నాము. యోహాను 1:14, 1యోహాను 4:2-3 1తిమోథీ 3:16.

4. యూనిటేరియన్లు, షేకర్లు, రస్సెలైట్లు, యూనివర్శలిస్టులు, ఆధునికవాదులు చెప్పుచున్నట్లుగా, క్రీస్తుకు ఒకే స్వభావము ఉన్నదని కేవలము మానవ స్వభావము మాత్రమే ఉన్నదను బోధను మేము తిరస్కరించుచున్నాము. 1తిమోథీ 3:16, యోహాను 1:14.

5. మోర్మన్లు మరియు ఆధునికవాదులు చెప్పుచున్నట్లుగా, క్రీస్తులో రెండు స్వభావములు లేవని ఎందుకనగా దైవస్వభావమునకు, మానవ స్వభావమునకు తేడాలేదను బోధను మేము తిరస్కరించుచున్నాము. 1తిమోథీ 3:16, యోహాను 1:14, కొలస్సీ 2:9.

6. ష్వెంక్ఫెల్డియన్స్ చెప్పుచున్నట్లు క్రీస్తులో మానవ స్వభావము దైవస్వభావము రెండు కూడా కలిపివేయబడినవను బోధను మేము తిరస్కరించుచున్నాము. మత్తయి 16:13, 16, 1తిమోతీ 2:5,6.

7. కాల్వనిస్టిక్ సంఘములవారు చెప్పుచున్నట్లుగా ఆరోహణమైన తరువాత క్రీస్తుకు కేవలము దైవస్వభావమే ఉన్నదని మానవ స్వభావము అంతరించినదను బోధను మేము తిరస్కరించుచున్నాము. యోహాను 1:14, 1 కొరింథీ 8:6, 1తిమోతీ 3:16, కొలస్సీ 2:9, 2కొరింథీ 5:19.

8. కాల్వనిస్టిక్ సంఘములవారు చెప్పుచున్నట్లుగా రెండు స్వభావముల వ్యాప్తి అనునది వాస్తవము కాదని కేవలము మానవుడే దేవుడు మరియు దేవుడే మానవుడు అని అలంకార ప్రాయముగా చెప్పబడినదను బోధను మేము తిరస్కరించుచున్నాము. లూకా 1:35, 1కొరింథీ 15:47 మత్తయి 16:16, రోమా 9:5.

9. కాల్వనిస్టిక్ సంఘములవారు చెప్పుచున్నట్లుగా రెండు స్వభావముల లక్షణముల కలయిక అనునది కేవలము పేరుకు మాత్రమే అని, అది నిజము కాదను బోధను మేము తిరస్కరించుచున్నాము. 1 పేతురు 3:18,22; అపో.కా 20:28; రోమా 8:32.

10. కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, కాల్వనిస్టిక్ సంఘములు, ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు, నూతన యెరూషలేము సంఘములు, క్వాకర్లు, మోర్మన్లు, షేకర్లు, ఏడవదిన ఆరాధనా సంఘములవారు, ఆత్మలను ఆరాధించువారు, రస్సెలైట్లు, క్రైస్తవ శాస్త్రజ్ఞులు, ఆధునికవాదులు, స్వతంత్రవాదులు మొదలగువారు చెప్పునట్లుగా మానవ స్వభావము ప్రకారము క్రీస్తుకు నిజముగా దైవస్వభావము పూర్తిగా లేదని కేవలము కొన్ని వరములు మరియు పరిమిత శక్తి మాత్రమే ఉన్నవి అను బోధను మేము తిరస్కరించుచున్నాము. యోహాను 1:14, యోహాను 2:11; మత్తయి 28:18; కీర్తనలు 2:8; కొల 2:3; ఎఫె 4:10, ఫిలిప్పీ 2:9. యోహాను 5:26-27.

11. ఇవాంజెలికల్ కాంగ్రిగేషనల్ సంఘములు, కాల్వనిస్టిక్ సంఘములు మరియు ష్వెంక్ఫెల్డియన్స్ చెప్పుచున్నట్లుగా క్రీస్తుయొక్క ఆరోహణ హెచ్చింపు తరువాత మాత్రమే క్రీస్తుయొక్క మానవ స్వభావము మహిమను, ఘనతను ధరించుకొనినది అను బోధను మేము తిరస్కరించుచున్నాము. పైవాక్యభాగములు చూడుడి.

12. మోర్మన్లు చెప్పుచున్నట్లుగా బాప్తీస్మము తరువాత మాత్రమే క్రీస్తు సంపూర్ణ దేవత్వమును ఘనతను పొందుకొనెనను వాదనను మేము తిరస్కరించుచున్నాము. యోహాను 1:14, కొల 2:9, 1 యోహాను 4:2-3.

13. యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు, షేకర్లు, స్వతంత్రవాదులు మొదలగువారు చెప్పునట్లుగా యేసుక్రీస్తు అను మానవునిలో నిజముగా దేవత్వము లేదని, కాని మనము ఆయనను దేవునిగా ఆరాధించవలెనను బోధను మేము తిరస్కరించుచున్నాము. యోహాను 5:33; రోమా 14:10,11.

14. ఆర్మేనియన్లు, ఆధునికవాదులు చెప్పుచున్నట్లుగా యేసుక్రీస్తు ఒక మధ్యవర్తిగా మరియు రక్షకునిగా మహిమలోను, ఘనతలోను ఉండు దేవాదిదేవుని తరపున వచ్చిన ఒక దేవుని అనుచరుడు మాత్రమే అను దానిని మేము తిరస్కరించుచున్నాము. యోహాను 5:23.

15. కాల్వనిస్టిక్ సంఘములవారు చెప్పుచున్నట్లుగా క్రీస్తు యొక్క రెండు స్వభావములకు సంబంధమేమి లేనందువలన క్రీస్తు యొక్క పరిచర్యలో ఆ రెండు స్వభావములు వేరువేరుగా పనిచేసినవను బోధను మేము తిరస్కరించుచున్నాము.1 తిమోథీ 2:5 1 యోహాను 3:8; 1కొరింథీ 15:3; గల 1:4; ఎఫె 5:2,25.

16. ఇర్విన్గైట్లు చెప్పుచున్నట్లుగా క్రీస్తు తన ప్రణాళికను కేవలము ఒక మానవునిగానే పూర్తిచేసెనను వాదనను మేము తిరస్కరిచుచున్నాము. పై వాక్యభాగములను చూడుడి.

17. మొరేవియన్ సహోదరులు, ఇర్విన్‌గైట్లు చెప్పుచున్నట్లు కేవలము మానవస్వభావమును బట్టియే క్రీస్తు మనకు మధ్యవర్తిగా ఉన్నాడు అను దానిని మేము తిరస్కరిచుచున్నాము. 1తిమోథీ 2:5; తీతు 2:13; 1తిమోథీ 3:16.

గమనిక:- క్రీస్తుయొక్క నిజమైన దైవ మానవ స్వభావములను మానవ జ్ఞానముతో విశ్లేషించుట నేరమును అది శాపమునైయున్నది.

# 10. క్రీస్తు యొక్క పని మరియు ప్రణాలికను గూర్చిన సిద్ధాంతము

## Doctrine of the Christ's Work and Office

**(ఎ).** యేసుక్రీస్తు నిజమైన దేవుడు మరియు మానవుడై నిజముగా శ్రమపొంది సిలువవేయబడి, మరణించి, సమాధిచేయబడి, మనలను దేవునిలో సమాధానపరచి సమన్వయపరచి మరియు మనకు బదులుగా బలియై, మన జన్మ కర్మ పాపములను ఆ బలిద్వారా పరిహరించెనని మనము నమ్ముచున్నాము.

గలతీ 4:4-5, యెషయా 53:4-5, 1పేతురు 2:24

(బి). ఆయన పాతాళమునకు దిగిపోయి నిజముగా మూడవదినము తిరిగి లేచెనని మనము నమ్ముచున్నాము.

1పేతురు 3:18-19, కొలస్సీ 2:15, ఎఫెస్సీ 4:9-10, 1కొరింథీ 15:17-18, రోమా4:25.

(సి). ఆ తదుపరి ఆయన పరలోకమునకు ఆరోహణుడై తండ్రియొక్క కుడిపార్శ్వమున కూర్చుండి సర్వలోకమును నిత్యము పరిపాలించుచు అన్నిటిపైన సర్వాధికారము కలిగియుండి సమస్త భూమండలము మీదనున్న సంఘమును సమకూర్చుచు, నడిపించుచు మరియు కాపాడుచున్నాడని మనము నమ్ముచున్నాము.

అపో.కా 1:9, కీర్తనలు 110:1, ఎఫెస్సి 1:20-22, యోహాను 14:16-17, 1కొరింథీ 6:11.

(డి). ఆ క్రీస్తే అంతములో తిరిగి వచ్చి సజీవులకును మృతులకును తీర్పు తీర్చునని మనము నమ్ముచున్నాము.

అపో.కా 17:31, 2కొరింథీ 5:10, 1 థెస్స 4:16, మత్తయి 25:31-46, 2పేతురు 3:10.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1. ఆర్మేనియన్లు, మొరేవియన్లు, నూతన యెరూషలేము సంఘములు, మోర్మన్లు, ఆధునికవాదులు, స్వతంత్ర ఇశ్రాయేలీ సంఘమువాదులు మొదలగువారు చెప్పుచునట్లుగా క్రీస్తు మన నిమిత్తము ధర్మశాస్త్రమును నెరవేర్చలేదను బోధను మనము తిరస్కరించుచున్నాము.

రోమా 5:-19, ఫిలిప్పి 2:7-8, గలతీ 4:4-5.

2. కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, ప్రెస్బుటేరియన్లు, కాల్వనిస్టిక్ బాప్టిస్టులు, కాల్వనిస్టిక్ మెథడిస్టులు మొదలగువారు చెప్పుచునట్లుగా ఎన్నిక చేయబడినవారికొరకే క్రీస్తు ధర్మశాస్త్రమును నెరవేర్చెనను బోధను మనము తిరస్కరించుచున్నాము.

2 కొరింథీ 5:15-19, యోహాను 1:29, 1 తిమోథీ 4:10, 2పేతురు 2:1, తీతు 2:11.

3. ఆర్మేనియన్లు, ఆర్మేనియన్లు, రోమను కథొలిక సంఘమువారు, మెథడిస్టులు, మెన్నోనైట్లు, కాంబెల్లట్లు మొదలగువారు చెప్పుచునట్లుగా

క్రీస్తు ఈ లోకమునకు ధర్మశాస్త్రమును అందిచువానిగాను నీతికి సంబంధించిన నూతన ఆజ్ఞలను బోధించువానిగాను వచ్చెనను బోధను మనము తిరస్కరించుచున్నాము.

గలతీ 3:24, యోహాను 5:45, గలతీ 4:4-5, మత్తయి 22:37-40.

4. రోమను కాథలిక్ వారు చెప్పుచునట్లుగా క్రీస్తు కేవలము ఆదిపాపమును ప్రాయిశ్చిత్తము చేయుటకు మాత్రమే వచ్చి మానవులందరి ఆదిపాపము నిమిత్తము నిత్యశిక్షను భరించెను. అందువలన మానవుడు ఆదిపాపమునుండి విడిపించబడినను, బాప్తీస్మము తదుపరి చేయు పాపములన్నిటికి తానే బాధ్యత వహించి ప్రాయిశ్చిత్తము చేసుకొనవలెను మరియు తానే వాటి నిమిత్తము ఈ లోకములో తాత్కాలికమైన శిక్షను భరించవలసియుండునను బోధను మేము తిరస్కరించుచున్నాము.

హెబ్రీ 10:10-14, 1పేతురు 3:18, 1యోహాను 2:1-2, రోమా 5:10.

5. కాల్వనిస్టిక్ సంఘములు, కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, ప్రెస్బుటేరియన్లు, కాల్వనిస్టిక్ బాప్టిస్టులు, కాల్వనిస్టిక్ మెథడిస్టులు మరియు వాల్డెన్సియన్లు మొదలగువారు చెప్పుచునట్లుగా క్రీస్తు ఈ లోకమును ఎన్నికచేయబడినవారికొరకు మాత్రమే వచ్చి కేవలము వారియొక్క పాపములను ప్రాయిశ్చిత్తము చేయుటకు మాత్రమే చనిపోయెనను బోధను మనము తిరస్కరించుచున్నాము.

2కొరింథీ 5:15-18, యోహాను 1:29, 1తిమోథీ 2:5-6, రోమా 8:32, హెబ్రీ 2:9, తీతు 2:11, 2పేతురు 2:1.

6. ఆర్మేనియన్లు చెప్పుచునట్లుగా క్రీస్తుయొక్క మరణమే మనయొక్క పాపముకు సరైన ప్రాయిశ్చిత్తము కాదనియు, తండ్రియైన దేవుని ప్రత్యేకమైన కృపద్వారా తీర్పుతీర్చుటద్వారా మత్రమే దానికి సరైన ప్రాయిశ్చిత్తమను బోధను మేము తిరస్కరించుచున్నాము.

రోమా 5:10, యోహాను 19:30, 1పేతురు 2:24.

7. ఏడవదిన ఆరాధనా సంఘములవారు చెప్పుచునట్లుగా క్రీస్తు ఈ లోకముయొక్క సమస్తపాపములకు ప్రాయిశ్చిత్తము చేయుటకే వచ్చెనుగాని ఆ ప్రాయిశ్చిత్తము కేవలము 1844 తరువాత ఉన్న విశ్వాసులకు మాత్రమే పరిమితమైయున్నదను బోధను మనము తిరస్కరించుచున్నాము.

హెబ్రీ 1:3, రోమా 8:34, 1తిమోథీ 4:10, తీతు 2:11, 2పేతురు 2:1, 1కొరింతీ 15:57, 1యోహాను 1:7.

8. యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు,షేకర్లు, ఆత్మలను ఆరాధించువారు, క్రైస్తవ శాస్త్రజ్ఞులు, ఆధునికవాదులు మొదలగువారు చెప్పుచునట్లుగా క్రీస్తు మానవుల పాపములకు ప్రాయిశ్చిత్తము చేసియుండలేదు, అయినా అటువంటి ప్రాయిశ్చిత్తము అవసరం లేదు అను బోధను మేము తిరస్కరించుచున్నాము.

కీర్తన 49: 8-9, ప్రకటన 14:13, 5:9, యెషయా 53:6, రోమా 3:23-26, అపో.కా 4:12, మత్తయి 20:28, 1తిమోథీ 2:6, రోమా 8:32, 2 కొరింథీ 5:19-21.

9. రక్షణ సైన్యము, అనేక కాల్వనిస్టులు చెప్పుచునట్లుగా క్రీస్తు తనయొక్క మరణముద్వారా మనయొక్క పాపములకు జీతము చెల్లించలేదుగాని, దేవుని ప్రేమద్వారా మాత్రమే కఠినమైన మనపాపములు క్షమించబడియున్నవను బోధను మనము తిరస్కరించుచున్నాము.

2కొరింథీ 5:14-15, యోహాను 1:29, 1యోహాను 3:8.

10. రస్సెలైటు చెప్పుచునట్లుగా క్రీస్తు తనయొక్క శ్రమ, మరణములద్వారా మనలను విమోచించలేదుగాని, మనయొక్క విధేయతద్వారా

మనము ఈయుగములో నిత్యజీవము సంపాదించుకొనుటకు అవకాశము మాత్రము క్రీస్తు కల్పించెను అను బోధను మనము తిరస్కరించుచున్నాము.

యెషయా 53:6, మత్తయి 20:28, యోహాను 14:6, లూకా 16:26, 1యోహాను 1:7, 1యోహాను 2:1-2.

11. రోమను కాథలిక్ సంఘము మరియు తూర్పు సనాతన సంఘములవారు చెప్పుచున్నట్లు, కేవలము క్రీస్తే దేవుని ముందు మనయొక్క మధ్యవర్తికాడుగాని, ఇంకా అనేకమంది పరిశుద్ధులైన మధ్యవర్తులు ఉన్నారు. మరిముఖ్యముగా దేవుని యెదుట ఎంతో ఘనతపొందిన కన్యమరియ మన తరపున మధ్యవర్తిత్వము జరుపగలదు అను బోధను మనము తిరస్కరించుచున్నాము.

యోహాను 14:6, అపో.కా 4:12, 1తిమోతీ 2:5.

12. షేకర్లు మరియు ఆధునికవాదులు మొదలగువారు చెప్పుచునట్లుగా కేవలము క్రీస్తు ఒక్కడే ఈ లోకమునకు రక్షకుడు కాడు అను బోధను మనము తిరస్కరించుచున్నాము.

యెషయా 42:8, యెషయా 43:11.

13. కాల్వనిస్టిక్ సంఘములు మరియు ష్వెంక్‌ఫెల్డియన్లు చెప్పుచున్నట్లు, క్రీస్తు పూర్తి మానవస్వభావము కలిగియుండి తదుపరి మరణాంతరము పరిమితమైన దైవ లక్షణములు కలిగియుండెనను బోధను మనము తిరస్కరించుచున్నాము.

కీర్తన 102:27, యోహను 2:11, హెబ్రీ 1: 12-13, ఎఫెస్సీ 1:20-21.

14. ఆర్మేనియన్లు, ఇవాంజెలికల్ కాంగ్రిగేషనల్ సంఘములు, కాంబెల్లైట్లు, ఇర్వింగైట్లు, కాల్వనిస్టిక్ సంఘములు మొదలగువారు చెప్పుచునట్లుగా క్రీస్తు తనయొక్క మానవస్వభావము కారణముగా తనయొక్క దైవత్వ ఘనతను తన శ్రమలలో ఉపయోగించలేకపోయెను, కాని ఈ దైవత్వ ఘనతను తన పునరుత్థానము తదుపరి క్రీస్తుపొందుకొనెను అను బోధను మనము తిరస్కరించుచున్నాము.

యోహాను 2:11, యోహాను 1:14, 3:13, 11:40, 13:31, 18:6, యెషయా 9:6-7.

15. రోమను కాథలిక్ సంఘమువారు చెప్పుచునట్లుగా సిలువ శ్రమలలో క్రీస్తుయొక్క ఆత్మ నిజముగా వ్యధ చెందలేదను బోధను మనము తిరస్కరించుచున్నాము.

మత్తయి 27:46, 26:38, లూకా 22:42, హెబ్రీ 2:17-18, 5:7-8.

16. ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు, ఆధునికవాదులు, స్వతంత్ర ప్రొటెస్టెంట్లు, ఇవాంజెలికల్ అసోసియేషన్ వారు చెప్పుచునట్లుగా క్రీస్తు నిజముగా దేవుని ఉగ్రతను, నరక వేదనను అనుభవించలేదను బోధను మనము తిరస్కరించుచున్నాము.

గలతీ 3:10,13; రోమా 6:23, కీర్తన 16:10.

17. రోమను కాథలిక్ సంఘము మరియు తూర్పు సనాతన సంఘములవారు చెప్పుచున్నట్లు, మరణాంతరము క్రీస్తుయొక్క ఆత్మ పాతళమునకు దిగిపోయినది కేవలము పాతనిబంధన పరిశుద్ధులను చెరనుండి విడిపించుటకు అను బోధను మనము తిరస్కరించుచున్నాము.

1పేతురు 3:18-19, కొల 2:15, 1కొరింథీ 15:55, లూకా 16:23.

18. కాల్వనిస్టిక్ సంఘములు, ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, ఇవాంజెలికల్ కాంగ్రెగేషనల్ సంఘములు మొదలగువారు చెప్పునట్లుగా అసలు క్రీస్తు నిజముగా పాతాళమునకు దిగిపోలేదు అను బోధను మనము తిరస్కరించుచున్నాము.

ఎఫెస్సీ 4:9, 1పేతురు 3:18-19, కొల 2:14.

19. రస్సెలైట్లు, క్రైస్తవ శాస్త్రజ్ఞులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా క్రీస్తు శరీరరీతిగా మరణమునుండి తిరిగిలేవలేదు అను బోధను మనము తిరస్కరించుచున్నాము.

యోహాను 2:9, 20:19, 26; మత్తయి 17:1, 28:2; కీర్తనలు 16:9-11.

20. యూనిటేరియన్లు చెప్పుచున్నట్లుగా క్రీస్తు పునరుత్థానుడై దేవుని వలన హెచ్చింపబడిన తరువాత మాత్రమే ఆయన క్రొత్తదైన మరియు భిన్నమైన శరీరమును పొందెను అను బోధను మనము తిరస్కరించుచున్నాము.

లూకా 24:39, ఫిలిప్పీ 2:8-9; అపో.కా 7:55.

21. కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, కాల్వనిస్టిక్ సంఘములు, ఎపిస్కోపలియన్లు, బాప్టిస్టులు, మెథడిస్టులు, ఇవాంజెలికల్ కాంగ్రెగేషనల్ సంఘములు, ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, ఏడవదిన ఆరాధనా సంఘములవారు, మొదలగువారు చెప్పుచునట్లుగా క్రీస్తు తన తండ్రి కుడి పార్శ్వమున శరీర స్వభావముతో కూర్చుండుట అనునది క్రీస్తుయొక్క ఉన్నత మరియు సార్వత్రిక పాలనాధికారమును, శక్తిని, ఘనతను తెలుపుటలేదు. కాని పరలోకములో తన స్థానమును కేలము నిలుకొనుటయే అనుబోధను మనము తిరస్కరించుచున్నాము.

కీర్తనలు 110:1, హెబ్రీ 1:3; ఎఫెస్సీ1:20-23, 1 పేతురు 3:22.

22. మోర్మన్లు చెప్పుచున్నట్లుగా క్రీస్తు ప్రస్తుతము ఈ భూమిమీద లేడుగాని ఆయన తరపున పరుశుద్ధాత్ముడు మాత్రమే పనిచేస్తున్నాడు అనుబోధను మనము తిరస్కరించుచున్నాము.

మత్తయి 28:20.

## 11. మారుమనస్సును గూర్చిన సిద్ధాంతము

**Doctrine of Conversion**

**ఎ).** క్రీస్తునందలి రక్షణ విశ్వాసము స్వభావసిద్ధముగా ఏ మానవునిలో మనము కనుగొనలేముగాని, అది మారుమనస్సు ద్వారా ఉచితముగా దొరకు పరిశుద్ధాత్మని వరమని మనము నమ్ముచున్నాము.

1పేతురు 1:3-4, యోహాను 3:5-6, ఎఫెస్సీ 2:1, యాకోబు 1:18, కీర్తనలు 51:7, 51:12, యిర్మీయా 31:18 రోమా 3:23, రోమా 7:18.

బి.) మారుమనస్సు అనునది పూర్తిగాగాని లేదా కొంచెముగా గాని ఏమానవుని పని వలన జరుగదు కాని సువార్తద్వారా పాపులను రక్షించుటకు కేవలనము క్రీస్తునిమిత్తమైన దేవుని కృపతోను, శక్తితోను కూడిన పనియైయున్నదని మనము నమ్ముచున్నాము.

1కొరింథీ 2:14, ఎఫేస్సీ 1:19-20, రోమా 10:17.

సి.) పరిశుద్ధాత్ముడు కేవలము కొద్దిమందిని మాత్రమేకాకుండా సువార్తను విను ప్రతిఒక్కరిని మార్చుటకు శక్తిని కలిగియున్నాడు అయితే కొంతమంది కేవలము తమ హృదయకాఠిన్యమువలన మారుమనస్సు పొందలేకయున్నారని మనము నమ్ముచున్నాము.

మత్తయి 23:37, అపో.కా 7:51.

డి.) అయితే పూర్తిగా దేవుని కృపతో కాకుండా కొంత మానవుని సహాయమువలన మరియు ఇతరులకన్నా మంచిగుణములతోను, తక్కువ దోషముతో ఉన్న ఏమానవుడైన ఇతరులలో మారుమనస్సు కలుగజేయవచ్చునను సినర్జిజమ్ సిద్ధాంతమును మనము నిరాకరించుచున్నాము.

1కొరింథీ 2:14, ఎఫేస్సీ 4:18, ఫిలిప్పీ 2:13, లూకా 19:41-42, రోమా 3:23, 8:7.

ఇ.) అందరిని కాకుండా కేవలము ఎన్నుకొనబడిన వారికి మాత్రమే దేవుడు మారుమనస్సు కలుగజేయునను ప్రతి కాల్వనిస్టిక్ సిద్ధాంతమును కూడా మనము నిరాకరించుచున్నాము.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1. కాంబెల్లట్లు, రోమను కాథలిక్ సంఘము, తూర్పు సనాతన సంఘములవారు, ప్రెస్బుటేరియన్లు, ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు, నూతన యెరూషలేము సంఘములు, క్వాకర్లు, మోర్మన్లు, షేకర్లు, మెన్నోనైట్లు, సినర్జిస్టులు, స్వతంత్ర బాప్టిస్టులు, మెథడిస్టులు, యాడ్వెంటిస్టుఉ, ఆధునికవాదులు, ఇవాంజెలికల్ అసోసియేషన్ మొదలగువారు చెప్పుచున్నట్లుగా **మారుమనస్సు అనునది పూర్తిగా దేవునియొక్క కృపమీదనే ఆధారపడకుండా కొంత మానవశక్తిమీద కూడా ఆధారపడునను** సిద్ధాంతమును మనము తిరస్కరించుచున్నాము. పైన వివరించిన వాక్యభాగములు చూడుము.

2. యూనిటేరియన్లు, కాంబెల్లట్లు మరియు బాప్టిస్టులు చెప్పుచున్నట్లుగా చిన్న బిడ్డలు మారు మనస్సు పొందలేరను సిద్ధాంతమును మనము తిరస్కరించుచున్నాము. మార్కు 10:14; మత్తయి 18:6; మత్తయి 18:10-11, యెషయా 28:9.

3. కాల్వనిస్టిక్ సంఘములు, కాంబెల్లట్లు, ప్రెస్బుటేరియన్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా, ఎన్నుకొనబడినవారు ఒకసారి మరుమనస్సు పొందిన తరువాత మరల తమ విశ్వాసమును కోల్పోయి దేవుని కృపనుండి పడిపోరు అను సిద్ధాంతమును మేము తిరస్కరించుచున్నాము. గలతీ 4:19; లూకా 8:13.

4. కాల్వనిస్టిక్ సంఘములు, ప్రెస్బుటేరియన్లు, కాల్వనిస్టిక్ బాప్టిస్టులు , కాంగ్రేషనల్ క్రిష్టియన్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా ఎన్నికచేయబడనివారు ఎన్నటికికూడా పూర్తిగా మరియు ఫలభరితముగా ప్రభువువైపు పిలువబడలేదను సిద్ధాంతమును మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 11:28; మార్కు 16:15-16; అపో.కా 17:30, మత్తయి 28:19-20, సామెతలు 1:24; యెషయి 1:5, 18-20; యెహెజ్కేలు 33:11.

5. క్వాకర్లు చెప్పుచున్నట్లుగా పరిశుద్ధాత్ముడు, మరుమనస్సు మరియు విశ్వాసముద్వారా పనిచేయకుండా దేవుడు మానవునికి ఇచ్చిన అంతరంగ వెలుగు ద్వారా మాత్రమే పనిచేయుచున్నాడు అను దానిని మనము తిరస్కరిచుచున్నాము. రోమా 10:17; యాకోబు 1:18; 1పేతురు 2:2.

6. కంబర్లాండ్ ప్రెస్బుటేరియన్లు, ఆర్మేనియన్లు, కాంబెల్లట్లు, యూనిటేరియన్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా విశ్వాసమనునది పరిశుద్ధాత్మదేవుని విలువైన బహుమానముకాక, మనవుడు సువార్తను పరిశుద్ధాత్మ ప్రేరణలేకుండాకూడా విశ్వసించగలడను సిద్ధాంతమును మనము తిరస్కరించుచున్నాము. 1 కొరింథీ 12:3; కొలస్సీ 2:12; మత్తయి 16:17; యోహాను 6:44, 65.

7. కాం(గిగేషనల్ (క్రిష్టియన్స్, కాల్వనిస్టిక్ బాప్టిస్టులు, కాల్వనిస్టిక్ సంఘములు మొదలగువారు చెప్పుచున్నట్లుగా మరుమనస్సు పొందుకొనుటలో దేవుని కృపను తిరస్కరించుట నిరోధించలేనిదను బోధను మనము తిరస్కరించుచున్నాము. యెషయా 65:2; లూకా 7:30; యోహాను 5:40; అపో.కా 7:51.

## 12. క్రీస్తునందున్న విశ్వాసమును గూర్చిన సిద్ధాంతము

## Doctrine of Faith in Christ

**ఎ).** క్రీస్తుయొక్క మహత్తరమైన ప్రాయిశ్చిత్తము ద్వారా మానవజాతికి దేవునితో సమాధానము కలిగినది మరియు ఈ సమాధానము మనుష్యులందరికి యుగాంతమువరకు సువార్తద్వారా బోధించబడినది కనుక అందరు ఈ దేవుని సందేశమును విశ్వసించవలెను. మరియు పాపక్షమాపణ పొందుకొని రక్షణలోనికి రావాలంటే కేవలము యేసుక్రీస్తునందు విశ్వాసముంచుటద్వారా మాత్రమే సాధ్యము అను దానిని మనము నమ్ముచున్నాము.

బి.) క్రీస్తునందు విశ్వాసమనునది, స్థిరమైన నమ్మకము మరియు క్రీస్తుద్వారానైన పాపక్షమాపణయిందు స్థిరమైన నిశ్చయమైయున్నదను దానిని మనము విశ్వసించుచున్నాము.

పైరెండు విషయములకు ఈ వాక్యభాగములను చూడుము. అపో.కా 10:43, యోహాను 3:16,17,36; హెబ్రీ 11:1; రోమా 4:20-21

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1. రోమను కాథలిక్ సంఘము చెప్పుచున్నట్లుగా విశ్వాసమనునది సువార్తవాగ్దానములోని నిశ్చయతగాక సంఘముబోధించుదానిని అంగీకరించుట మాత్రమే అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. యోహాను 3:36; రోమా 4:20-21; 2తిమోథీ 1:12; యోహాను 20:28.

2. రోమను కాథలిక్ సంఘము మరియు యూనివర్సలిస్టులు చెప్పుచున్నట్లుగా రక్షించు విశాన్వసము అనునది క్రీస్తులో పాపియొక్క పాపములనిమిత్తమైన పాపక్షమాపణయందు నమ్మకముకాదుగాని, కేవలము సువార్తను సత్యమునకు సమ్మతి తెలుపుటయే అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. రోమా 8:38-39; హెబ్రీ 10:22; రోమా 5:4; హెబ్రీ 6:18; 10:38-39.

3. యూనిటేరియన్లు, నూతన యెరూషలేము సంఘములు, క్వాకర్లు, ఆధునికవాదులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా విశ్వాసముయొక్క ముఖ్య ఉద్దేశ్యము శిలువ వేయబడిన క్రీస్తు మరియు ఆయన నీతి కాదు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. అపో.కా 16:31; రోమా 3:24-25; రోమా 8:34; గలతీ 2:20; 1కోరింథీ 1:18, 23; 2:2.

4. యూనిటేరియన్లు, రోమను కాథలిక్ సంఘమువారు, మెన్నోనైట్లు, నూతన యేరూషలేము సంఘములు మరియు అధునికవాదులు చెప్పుచున్నట్లుగా ప్రేమ మరియు వినయము మాత్రవే ముఖ్యముగాని విశ్వాన ఫలములుకాదు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. గలతీ 5:4; హెబ్రీ 11:1

5. రోమను కాథలిక్ సంఘము మరియు కాల్వనిస్టిక్ సంఘమువారు చెప్పుచున్నట్లుగా ఎన్నికచేయబడిన హృదయములలోనుండి వారి స్వపాపములతో కలసి రక్షించే విశ్వాసముకూడా ఉద్భవించుచును అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. 1 యోహాను 2:3-4; 1యోహాను 5:4; యోహాను 3:36; రోమా 3:31; యెహోషువా 2:14-26; ఎఫెస్సీ 2:10.

# 13. విమోచనను గూర్చిన సిద్ధాంతము

## Doctrine of Justificaiton

ఎ.) దేవుడు మనుష్యులను వారియొక్క స్వక్రియలనుబట్టి చేర్చుకొనుటలేదు అని మనము నమ్ముచున్నాము.

కీర్తనలు 130:3,4, కీర్తనలు 31:1; కీర్తనలు 143:2.

బి.) ధర్మశాస్త్రమూలమైన క్రియలనుబట్టి కాకుండా, యేసుక్రీస్తువలనైన శ్రేష్ఠమైన కార్యమువలన కృపద్వారా మాత్రమే ఆయన వారిని నీతిమంతులనుగా తీర్చును. ఎవరైతే యేసుక్రీస్తుమూలముగా తమ పాపములకు క్షమాపణ కలిగెనని నమ్ముదురో అట్టివారు మాత్రమే దేవుని దృష్టిలో నీతిమంతులగుదురని మనము నమ్ముచున్నాము.

రోమా 3:28; రోమా 3:22-24, 1కొరింథీ 1:30; రోమా 8:33-34.

సి.) పై సిద్ధాంతమునుబట్టియే క్రీస్తుకు రావలసిన ఘనతను దేవుడు ఆయనకు ఇచ్చి దానిద్వారా మాత్రమే పాపులు నిత్యము నిలిచే దేవుని ఆదరణను పొందుకొనుటకు దేవుడు తన కృపను చూపుచున్నాడని మనము నమ్ముచున్నాము.
1కొరింథీ 1:30; రోమా 8:33-34; 1తిమోథీ 2:5; రోమా 8:38-39; 2కొరింథీ 1:19-20; రోమా 3:22-25.

డి. ) మనయొక్క స్వంతకార్యములను బట్టికాకుండా యేసుక్రీస్తుమూలముగా దేవుని కృపద్వారా విశ్వాసమూలముగా మాత్రమే మనకు పాపక్షమాపణ దొరకునను సిద్ధాంతముపైనే క్రైస్తవ మతము ఆధారపడియున్నదను సత్యమును మనము నమ్ముచున్నాము.

రోమా 3:28; 2తిమోథీ 1:9; రోమా 4:5;  ఎఫెస్సీ 2:8-9.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1. మెన్నోనైట్లు, ఇర్వింగైట్లు, రోమను కాథలిక్ సంఘము, రక్షణ సైన్యము, నూతన యెరూషలేము సంఘములు, క్వాకర్లు, తూర్పు సనాతన సంఘములవారు, ష్వెంక్‌ఫెల్డియన్లు, రక్షణసైన్యము మొదలగువారు చెప్పుచున్నట్లుగా ఈ విమోచన ద్వారా దేవుడు పాపులకు క్రీస్తుయొక్క నీతి అనుగ్రహించుచు అనగా దేవుని అమూల్యమైన కృపద్వారా పాపులను నూతనపర్చి పరిశుద్ధులనుగా మార్చుటకు ఈ విమోచన అనునది దేవుని చట్టపరమైన కార్యముకాదు అను బోధను మనము తిరస్కరించుచున్నాము. రోమా 3:24-25; రోమా 8:33-34; రోమా 11:6.

2. ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు,  ఆధునికవాదులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా క్రీస్తుమూలముగా కాకుండా ఆయన నీతి మనపై ఆరోపించుటద్వారా మాత్రమే మనపాపములు క్షమించబడినవను బోధను మనము తిరస్కరించుచున్నాము. ఎఫెస్సీ 1:7; రోమా 11:6; అపో.కా 10:43; 2కొరింథీ 5:21; ఫిలిప్పీ 3:9.

3. ఏడవదిన ఆరాధనవారు చెప్పుచున్నట్లుగా ఈ విమోచన ప్రస్తుత పాపములకు క్షమాపణ కలిగించుటలేదుగాని (ఎందుకనగా ఇంకా ప్రాయిశ్చితము పూర్తికాలేదు గనుక) ఎవరైతే పాపములను ఒప్పుకొని వాటిని దూరపరచుకొందురో అటువంటివారికి భవిష్యత్తులో క్షమాపణ  అను వాగ్దానము ఇవ్వబడును అను దానిని మనము తిరస్కరించుచున్నాము. రోమా 3:24-25, కీర్తనలు 103:3.

4. క్రైస్తవ శాస్త్రజ్ఞులు చెప్పుచున్నట్లుగా పాపము క్షమించబడలేదుగాని అవి నిర్మూలనము చేయబడెను అను దానిని మనము తిరస్కరించుచున్నాము. 1యోహాను 1:8-9.

5. రోమను కాథలిక్ సంఘము మరియు యూనివర్సలిస్టులు చెప్పుచున్నట్లుగా దేవుడు మన పాపములను క్షమించినను, ఆపాపముల

నిమిత్తమై మనకు రావలసిన శిక్షను పూర్తిగా తొలగింపక మానవుడు తన పాపములకు తానే తాత్కాలికముగా శిక్షను వేసికొనుటద్వారా నితిమంతుడుగా తీర్చబడును అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. ఎఫెస్సీ 2:4-5, 1యోహాను 4:10; కొలస్సీ 2:13; రోమా 4:5; రోమా 10:4; హెబ్రీ 10:14.

6. ఇర్వింగైట్లు, ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, నూతన యెరూషలేము సంఘములు, తూర్పు సనాతన సంఘములు, ఏడవదిన ఆరాధనా సంఘములవారు, మెనోన్నైట్లు, మోర్మన్లు, కాంబెల్లుట్లు, స్వతంత్ర ప్రొటెస్టెంట్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా మానవుడు నిజముగా విశ్వాసముద్వారా నితిమంతుడుగా తీర్చబడినప్పటికిని, ఆ విశ్వాసము క్రీస్తు ఆధిక్యతలయందు నమ్మకము ఉంచకుండా ఆయన వాక్యమును వినయముతో ఒప్పుకొనుట ద్వారా మాత్రమే యనుదానిని మనము తిరస్కరించుచున్నాము. ఫిలిప్పీ 3:9; అపో.కా 10:43; ఎఫెస్సీ 2:8-9; రోమా 4:16, రోమా 10:1-4.

7. కాంబెల్లట్లు క్వాకర్లు, క్రైస్తవ ఇశ్రాయేలీయులు చెప్పుచ్నుట్లుగా, విశ్వాసమను కార్యమువలన మానవుడు నీతిమంతుడుగా తీర్చబడుచున్నాడు మరియు అతని రక్షణ అనునది అతడు చేయు మంచిపనులమీదుకూడా అధారపడునను బోధను మనము తిరస్కరించుచున్నాము. రోమా 3:22; రోమా 11:6.

8. రోమాను కాథలిక్ సంఘమువారు చెప్పుచున్నట్లుగా క్రైస్తవుడు తనయొక్క పాపములు క్షమించబడినవను విషయములో ఖచ్చితమైన నిశ్చయత లేకుండా అతని రక్షణనిమిత్తము చివరివరకు సందేహాస్పదముగానే ఉండిపోవాలి అను బోధను మనము తిరస్కరించుచున్నాము. రోమా 5:1-2; రోమా 8:15-16.

9. మెథడిస్టులు, మొరేవియన్లు, ఇవాంజెలికల్ కాంగ్రిగేషనలిస్టులు, రక్షణసైన్యము మరియు కాల్వనిస్టిక్ సంఘములు మొదలగువారు చెప్పుచున్నట్లు ఎవరైతే తన హృదయములో దేవుని కృపయొక్క నిశ్చయత ఉన్నదని భావిస్తారో దానిద్వారా మాత్రమే వారిపాపములకు క్షమాపణ కలిగినట్లుగా ఖచ్చితముగా భావించవచ్చును అను బోధను మనము తిరస్కరించుచున్నాము. యోహాను 20:29; 1 యోహాను 3:20; రోమా 4:18-22; యాకోబు 1:6; కీర్తనలు 51:3,8,10-12; కీర్తనలు 28:1.

## 14. పశ్చాత్తాపమును గూర్చిన సిద్ధాంతము

## Doctrine of Repentance

ఎ.) పశ్చాతపమనునది ఒక దీన పాపి, ధర్మశాస్త్ర వాక్యజ్ఞాన మూలముగా తమ పాపములను గ్రహించి వాటి విషయమై విచారించుచు యేసుక్రీస్తు మూలముగా విశ్వాసము ద్వారా అతనిలో దేవుని కొరకు కలిగే నిజమైన మార్పు అని మనము నమ్ముచున్నాము. లూకా 18:13.

బి.) కనుక పశ్చాతములో రెండు భాగములు కలవు. అవేమనగా నలిగిన మనస్సు, విశ్వాసము. కీర్తనలు 51:17; అపో.కా 16:30-31.

సి.) నలిగిన మనస్సు అనగా తమ పాపములవిషయమై దైవ వాక్యముచేత హెచ్చరింబడి, వాటి నిమిత్తమై పొందకొనవలసిన దేవుని ఉగ్రత మరియు నిజమైన శిక్షను తెలిసికొని దాని విషయమై భయపడుచు కృంగిపోవుట. కీర్తనలు 51:17, అపో.కా 16:30-31.

డి.) ఈ విషయమైకలుగు విశ్వాసము అనగా సువార్తద్వారా నిత్యజీవము కలుగుటకొరకు దేవునియొక్క కృప మరియు దయవలన మరియు పరిశుద్ధాత్మ దేవుని యొక్క శక్తివలన ఆత్మలో కలుగు గొప్ప కార్యమని మనము నమ్ముచున్నాము. 2తిమోథీ 1:12; 1కొరింథీ 12:3.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1. రోమను కాథలిక్ సంఘమువారు, తూర్పు సనాతన సంఘమువారు చెప్పుచున్నట్లుగా పశ్చాతపము అనునది, బాప్తిస్మము తరువాత

జరుగు దోషములయొక్క పాప క్షమాపణ నిమిత్తమై జరుగు క్రొత్తనిబంధన సంస్కారము అనియు దాని విషయమై నలిగిన హృదయము కలిగియుండి, బోధనకుని ఎదుట పాపములను ఒప్పుకొని మంచి కార్యములను చేసి ఆపాపములనుండి పవిత్రపరచబడుట అను బోధను మనము తిరస్కరించుచున్నాము.

అపో.కా 19:4; ప్రకటన 2:5; యెషయా 54:10; 66:2; హోషేయా 14:2; లూకా 24:46-47; హెబ్రీ 11:6, యిర్మీయా 31:19.

2. మెథడిస్టులు, ఇవాంజెలెకల్ కాంగ్రిగేషనల్ సంఘమువారు, మొరేవియన్లు, రక్షణ సైన్యము, స్వతంత్ర బాప్టిస్టులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా విశ్వాసమనునది పశ్చాతములో భాగముకానేకదు అను బోధను మనము తిరస్కరించుచున్నాము.

మత్తయి 3:2, 5:6; యోహాను 3:16.

3. రోమను కాథలిక్ సంఘమువారు, యూనివర్సలిస్టులు, యూనిటేరియన్లు, నూతన యెరూషలేము సంఘములు, తూర్పు సనాతన సంఘములు, ఏడవదిన ఆరాధనా సంఘములవారు, మెన్నోనైట్లు, మోర్మన్లు, కాంబెల్లట్లు, కాల్వనిస్టిక్ మతోద్ధరణ సంఘములు, మెథడిస్టులు, మొరేవియన్లు, స్వతంత్ర ప్రొటెస్టెంట్లు, స్వతంత్ర బాప్టిస్టులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా పాపరిత్యాగములోను మరియు హృదయము నూతనపర్చబడుటలోను కలిగేదే పశ్చాతపము అనుదానిని మనము తిరస్కరించుచున్నాము.

కీర్తనలు 6:3-4; రోమా 4:6; 1రాజులు 8:47; యెహెజ్కేలు14:6; లూకా 17:4; అపో.కా 26:20.

## 15. పరిశుద్ధపరచబడుట మరియు సత్క్రియలను గూర్చిన సిద్ధాంతము

**Doctrine of Sanctification and Good Works**

ఎ.) సత్క్రియలు అనునవి, నూతనజన్మానుభవముయొక్క ఫలితముగా పరిశుద్ధాత్ముని శక్తిచేత మరియు నిజవిశ్వాసమునకు గుర్తుగా నెరవేర్చబడునవియు, దేవుని ఆజ్ఞలను సంపూర్ణముగా నెరవేర్చుటకు దానిద్వారా దేవుని మహిమపరచుటకును రూపొందినవియునై వాటిద్వారా మనలను రక్షణలోనికి నడిపించిన దేవునికి కృతజ్ఞత తెలుపుటకును ఉద్దేశించబడిన కార్యములను మనము నమ్ముచున్నాము.

మత్తయి 15:9; యోహాను 15:5, 1కొరింథీ 10:31; కొలస్సీ 3:7.

బి.) ఈ ప్రస్తుత జీవితములో పరిశుద్ధపరచబడుట అనునది అసంపూర్ణమైనదని, మరియు దానివలన మనము చేయు మంచిపనులు కూడా అసంపూర్ణమైనవి కారణమేనగా ఈ పరిశుద్ధజీవితము శరీర కారణముగా కళంకము కలిగించబడుచున్నదని మనము నమ్ముచున్నాము.

రోమా 7:21-24, గలతీ 5:17.

సి.) ఈ జీవితములో మనము మంచిపనులు చేయవలసియున్నదిగాని వాటివలన పాపవిమోచనగాని, నిత్యజీవితముగాని మనము పొందుకొనలేము. కాని దేవుడు మనకు ఇచ్చిన ఈవులకొరకు విశ్వాసముద్వారా కృతజ్ఞతలు తెలియపరచుటకొరకు మనము వీటిని చేయవలెనని మనము నమ్ముచున్నాము.

మత్తయి 5:16, ఎఫెస్సీ 2:8, ఎఫెస్సీ 2:10, యాకోబు2:17-18.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1. రోమను కాథలిక్ సంఘము, రక్షణ సైన్యము, ఆర్మేనియన్లు, మెథడిస్టులు, ఇవాంజెలికల్ యునైటెడ్ బ్రదరన్, ఇవాంజెలికల్

కాంగ్రెగేషనల్, ఫ్వెంక్‌ఫెల్డియన్లు, యూనిటేరియన్లు, మోర్మన్లు, షేకర్లు, హోలీనెస్ సంఘములు మొదలగువారు చెప్పుచున్నట్లుగా పరిపూర్ణ పరిశుద్ధత మరియు పరిపూర్ణ సత్క్రియలు ఈ ప్రస్తుత జీవితములోనే సాధ్యము అను సిద్ధాంతమును మనము నిరాకరించుచున్నాము.. ఫిలిప్పీ 3:12, 1థెస్స 4:1, 2కొరింథీ 4:16, ఎఫెస్సీ 4:15, యాకోబు 3:2, యిర్మీయా 17:9, రోమా 8:7.

2. ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, కాంబెల్లట్లు, నూతన యెరూషలేము సంఘములు, క్వాకర్లు, మొదలగువారు చెప్పుచున్నట్లుగా రూపాంతరము చెందని వారుకూడా సత్క్రియలు చేయగలరు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. ఎఫెస్సీ 2:10; రోమా 14:23; మత్తయి 7:16; యోహాను 15:5.

3. రోమను కాథలిక్ సంఘము, తూర్పు సనాతన సంఘము చెప్పుచున్నట్లుగా దేవుని యొక్క ప్రత్యేకమైన ఆజ్ఞ లేకుండగనే, సంఘముయొక్క ఆజ్ఞలద్వారా సత్రియలను కార్యములను మనము చేయవచ్చుననుదానిని మనము తిరస్కరించుచున్నాము. కొలస్సీ 2:16-23, 1తిమోథీ 4:1-5.

4. రోమను కాథలిక్ సంఘమువారు చెప్పుచున్నట్లుగా ఇతరుల మేలుకొరకు కర్తవ్య వ్యతిరేకమైన పనులు కూడా నీతిగలిగిన మనుష్యుడు చేయవచ్చును అనుదానిని మనము వ్యతిరేకించుచున్నాము. యెషయా 64:6, లూకా 17:10; కీర్తనలు 49:7-8.

5. క్వాకర్లు చెప్పుచున్నట్లుగా క్రైస్తవులు చేయు మంచిపనులన్నికూడా పరిపూర్ణమైనవి మరియు పరిశుద్ధమైనవి అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. హెబ్రీ 12:1; రోమా 7:8,23, గలతీ 5:17, యెషయా 64:6.

6. రోమను కాథలిక్ సంఘమువారు, వాల్డెన్సియన్లు, మెన్నోనైట్లు, కాంబెల్లట్లు, ఏడవదిన ఆరాధనవారు, క్వాకర్లు, నూతన యెరూషలేము సంఘమువారు, మోర్మన్లు, క్రైస్తవ ఇశ్రాయేలీయులు, లాడ్జెరీ, ఆధునికవాదులు, సెక్టేరియన్ సంఘములు చెప్పుచున్నట్లుగా, రక్షణ పొందకొనవలెననిన సత్క్రియలు అవసరమైయున్నవి అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 5:16, ఎఫెస్సీ 2:9-10, యెహాను 3:16, హబక్కూకు 2:4; యెహాను 3:36.

## 16. ప్రార్ధనను గూర్చిన సిద్ధాంతము

**Doctrine of Prayer**

ఎ.) ప్రార్ధన అనగా అదిఒక దైవకమైన సేవగాను మరియు సత్యమైన నిజదేవునిని వారియొక్క మధ్యవర్తియైన యేసుక్రీస్తు నామమున వారియొక్క అవసరతలను తెలియజేయుటకును మరియు వారు పొందుకున్న ఆశీర్వాదముల నిమిత్తము దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుటయు అని మనము నమ్ముచున్నాము. కీర్తనలు 10:17, 27:8, ఫిలిప్పీ 4:6.

బి.) క్రైస్తవులు తమకొరకు మరియు ఇతరులకొరకు ఎటువంటి బేధము లేకుండా ప్రార్ధించుటయే కాకుండా మరి ముఖ్యముగా విశ్వాసుల కొరకు ప్రత్యేకముగా ప్రార్ధించవలసియున్నదని మనము నమ్ముచున్నాము. 1 తిమోథీ 2:1-3

సి.) క్రైస్తవులు మరణించినవారికొరకు అంగలారుస్తూ ప్రార్ధించకూడదని మనము నమ్ముచున్నాము. హెబ్రీ 9:27.

డి.) అలాగే క్రైస్తవులైనవారు ఎల్లప్పుడు అన్ని స్థలములలో వారికొరకును మరియు మనుష్యులందరికొరకును క్రీస్తుయందు నమ్మికయుంచి మన అవసరతలు తీర్చు విధానమును సమయమును దేవునిచిత్తమునకు వదలి ప్రార్ధించవలసియున్నదని మనము నమ్ముచున్నాము. 1తిమోథీ 2:8.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1.) రోమను కాథలిక్ సంఘమువారు, తూర్పు సనాతన సంఘమువారు చెప్పుచున్నట్లుగా దేవదూతలకును, మరణించిన పరిశుద్ధులకొరకును

మరి ముఖ్యముగా "కరుణా మాత" అయిన మేరిమాతకు సహాయమునిమిత్తము ప్రార్థించుచు వారియొక్క చిత్రములకును పరిశుద్ధుల ప్రతిమలకును పూజింపవలెను అను బోధను మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 4:10; కీర్తనలు 65:2, ప్రకటన 19:10; యెషయా 63:16; లూకా 11:2-4; యెషయా 45:22.

2. యూనివర్సలిస్టులు, యూనిటేరియన్లు, ఆధునికివాదులు, కాల్వినిస్టులు, లాడ్జెరిస్టులు చెప్పుచున్నట్లుగా కుమారుడైన క్రీస్తుకు మరియు పరిశుద్ధాత్మునికి కాకుండా కేవలము తండ్రియైనదేవునికి మాత్రమే మన ప్రార్థనలు నివేదించవలెనను బోధను మనము తిరస్కరించుచున్నాము. రోమా 10:13-14; యోహాను 5:23; యెషయా 48:16-17, కీర్తనలు 2:12.

3.) ఆత్మలను ఆరాధించువారు చెప్పుచున్నట్లుగా మరిణించినవారి ఆత్మలకు కూడా ప్రార్థించివచ్చును అను బోధను మనము తిరస్కరించుచున్నాము. ప్రకటన 19:10, యెషయా 63:16.

4.) రోమను కాథలిక్ సంఘము మరియు తూర్పు సనాతన సంఘమువారు చెప్పుచున్నట్లు మరణించినవారి కొరకు మనము ఖచ్చితముగా ప్రార్థించవలసియున్నదను బోధను మనము తిరస్కరించుచున్నాము. ద్వితి 4:2; 1కొరింథీ 3:8; హెబ్రీ 9:27.

## 17. కృపాసాధనములను గూర్చిన సిద్ధాంతము

## Doctrine of the Means of Grace

ఎ.) క్రీస్తుద్వారా స్థాపించబడిన కృపాసాధనముల వలన తప్ప మరి ఏవిధముగాను పాపక్షమాపణను, పరిశుద్ధాత్మ వరములు మొదలగు ఆత్మీయవరములను దేవుడు మనకు అనుగ్రహించడు అని మనము నమ్ముచున్నాము. 1కొరింథీ 1:21, 1కొరింథీ 12:13

బి.) ఆ కృపాసాధనములు సువార్త మరియు సంస్కారములైన బాప్తీస్మము, ప్రభురాత్రి భోజనము అని మనము నమ్ముచున్నాము. అపో.కా 20:24,32; రోమా 10:17; అపో.కా 2:38, మత్తయి 26:28.

సి.) ఈ కృపాసాధనములలో సువార్త అపో.కా 20:24,32; రోమా 10:17 ద్వారాను, బాప్తీస్మము అపో.కా 2:38, తీతు 3:5 ద్వారాను, ప్రభురాత్రి భోజనము లూకా 22:19-20, మత్తయి26:28 ద్వారా విస్తారముగా రుజువు చేయబడినవని మనము నమ్ముచున్నాము.

డి.) ఈ విధముగా దేవునిచేత స్థాపించబడిన ఈ కృపాసాధనములు అనగా సువార్త మరియు సంస్కారములైన బాప్తీస్మము ప్రభురాత్రి భోజనము ద్వారా సర్వలోకమునకు వెళ్ళి సువార్తను చాటుచూ సంస్కారములను పాటించమని క్రీస్తు సంఘమునకు ఆజ్ఞను ఇచ్చినాడని మనము నమ్ముచున్నాము. మార్కు 16:15-16.

ఇ.) ఈవిధంగా కృపాసాధనములవలన కాకుండా మనుష్యులద్వారా ఏర్పరచబడిన సొంతసాధనములద్వారా సంఘమును కట్టుటకు ప్రయత్నించిన అది క్రీస్తుకు వ్యతిరేకమైన చర్యఅని దానిద్వారా సంఘమునకు ఎంతో ఆపద కలుగగలదని మనము నమ్ముచున్నాము. 1కొరింథీ 3:11, యోహాను 6:63.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1.) రోమను కాథలిక్ సంఘమువారు, తూర్పు సనాతన సంఘమువారు చెప్పుచున్నట్లుగా కృపాసాధనములు ఏడుగలవు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 28:19; మత్తయి 26:26-28.

2.) ప్రెస్బుటేరియన్లు, కాల్వినిస్టిలు, కాంగ్రిగేషనల్ సంఘమువారు, మెన్నోనైట్లు, బాప్టిస్టులు, మెథడిస్టులు, ఇవాంజెలికల్ యునైటెడ్ బ్రదరన్‌వారు, ఇవాంజిలికల్ కాంగ్రిగేషనల్ సంఘమువారు మొదలగువారు చెప్పుచున్నట్లుగా బాప్తీస్మము మరియు ప్రభురాత్రి భోజనము అను సంస్కారములు దేవుడు తన కృపను ఆత్మను కుమ్మరింపజేసిన కృపాసాధనములు కావు అనుదానిని మనము నిరాకరించుచున్నాము. పై వాక్యభాగములను చూడుము.

3.) రక్షణ సైన్యము, ప్రెస్బుటేరియన్లు, కాల్వనిస్టిక్ సంఘములు, బాప్టిస్టులు, మెథడిస్టులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా దేవుడు తన యొక్క అద్వితీయమైన ఆత్మీయవరములను క్రీస్తుద్వారా మాత్రమే కొనబడిన మరియు స్థాపించబడిన కృపాసాధనముల ద్వారానే కాకుండా వేరేవిధముగా కూడా ఆ వరములను వెంటనే కృపాసాధనములు లేకుండా కూడా పొందుకొనవచ్చును అను బోధను మనము తిరస్కరించుచున్నాము. యెషయా 55:10-11; యోహాను 6:68; అపో.కా 13:26; 1కొరింథీ 6:11; గలతీ 3:26-27; ఎఫెస్సీ 5:25-26; లూకా 7:30.

## 18. ధర్మశాస్త్రమును మరియు సువార్తను గూర్చిన సిద్ధాంతము

**Doctrine of the Lan and Gospel**

ఎ.) దేవుని వాక్యమును సరైనరీతిగా క్రమబద్ధముగా భోదించవలనంటే ప్రాముఖ్యముగా సువార్తకు మరియు ధర్మశాస్త్రమునకు ఉన్న వ్యత్యాసములను ఖచ్చితముగా గమనించవలసియున్నదని మనము నమ్ముచున్నాము.

రోమా 4:15, గలతీ 3:21, ద్వితీ.కా 27:26. రోమా 3:20; కీర్తనలు 143:2.

బి.) ధర్మశాస్త్రము మానవుని యొక్క పాపమును బయలుపరచుచు దాని ఫలితముగా ధర్మశాస్త్రమును సరైనరీతిగా అనుసరించనివారిపై వచ్చు దేవుని ఉగ్రత ప్రదర్శిస్తూ ధర్మశాస్త్రమువలన ఏఏ కార్యములు మనము చేయవలెనో చేయకూడదో తెలియపరచుచున్నది. అంతేకాకుండా అవిచేయుటకు ఎటువంటి శక్తిని సహాయమును కూడా అది ఇచ్చుటలేదు. అందువలన ధర్మశాస్త్రముయొక్క క్రియలవలన ఏ మానవుడుకూడా రక్షించబడడు అని మనము నమ్ముచున్నాము.

పైవాక్య భాగములను చూడుము.

సి.) సువార్త అనునది క్రీస్తుద్వారా కలుగు రక్షణార్ధమైన కృపావార్తను తెలియపరచుచున్నది. దీవివలన మనుష్యులలో పరిశుద్ధాత్ముడు విశ్వాసముద్వారా పనిచేయుచూ వారిని రక్షించునని మనము నమ్ముచున్నాము.

1తిమోథీ 1:15, యోహాను 3:16; లూకా 2:10.

డి.) మొత్తము ధర్మశాస్త్రములో ఉన్న తీవ్రతనంతా మనము బోధించుచూ అదే సమయములో సువార్తలో ఉన్న సంపూర్ణ మధురత్వమును కూడా ఖచ్చితముగా మనము బోధించవలసియున్నదని మనము నమ్ముచున్నాము.

గలతీ 3:10; లూకా 1:17.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1.)రోమను కాథలిక్ సంఘము, ఇవాంజెలికల్ కాంగ్రిగేషనల్ వారు, మెథడిస్టులు, ఆర్మేనియన్లు, ఇవాంజెలికల్ యునైటెడ్ బ్రదరన్ వారు చెప్పుచున్నట్లుగా సువార్తఅనునది సత్క్రియల గురించి చెప్పబడిన ఒక సిద్ధాంతము మాత్రమే అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. 1తిమోతీ 1:15; యోహాను 1:17; యోహాను 3:16; రోమా 10:15; గలతీ 1:6-9; ఎఫెస్సీ 6:15; 2థెస్స 2:14; 2తిమోతీ 1:10.

2. క్వాకర్లు చెప్పుచున్నట్లు సువార్త అనునది పరిశుద్ధాత్మద్వారా మనుష్యునికి వెంటనే అనుగ్రహించబడు అంతరంగ వెలుగు అను వరమైయున్నదను బోధను మనము తిరస్కరించుచున్నాము. లూకా 4వ:18-19, ఎఫెస్సీ 1:13; ఎఫెస్సీ 2:17; రోమా 10:17.

3. రోమాను కాథనలిక్ సంఘమువారు చెప్పుచ్చుట్లుగా సువార్త వాగ్దానములు అనునవి షరతులతో కూడినవి మరియు ఎవరైతే

దేవుని మరియు సంఘము యొక్క కట్టడలను అనుసరిస్తారో వారికి మాత్రమే ఇవ్వబడునను బోధను మనము తిరస్కరించుచున్నాము. రోమా 10:5-8; రోమా 11:6; రోమా 4:16; అపో.కా 16:31.

4. రోమన్ కాథలిక్ సంఘమువారు మరియు మెథడిస్టులు చెప్పుచున్నట్లు ధర్మశాస్త్రమును అనుసరించిన ప్రతి మనుష్యుడు క్రైస్తవుడగును అను బోధను మనము తిరస్కరించుచున్నాము. గలతీ 3:2,5; గలతీ 3:21-22; 2కొరింథీ 3:6.

5. ఇర్వింగైట్లు, ఇవాంజెలికల్ కాంగ్రిగేషనల్ వారు, రోమను కాథలిక్ సంఘము, తూర్పు సనాతన సంఘమువారు, ప్రెస్బుటేరియన్లు, మెన్నోనైట్లు, మొరేవియన్లు, క్వాకర్లు, మోర్మన్లు, ఆత్మప్రబోధ బాప్టిస్టులు, బాప్టిస్టులు, మెథడిస్టులు, ఇవాంజెలికల్ యునైటెడ్ బ్రదరన్ వారు, ఏడవదిన ఆరాధనా సంఘములవారు చెప్పుచున్నట్లుగా క్రొత్తనిబంధన క్రైస్తవులుకూడా ధర్మశాస్త్ర ఆచారములను అనుసరించవలసియున్నదను బోధను మనము తిరస్కరించుచున్నాము. హెబ్రీ 10:1; కొలస్సీ 2:16; గలతీ 5:12-13; అపో.కా 15:10, 28-29; రోమా 14:5-6; గలతీ 4:10-11; మార్కు 2:27; గలతీ 5:3; గలతీ 2:3-5.

## 19. సంస్కారములను గూర్చిన సిద్ధాంతము

## Doctrine of the Sacraments

ఎ.) సంస్కారములు దేవునిచేత స్థాపించబడిన నిజమైన కృపాసాధనములు. దేవుని వాక్యముతో సంధించబడు ఈ కృపాసాధనములలో కొన్ని బాహ్యపదార్థములు వాడబడి దానిద్వారా మనుష్యులందరు క్రీస్తుయొక్క శ్రమ మరణములద్వారా సాధించన కృపను పొందుకొని దేవునిలో ముద్రింపబడుటకును వాడబడుచున్నవని మనము నమ్ముచున్నాము.

యోహాను 3:5 తీతు 3:5

బి.) క్రీస్తు కేవలము పరిశుద్ధ బాప్తీస్మము మరియు ప్రభురాత్రి భోజనము అను సంస్కారములను స్థాపించినాడని మనము నమ్ముచున్నాము.

మత్తయి 28:18-20; మార్కు 16:15-16; లూకా 22:19-20; మత్తయి 26:28.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1.) రోమను కాథలిక్ సంఘము వారు తూర్పు సనాతన సంఘములవారుచెప్పుచున్నట్లుగా బాప్తీస్మము మరియు ప్రభురాత్రి భోజనము కాకుండా ఇంకా ఐదు సంస్కారములను క్రీస్తు ప్రవేశపెట్టినాడని అవేవనగా నిర్ధారణ, వివాహము, యాజక అభిషేకము, ప్రాయిశ్చిత్తము, మరణావస్థయందు చేయు అభ్యంజనము అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. పైవాక్యభాగములను చూడుము.

2.) మెన్నోనైట్లు, ఇర్వింగైట్లు, మోర్మన్లు, ఆరు సూత్రాల బాప్టిస్టులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా బాప్తీస్మము మరియు ప్రభురాత్రి భోజనములు మాత్రమే కాకుండా ఇంకా పాదములను కడుగుట, హస్తనిక్షేపణము, నూనెతో రోగులను లేపనముచేయుట అను వాటినికూడా దేవుడు స్థాపించెను అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. పైవాక్యభాగములను చూడుము.

3.) ఎపిస్కోపలియన్లు, కాంగ్రేగేషనల్ క్రిష్టియన్స్, ఇవాంజెలికల్ కాంగ్రేగేషనల్ సంఘములు, ప్రెస్బుటేరియన్లు, కాల్వనిస్టిక్ సంఘములు, బాప్టిస్టులు, ఆధునికవాదులు, మెన్నోనైట్లు, మెథడిస్టులు, ఆర్మేనియన్లు, స్వతంత్ర ప్రొటెస్టంట్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా సంస్కారములనునవి కృపాసాధనములు కావని అవి కేవలము కేవలము కృపకు గుర్తులు మాత్రమేయను దానిని మనము తిరస్కరించుచున్నాము. ఎఫెస్సీ 5:25-27, లూకా 7:30; 1పేతురు 3:21, మరియు పైవాక్యభాగములను చూడుము.

4.) క్వాకర్లు మరియు యూనిటేరియన్లు చెప్పుచున్నట్లుగా ఈ సంస్కారములనునవి అన్ని సమయములలో క్రైస్తవులందరికి

ఇవ్వబడలేదనియు ఇవిక ఏవిధముగాను నిజమైన కృపాసాధనములుకావను దానిని మనము తిరస్కరించుచున్నాము. లూకా 7:30, మత్తయి 26:27, 1కొరింథీ 11:26, 1పేతురు 3:21.

5.) రోమను కాథలిక్ సంఘమువారు చెప్పుచున్నట్లుగా ఈ సంస్కారములననునవి తీసుకొనువారియొక్క విశ్వాసముతో నిమిత్తము లేకుండగనే అవి తమయొక్క పనిని కొనసాగించి దేవుని కృపను అందిచగలవు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. అపో.కా 8:36-37, 1కొరింథీ 1127-29; రోమా 4:11; హెబ్రీ 11:6.

## 20. పరిశుద్ధ బాప్తీస్మమును గూర్చిన సిద్ధాంతము

## Doctrine of the Sacraments

ఎ.) పరిశుద్ధ బాప్తీస్మమనునది వట్టినీళ్ళు మాత్రమే కాదుగాని ఆ నీటికి దేవుని ఆజ్ఞతోకూడిన ఆయన వాక్యము జతచేయబడిన నీళ్ళు అని మనము నమ్ముచున్నాము.

మత్తయి 28:19-20, మార్కు 16:15-16.

బి.) ఈ బాప్తీస్మము వలన పాపపరిహారము కలుగజేయబడుచు, మరణమునుండియు సాతానునుండియు విడిపించబడుచు దేవుని మాటలను ఆయన ప్రకటించిన వాక్య వాగ్దానములను నమ్మువారందరికి నిత్యరక్షణను ఇచ్చునని మనము నమ్ముచున్నాము.

అపో.కా 2:38; యోహాను 3:5; గలతీ 3:26-27; తీతు 3:5-7; ఎఫెస్సీ 5:25-27; మార్కు 16:16, మార్కు 1:4.

సి.) మనకు దేవునియొక్క ఘనమైన ఆశీర్వాదములను అందిచునది బాప్తీస్మములోని వట్టి నీళ్ళుకాదుగాని ఆ నీళ్ళతో చేర్చబడిన దేవుని వాక్యము మరియు ఆ దేవుని వాక్యమును విశ్వసించు విశ్వాసముచేతను ఇట్టి ఘనమైన ఆశీర్వాదములను మనము పొందుకొనుచున్నాము. ఎట్లనగా దేవుని వాక్యములేని నీళ్ళు వట్టినీళ్ళు మాత్రమేగాని పరిశుద్ధ బాప్తీస్మము కాజాలదు. కాని దేవుని వాక్యముతో కూడిన నీళ్ళే పరిశుద్ధ బాప్తీస్మము అగును అనగా కృపగల జీవపు నీళ్ళును, పరిశుద్ధాత్మవలనైన పునర్జన్మను కలిగించు బాప్తీస్మమును అగునని మనము నమ్ముచున్నాము.

మార్కు 16:16; తీతు 3:5-7; ఎఫెస్సీ 5:26; గలతీ 3:26-27.

డి.) ఈ బాప్తీస్మముయొక్క అంతరార్థము, మనలోనున్న పాత ఆదాము సకల పాపములతోను, సాతాను దురేచ్ఛలతోను ప్రతిదినము మనోదు:ఖము వలనను పశ్చాత్తాపము వలనను మునిగి చావవలెననియు, దేవుని సముఖమందు నీతిమంతుడుగాను పరిశుద్ధుడుగాను, ఎల్లప్పుడు బ్రతుకు నూతన మనుష్యుడు ప్రతిదినము మనలో తిరిగి జన్మించిలేవ వలెననియు మనము నమ్ముచున్నాము.

1 కొరింథీ 12:13.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1.) యూనిటేరియన్లు, క్వాకర్లు, రక్షణ సైన్యము, షేకర్లు మరియు అధనికవాదులు చెప్పుచున్నట్లుగా ఈ బాప్తీస్మమనునది పురాతన క్రైస్తవ సంఘమునకు మాత్రమేగాని ఇప్పుడు అది ఏమాత్రము అమలులో లేదు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 28:19; యోహాను 3:5-6.

2.) కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, ప్రెస్బుటేరియన్లు, కాల్వనిస్టిక్ సంఘములు, బాప్టిస్టులు, మొదలగువారు చెప్పుచున్నట్లుగా బాప్తీస్మమును కేవలము నిజముగా అభిషేకము పొందిన సేవకులు మాత్రమే ఇవ్వవలెనను దానిని మనము తిరస్కరించుచున్నాము. ఎందుకనగా

బాప్తీస్మమనునది అత్యవసరమైన కృపాసాధనము కనుక అత్యవసర పరిస్థితులలో ఏ క్రైస్తవుడైనా దీనిని జరిగించవచ్చును. యోహాను 3:5.

3.) తూర్పు సనాతన సంఘములు, బాప్టిస్టులు, కాంపబెల్లట్లు, ఏడవదిన అరాధన సంఘమువారు, మోర్మన్లు చెప్పుచున్నట్లుగా ముంచుటయే సరైన బాప్తీస్మమిచ్చు విధానమనుదానిని మనము తిరస్కరించుచున్నాము. ఎందుకనగా బాప్తీస్మమను గ్రీకు మాటకు అర్థము ముంచుట మాత్రమేకాకుండా కడుగుట మరియు చిలకరించుట అను అర్థముకూడా ఉన్నది. మార్కు 7:4; లూకా 11:38; అపో.కా 1:5; అపో.కా 2:16-17; హెబ్రీ 10:22; హెబ్రీ 11:29; అపో.కా 22:16.

4.) రోమను కాథలిక్ సంఘము మరియు తూర్పు సనాతన సంఘములవారు చెప్పుచున్నట్లుగా బాప్తీస్మము ద్వారా క్రైస్తవుని మొత్తము జీవితానికి లాభం చేకూరదుగాని, అది కేవలము జన్మపాపమును మరియు బాప్తీస్మము పొందక ముందు చేసిన పాపములు మాత్రమే పూర్తిగా మొత్తంగా తీసివేయునను బోధను మనము తిరస్కరించుచున్నాము. 1కొరింథీ 6:11, గలతీ 2:27, గలతీ 5:24, రోమా 7:18-21; 1తిమోథీ 1:15.

5.) కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, ప్రెస్బుటేరియన్లు, కాల్వనిస్టిక్ సంఘములు, బాప్టిస్టులు, మెథడిస్టులు, ఎపిస్కోప్లియన్లు, మోరేవియన్లు, మెన్నోనైట్లు, ఇవాంజెలికల్ యునైటెడ్ బ్రదరన్‌వారు, ఇవాంజెలికల్ కాంగ్రిగేషనల్, నూతన యెరూషలేము సంఘమువారు, యాడ్వెంటిస్టులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా బాప్తీస్మము అనునది పాపక్షమాపణ అను క్రియను జరిగించదుకాని, పాపమునుండి కడుగబడుట అనుదానికి సాదృశ్యముగాను ఒక గుర్తుగాను ఉన్నదని బోధను మనము తిరస్కరించుచున్నాము. మార్కు 1:4, రోమా 6:3, తీతు 3:5.

6.) కాంబ్బెల్లట్లు, మోర్మన్లు చెప్పుచ్నుట్లుగా విశ్వాసము మరియు విధేయతకు ప్రతిగా బాప్తీస్మము పాపక్షమాపణను జరిగించుననుదానిని మనము తిరస్కరించుచున్నాము. ఎందుకనగా అట్టైన సత్రియలద్వారా రక్షణను సాధించవచ్చునుగదా! మార్కు 16:16; తీతు 3:5; రోమా 6:3; గలతీ 3:26-27, 1కొరింథీ 6:11.

7.) ఏడవదిన ఆరాధన సంఘమువారు చెప్పుచున్నట్లుగా బాప్తీస్మమనునది పాపక్షమాపణను కలిగించదుగాని, వెయ్యేండ్లపరిపాలనలో మనకు పాపక్షమాపణకొరకు ఇది అవసరమైయున్నదను బోధను మనము తిరస్కరించుచున్నాము. 1పేతురు 3:21.

8.) యూనిటేరియన్లు, స్వతంత్ర ప్రొటెస్టంట్లు, కాల్వనిస్టిక్ సంఘములవారు చెప్పుచున్నట్లుగా బాప్తీస్మమనునది పునర్జన్మ సంబంధమైన స్నానము కాదుగాని సంఘములో చేరుటకు జరుపు ఆచార ప్రక్రియగా ఉన్నదను బోధను మనము తిరస్కరించుచున్నాము. పైవాక్యభాగములను చూడుము.

9.) క్వాకర్లు, రక్షణసైన్యమువారు చెప్పుచున్నట్లుగా రక్షణ కొరకు నీటి బాప్తీస్మము అవసరములేదుగాని ఆత్మ బాప్తీస్మము అవసరమనుదానిని మనము తిరస్కరించుచున్నాము. ఎందుకనగా తీతు 3:5 ప్రకారము బాప్తీస్మమనగా పరిశుద్ధాత్మలో నూతనపరచబడు పునర్జన్మ సంబంధమైన స్నానముగా ఉన్నది. పైవాక్యభాగములను చూడుము.

10.) మెన్నోనైట్లు, కాంబ్బెల్లట్లు, బాప్టిస్టులు చెప్పుచున్నట్లుగా బాల్యములో బాప్తీస్మము తీసుకున్నవారు పెరిగిన తదుపరి మరల బాప్తీస్మము తీసుకొనవలసియున్నదను బోధను మనము తిరస్కరించుచున్నాము. 2తిమోథీ 2:13, రోమా 3:3-4; రోమా 11:29; 1పేతురు 3:21; కొలస్సీ 2:11-12; ఎఫెస్సీ 5:25-27.

11.) మోర్మన్లు చెప్పుచున్నట్లుగా చనిపోయినవారి లాభార్థమై మనుష్యులు బాప్తీస్మమును పొందవచ్చును అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. అపో.కా 2:38, హబక్కూకు 2:4; హెబ్రీ 9:27.

12.) కాల్వనిస్టిక్ సంఘములు, ప్రెస్బుటేరియన్లు, మెన్నోనైట్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా క్రైస్తవ తల్లితండ్రులకు పుట్టిన బిడ్డలు దేవుని దృష్టిలో వారు బాప్తీస్మము పొందక పోయినా పరుశుద్ధమైనవారు అను బోధను మనము తిరస్కరించుచున్నాము. యోహాను 3వ:5-6; ఎఫెస్సీ 2:3; కీర్తనలు 51:7; యోహాను 1:13.

13.) ఆధునికివాదులు, మోర్మన్లు, సెక్టేరియన్ సంఘములవారు చెప్పునట్లుగా చిన్నబిడ్డలందరు సహజముగానే వారి స్వభావరీత్యా అమాయకులు మరియు పరిశుద్ధులు అనుబోధను మనము తిరస్కరించుచున్నాము. పైవాక్యభాగములను చూడుము.

14.) మెన్నోనైట్లు, బాప్టిస్టులు, కాంబ్బెల్లట్లు, మోర్మన్లు, ఏడవదిన ఆరాధన సంఘమువారు చెప్పుచున్నట్లుగా చిన్నబిడ్డలకు బాప్తీస్మము ఇవ్వరాదు అను బోధను మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 28:20; యోహాను 3:5-6; మార్కు 16:15-16; మార్కు 10:13-16.

15.) యూనిటేరియన్లు, రక్షణ సైన్యము, అర్మేనియన్లు, క్వాకర్లు, ఇవాంజెలికల్ యునైటెడ్ బ్రదరన్‌వారు చెప్పుచున్నట్లుగా చిన్నబిడ్డలకు బాప్తీస్మమనునది కేవలము సంఘముయొక్క ఆజ్ఞ కనుక మనము దానిని గమనించవచ్చు లేదా పాటించకపోవచ్చు అను బోధను మనము తిరస్కరించుచున్నాము. మార్కు 10:14: మత్తయి 18:10-11.

16.) తూర్పు సనాతన సంఘములు, ఇవాంజెలికల్ కాంగ్రిగేషనల్స్, రోమను కాథలిక్ సంఘము, మెథడిస్టులు, ఆర్మేనియన్లు, కాల్వనిస్టిక్ సంఘములు, ఎపిస్కోప్లియన్లు, ఇవాంజెలికల్ యునైటెడ్ బ్రదరన్ వారు, మెన్నోనైట్లు, కాంబ్బెల్లట్లు, మోర్మన్లు, ఏడవదిన ఆరాధనా సంఘములవారు, ఆధునికవాదులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా చిన్నబిడ్డలైనవారు దేవుని సరిగా విశ్వసించలేరు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 18వ:10-11; మత్తయి 18:1-6; మార్కు 10:15.

# 21. ఆల్తారు సంస్కారము లేదా ప్రభురాత్రి భోజనమును గూర్చిన సిద్ధాంతము

## Doctrine of the Sacrament of the Altar or the Lord's Supper

ఎ.) ఆల్తారు సంస్కారము మను ప్రభువైన యేసు క్రీస్తుయొక్క నిజమైన శరీరమును రక్తమునైయున్నది. క్రైస్తవులమైన మనము దీనిని రొట్టెతోను ద్రాక్షరసముతోను తిని త్రాగుటకు క్రీస్తు తానే ఈ ప్రభు రాత్రిభోజనమును నియమించెనని మనము నమ్ముచున్నాము.

లూకా 22:19-20; మత్తయి 26:26-28; గలతీ 3:15; 1కొరింథీ 11:28-29; మార్కు 14:22-24.

బి.) ఆల్తార సంస్కారమును తినుటవలనను త్రాగుటవలనను కలుగు ప్రయోజనమేమనగా పాపక్షమాపణ కలుగుటకై మీకొరకు ఇయ్యబడుచున్నదనియు, చిందింపబడుచున్నదనియు చెప్పబడు మాటలు వీనియొక్క ప్రయోజనమును మనకు తెలియజేయుచున్నది. ఎందుకనగా ఈ మాటలవలననే ప్రభురాత్రి భోజనములో మనకు పాపక్షమాపణయు జీవమును రక్షణయు ఇవ్వబడుచున్నది. ఎందుకనగా పాపక్షమాపణ ఎక్కడుండునో అక్కడనే జీవమును రక్షణయు ఉండునని మనము నమ్ముచున్నాము.

మత్తయి 11:28; 1కొరింథీ 11:28-29.

సి.) శరీరసంబంధముగా తినుటవలనను త్రాగుటవలనను మాత్రముకాదుకాని, మీకొరకియ్యబడుచున్నదనియు, పాపక్షమాపణ కలుగుటకై మీకొరకు చిందింపబడుచున్నదనియు చెప్పబడు మాటలవలన ఈ ఆశీర్వాదములు మనకు కలుగును. శరీర సంబంధమైన తినుట త్రాగుట అనువానితో కూడా ఈ మాటలు ప్రభువురాత్రి భోజనములో ప్రధానమైనవి. ఈ మాటలు విశ్వసించువారికి వీనియందు తెలయపరచబడినది, అనగా పాపక్షమాపణ కలిగియున్నదని మనము నమ్ముచున్నాము.

మార్కు 9:24.

డి.) ప్రభుభోజనములో పాత్రుడుగా ఉండదగినవాడెవడనగా ఉపవాసము మొదలగు శరీర సంబంధమైన ప్రయాసములు మంచి

వెలుపలి శిక్షనైయున్నవిగాని, పాపక్షమాపణ కలుగుటకై మీకొరకు ఇవ్వబడుచున్నదనియు చిందింపబడుచున్నదనియు చెప్పబడు మాటలు విశ్వసించువడే దానినికి పాత్రుడుగా పొందదగినవాడును బాగుగా సిద్ధపడినవాడునై యున్నాడు. ఈ మాటలు విశ్వసింపక సందేహపడువాడు దానికి అపాత్రుడును సిద్ధపడనివాడునైయున్నాడు. ఎందుకనగా "మీకొరకు" అను మాటలు నమ్ముటకు పూర్ణవిశ్వాసముగల హృదయములే కావలసియున్నవని మనము నమ్ముచున్నాము.

కీర్తనలు 22:26.

**<u>లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.</u>**

1.) క్వాకర్లు, షేకర్లు రక్షణ సైన్యము చెప్పుచున్నట్లుగా పరిశుద్ధ ఆల్తారు సంస్కారమును క్రీస్తు అన్నిసమయములకొరకు నియమించలేదు కనుక ఆల్తారు సంస్కారమును అనుసరించవచ్చును లేదా వదలివేయవచ్చును అను బోధను మనము తిరస్కరించున్నాము. మార్కు 14:24; 1 కొరింథీ 11:24-25; గలతీ 3:15.

2.) కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, ప్రెస్బుటేరియన్లు, కాల్వనిస్టిక్ సంఘములు, బాప్టిస్టులు, మెథడిస్టులు, ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, మెన్నోనైట్లు, ఇవాంజిలికల్ కాంగ్రిగేషనల్ సంఘములు, మొరేవియన్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా ప్రభు సంస్కారములో చెప్పబడు మాటలు అక్షరార్థముగాకాక అలంకారార్థముగా తీసుకొనవలసియున్నదను బోధను మనము తిరస్కరించుచున్నాము. గలతీ 3:15, 1కొరింథీ 10:16, 1 కొరింథీ 11:26-28.

3.) రోమను కాథలిక్ సంఘమువారు చెప్పుచున్నట్లుగా సంఘములో మారుమనస్సులేనివారకి రొట్టెను మాత్రము ఇవ్వవచ్చును అను బోధను మనము తిరస్కరించుచున్నాము. ( ఈమద్య వీరికి ద్రాక్షరసమును కూడ అనిచోట్ల ఇచ్చుచున్నారు) మార్క 14:23; గలతీ 3:15.

4.) మోర్మన్లు చెప్పుచున్నట్లుగా ప్రభురాత్రి సంస్కారములో క్రీస్తు అనుగ్రహించన పదార్థములుకాక ఇతర పదార్థములనుకూడా ఇవ్వవచ్చును అను దానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 26:26-29, లూకా 22:18; గలతీ 3:15.

5.) కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, ప్రెస్బుటేరియన్లు, కాల్వనిస్టిక్ సంఘములు, బాప్టిస్టులు, మెన్నోనైట్లు, ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, కాంబ్బెల్లుట్లు, క్వాకర్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా శిలువపై క్రీస్తు శరీరము చీల్చబడినదానికి గుర్తుగా సంస్కారములో ఇవ్వబడు రొట్టెకూడా ఆయన శరీరమువలే ఖచ్చితముగా విరవబడవలెననుదానిని మనము తిరస్కరించుచున్నాము. యోహాను 19:33.

6.) ఎపిస్కోప్లియన్లు, కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, ప్రెస్బుటేరియన్లు, కాల్వనిస్టిక్ సంఘములు, బాప్టిస్టులు, యునైటెడ్ బ్రదరన్‌వారు, మెథడిస్టులు, ఆర్మేనియన్లు, యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు, కాంబ్బెల్లట్లు, మోర్మన్లు, ఏడవదిన ఆరాధనా సంఘములవారు, మొదలగువారు చెప్పుచున్నట్లుగా పరిశుద్ధసంస్కారములో క్రీస్తుయొక్క శరీరము మరియు రక్తము నిజముగా లేవని, రొట్టె మరియు ద్రాక్షరసమును అనుగ్రహించునప్పుడు అందులో ఆయన రక్తముగాని శరీరముగాని ఉండవను దానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 26:26-28; 1కొరింథీ 10:16, కీర్తన 33:4; లూకా 1:37.

7.) ఎపిస్కోప్లయన్లు, ఇవాంజెలికల్ యునైటెడ్ బ్రదరన్ వారు, కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, రక్షణ సైన్యము, ప్రెస్బుటేరియన్లు, బాప్టిస్టులు, మెథడిస్టులు, మొరేవియన్లు, ఆర్మేనియన్లు, కాల్వనిస్టిక్ సంఘములు మొదలగువారు చెప్పుచున్నట్లుగా ఈ సంస్కారములో క్రీస్తుయొక్క శరీరము మరియు రక్తము కేవలము ఆత్మీయముగా మాత్రమే పొందుకొనగలరు కాని వాస్తవముగా కాదు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. 1కొరింథీ 10:16, 1 కొరింథీ 11:27, మత్తయి 26:26-28.

8.) రోమను కాథలిక్ సంఘము చెప్పుచున్నట్లుగా రొట్టె మరియు ద్రాక్షరసము క్రీస్తుయొక్క శరీరము మరియు రక్తము అను రూపములోనికి మార్చబడుచున్నదను బోధను మనము తిరస్కరించుచున్నాము. 1కొరింథీ 10:16.

9.) రోమను కాథలిక్ సంఘము చెప్పుచున్నట్లుగా సంస్కారమును అందించు పవిత్ర సేవకుడు తనను తాను క్రీస్తు శరీరముగా భావించుకొని క్రీస్తుమాదిరిగానే ఖచ్చితముగా ఆరాధించవలెననుదానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 26:26-27.

10.) స్వీడెన్‌బోర్గియన్లు, స్వతంత్ర బాప్టిస్టులు, మెన్నోనైట్లు, ఇవాంజిలికల్ యునైటెడ్ బ్రదరన్‌వారు, ఇవాంజిలికల్ కాంగ్రిగేషనల్ సంఘము, కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, కాంబ్బెల్లుట్లు, ప్రెస్బుటేరియన్లు, కాల్వనిస్టిక్ సంఘములు, బాప్టిస్టులు, మెథడిస్టులు, యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు, మోర్మన్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా ప్రభుభోజనమనునది కేవలము క్రీస్తుమరణమునకు జ్ఞాపకార్థమే కనుక ఇది పాపక్షమాపణను ముద్రించదు, అనుగ్రహించదు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. లూకా 22:19-20; మత్తయి 26:26-28.

11.) కాంగ్రిగేషనల్ క్రిష్టియన్స్, సాధారన కాల్వనిస్టిక్ సంఘములు, ఎపిస్కోపలియన్లు, ఇవాంజిలెకల్ కాంగ్రిగేషనల్ సంఘములు, బాప్టిస్టులు, మెథడిస్టులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా అపాత్రులుగా తీసుకొనినివారు సంస్కారములో నిజమైన ప్రభుశరీరమును రక్తమును తీసుకొనలేరు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. 1కొరింథీ 11:27-29.

12. ) రోమను కాథలిక్ సంఘము మరియు తూర్పు సనాతన సంఘములు చెప్పుచున్నట్లుగా చిన్నబిడ్డలకు కూడా ఈ సంస్కారమును ఇవ్వవలసియున్నదను దానిని మనము తిరస్కరించుచున్నాము. 1కొరింథీ 11:28-29.

13.) రోమను కాథలిక్ సంఘము మరియు తూర్పు సనాతన సంఘములు చెప్పుచున్నట్లుగా పరిశుద్ధ సంస్కారములో జీవించియున్నవారి పాపముల కొరకు మరియు మృతులైనవారి పాపముల కొరకు యాజకుడు క్రీస్తు శరీరమును రక్తమును చిందింపకుండ ఖచ్చితముగా త్యాగము చేయవలసియున్నదను దానిని మనము తిరస్కరించుచున్నాము. (ఇటువంటి విధానము పరిశుద్ధ సంస్కారములో వేషధారణగా ఉన్నది.) మత్తయి 26:26-27, 1కొరింథీ 11:26, హెబ్రీ 10:18; హెబ్రీ 9:22; 1పేతురు 3:18.

## 22. సంఘమును గూర్చిన సిద్ధాంతము

## DOCTRINE OF THE CHURCH

ఎ.) ఈ భూమిమీద కేవలము ఒకే పరిశుద్ధ సంఘము ఉన్నదని, అది క్రీస్తు యొక్క వాక్యముద్వారా కాపాడబడుచు, ఆయన అధికారములో అయన చేత సమకూర్చబడుచున్నదని మనము నమ్ముచున్నాము.

ఎఫెస్సీ 2:19-22; 1 కొరింథీ 12:27.

బి.) ఎవరైతే క్రీస్తును తమ నిజ రక్షకునిగా నమ్ముదురో వారు మాత్రమే క్రైస్తవ సంఘములో సభ్యులుగా ఉందురని మనము నమ్ముచున్నాము.

మత్తయి 16:18; యోహాను 11:51-52; అపో.కా 16:31; యోహాను 10:27-28.

సి.) ఈ ఒకే పరిశుద్ధ సంఘము అదృశ్యముగా విశ్వాసుల అన్యోనసంబంధములో ఉంటూ కనబడు సంఘ సభ్యుల సహవాసములో గమనించబడుచున్నది. మరియు సంఘము నిజమైన క్రైస్తవ సిద్ధాంతములను బోధించుచు సంస్కారములను సరైన రీతిలో అమలుపరచుచున్నదని మనము నమ్ముచున్నాము.

మత్తయి 28:19-20; మార్కు 16:15-16.1 పేతురు 4:11.

డి.) కొన్ని కొన్ని కల్పితమైన సంఘములలో దేవుని దయవలన సభ్యులు చేరుచున్నను, అ సంఘములు దేవుని చేత నిషేధింపబడినవి కారణము మానవులు సంఘములో చేరినను చేరకపోయినను దేవుని వాక్యము వర్ధిల్లి విస్తరించవలెనునది దేవుని సంకల్పమైయున్నదని మనము నమ్ముచున్నాము.

మత్తయి 7:15; 2యోహాను 10:11; 1యోహాను 4:1; కీర్తనలు 26:5-6; మత్తయి 10:32-33; గలతీ 5:9.

ఇ.) కాబట్టి అటువంటి కల్పితమైన సంఘములలో ఎవరైతే బలవంతము చేర్చబడుచున్న క్రైస్తవులు వెంటనే వాటని వదలిపెట్టి నిజమైన సనాతన సంఘముల సహవాసమును వెదకి వాటిలో కలిసిపోవలెననుది దేవుని చిత్తమైయున్నదని మనము నమ్ముచున్నాము.

గలతీ 5:9; 2తిమోథీ 2:17; రోమా 16:17-18; 1కొరింథీ 10:21.

ఎఫ్.) చెడ్డ బోధకులతో నిండియున్న సంఘ ఐక్యత మరియు సంఘసహవాసము క్రీస్తు ఒసగిన ఆజ్ఞను మీరుటయేగాక దేవుని వాక్యమునకు అవమానమును కలుగజేయుచు అమూల్యమైన దేవుని వాక్యమును పోగొట్టుకొనుచున్నారు. ఇదే సంఘవిభజనలకు మూలకారణమగుచున్నదని మనము నమ్ముచున్నాము.

1రాజులు 18:21; ఎఫెస్సీ4:3-5; 2 కొరింథీ 6:14-18; 2 యోహాను 10:11.

జి.) క్రీస్తు తనయొక్క సంఘమునకు అనుగ్రహించిన ఆత్మీయవరములకు క్రైస్తవులందరు నిజమైన సమాన హక్కుదారులేగాక దేవుని ఆత్మీయ శక్తి విశ్వాసులందరికి సమాన స్వాస్థ్యముగా అనుగ్రహించబడినదేగాని ఏ ఒక్కరికో లేదా ప్రత్యేక వ్యక్తులైనవారికి అనగా పోపులకు, బిషప్పులకు, సేవకులకు, లౌకిక రాజులకు సంఘ అధికారులకు ఆ ఆత్మీయ వరములు ధారధత్తము చేయబడలేదని మనము నమ్ముచున్నాము.

1 కొరింథీ 3:21, మత్తయి 16:15-19; మత్తయి 18:17-20; యోహాను 20:22-23; మత్తయి 28:19-20.

హెచ్.) వాక్య సిద్ధాంత విషయములలో సరైన తీర్పును మరియు నిర్ణయములను తీసుకొను అధికారము బాధ్యత విశ్వాసులైన క్రైస్తవులందరికి ఉన్నదని మనము నమ్ముచున్నాము.

1 కొరింథీ 10:15, 1 పేతురు 4:11; రోమా 16:17-18.

ఐ.) సంఘ కార్యలయములలో వివిధ బాధ్యతలు నిర్వహించుచున్న నాయకులు అధికారులు, సంఘ సభ్యులచే తమకు బాధ్యతలు అప్పగించబడినవి గుర్తెరిగి తమ పనులను సరిగా నిర్వహించుచు ప్రతిదికూడా తమ పర్యవేక్షణలోనే నడిపించవలెనని మనము నమ్ముచున్నాము.

కొలస్సీ 4:17; మత్తయి 18:17-20; 1యోహాను 4:1.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1.) రోమను కాథలిక్ సంఘమువారు చెప్పుచున్నట్లుగా పోపుయొక్క అధికారమునకు లోబడు ప్రతివారు, మంచివారు లేదా చెడ్డవారైనా వారు సంఘములో చేరితే వారికి రక్షణ ఇవ్వబడుచున్నదను బోధను మనము తిరస్కరించుచున్నాము. 2 థెస్స 2:8-10; రోమా 12:5; 1కొరింథీ 12:27; హెబ్రీ 3:6; ఎఫెస్సీ 2:19-22; 1పేతురు 2:5; మత్తయి 23:8.

2.) క్వాకర్లు చెప్పుచున్నట్లుగా, అంతరంగ వెలుగు ద్వారా జ్వలించబడిన ప్రతి ఒక్కరు అనగా వారు క్రైస్తవులేకాని, యూదులే కాని, గ్రీకులే కాని లేదా అన్యులేకాని ఎవరైన సరే ఒక సహవాసములోఉన్నచో దానిని సంఘము అని అందురు అను బోధను మనము తిరస్కరించుచున్నాము. కీర్తనలు 147:20; అపో.కా 5:12; యోహాను 14:6; 1కొరింథీ 12:3.

3.) మోర్మన్లు చెప్పుచున్నట్లుగా క్రీస్తు సంఘము తరువాతి కాలములో మోర్మన్ సంఘముగా మారినదని ఈ సంఘమునకు చెందని వారందరు కూడా అన్యులేనను బోధను మనము తిరస్కరించుచూన్నాము. ప్రకటన 2:9; గలతీ 6:16.

4.) రోమను కాథలిక్ సంఘము, ఎపిస్కోపల్ సంఘము, తూర్పు సనాతన సంఘములు, కాథలిక్ అపోస్తలుల సంఘము చెప్పుచున్నట్లుగా గురుపీఠాధిపత్యము, అపోస్తలుల వారసత్వము లేకుండా సంఘముఅనునది అసలు ఏర్పడదు అను బోధను మనము తిరస్కరించుచున్నాము. కారణము అపోస్తలుల వారసత్వమును గురించి లేఖనములలో చెప్పబడలేదు. 2 తిమోథీ 2:19; 1కొరింథీ 10:17; 1పేతురు 2:5; మత్తయి 23:8.

5.) కాల్వనిస్టిక్ సంఘములు, మెన్నోనైట్లు, మెథడిస్టులు, ఆర్మేనియన్లు చెప్పుచున్నట్లుగా వాక్యము మరియు సంస్కారములు నిజమైన సంఘమునకు గుర్తులు కాదు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 19-20; 1 కొరింథీ 10:17; 1పేతురు 2:5; మత్తయి 23:8.

6.) మెన్నోనైట్లు, ఇవాంజిలికల్ యునైటెడ్ బ్రదరన్ వారు చెప్పుచున్నట్లుగా బాహ్యముగా కనబడు సంఘములో వేషధారులు, మోసగాండ్రు, వంచకులు అనువారు ఉండరు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 25:1-2; మత్తయి 13:24-26; మత్తయి 13:47-48; మత్తయి 22:10-14; అపో.కా 20:29-30.

7.) రోమను కాథలిక్ సంఘము వారు చెప్పుచున్నట్లుగా వారి సంఘము తప్పు చేయనే చేయదు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. ఎందుకనగా క్రీస్తు మరియు ఆయన వాక్యములో తప్ప మరి ఎందులోనైనా, రోమను కాథలిక్ సంఘములోనైనా తప్పు అనునది కలదు. 2 తిమోథీ 2:19; యోహాను 8:31-32.

8.) షేకర్లు చెప్పుచున్నట్లుగా అసలు నిజమైన క్రైస్తవ సంఘమనునది ఎప్పుడో గతించిపోయినది అను బోధను మనము తిరస్కరించుచున్నాము. కీర్తనలు 46:5-6; మత్తయి 28: 19-20; మత్తయి 16:18; మత్తయి 24:14; లూకా 21:24.

9.) ఇర్వింగైట్లు, మోర్మన్లు, ఏడవదిన ఆరాధన సంఘమువారు, అడ్వెంటిస్టులు, క్రిష్టియన్ కాథలిక్ సంఘము మొదలగువారు చెప్పుచున్నట్లుగా, ఆత్మయొక్క అద్భుత వరములు తదుపరి కాలములోని సంఘము కొరకు దాచియుంచబడినవి అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. (ఇదేవిధమైన బోధను హోలినెస్ సంఘములు, పెంతెకొస్తు సంఘములు మరియు కరిష్మాటిక్ చైతన్యవాదులు కూడా చెప్పుచున్నారు.) ద్వితి.కా 13:1-3; మత్తయి 24:24; 2కొరింథీ 2:12.

10.) కాల్వనిస్టిక్ సంఘములు, బాప్టిస్టులు, మెథడిస్టులు, ప్రెస్బుటేరియన్లు, కాంగ్రేగేషనల్ క్రిష్టియన్లు, ఆర్మేనియన్లు, మొరేవియన్లు, ఇవాంజెలికల్ కాంగ్రేగేషనల్ సంఘములు, కాంబ్బెల్లైట్లు, యూనిటేరియన్లు, కాథలిక్ సంఘము మొదలగువారు చెప్పుచున్నట్లుగా సిద్ధాంతముల యొక్క పరిపూర్ణత అనునది ఎవరికి రాదు కనుక వివిధ శాఖలకు చెందిన క్రైస్తవ సంఘములు సిద్ధాంత విభేదములు కలిగి వేరగుటకంటే ఒకటిగా సహవాసము చేయవచ్చును అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. ఎఫెస్సీ 4:3-5; గలతీ 5:9; రోమా 16:17-18; తీతు 3:10-11; 2 యోహాను 10:11; 1 కొరింథీ 10:21; 1 రాజులు 18:21; 1యోహాను 4:1; యిర్మీయా 23:31; ప్రకటన 18:4.

## 23. పరిచర్యను గూర్చిన సిద్ధాంతము

## DOCTRINE OF THE MINISTRY

ఎ.) సేవకుల సేవా పరిచర్య అనునది దేవుని చట్టమైయున్నది అనగా, క్రైస్తవ సేవకులు సువార్తను వ్యాప్తి చెందించు ఉద్దేశ్యముతో వివిధ స్థలములలో నివసించు క్రైస్తవులను ఒకటిగా కలుపుకొని సేవా పరిచర్య చేయవలెను. వ్యక్తిగతముగా, రహస్యముగా కటుంబ పరుధులలోనేకాకుండా, బహిరంగముగా కూడా పరిచర్యచేయుటకును, సంస్కారములను సక్రమముగా జరిపించుటకును వారికి క్రీస్తు చేత స్థాపించబడిన సంఘ అధికారము ఇవ్వబడియున్నది మనము నమ్ముచున్నాము.

అపో.కా 14:23; 2 తిమోథీ 2:2; ఎఫెస్సీ 4:11; అపో.కా 20:28; 1 కొరింథీ 4:1.

బి.) అయితే ఈ సేవా పరిచర్యఅనునది మరి యేఇతర శక్తులమీద ఆధారపడకుండా కేవలము వాక్యము యొక్క శక్తిమీదనే ఆధారపడి జరుగవలెను. అనగా పరిచర్యచేయు సేవకుడు దేవుని వాక్యమును క్రైస్తవులకు ఎప్పుడు బోధించినా మరియు ఎక్కడ బోధించిననూ దానికి విధేయులు కావలసిన బాధ్యత వారిమీద ఉన్నది. అయితే ఆ సేవకుడు తన బోధలలో దేవుని వాక్యమును దాటి పోయినట్లయిన క్రైస్తవులు ఖచ్చితముగా దానికి ఒప్పుకొనక ఖండించవలసియున్నది. దీని వలన ఆ పరిచారకుడు క్రీస్తు వాక్యమునకే విశ్వాసపాత్రుడుగా ఉండగలడని మనము నమ్ముచున్నాము. 1 పేతురు 4:11; తీతు 1:14; హెబ్రీ 13:17; లూకా 10:16; మత్తయి 23:8; మత్తయి 18:17-20; యోహాను 20:22-23.

**<u>లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.</u>**

1.) క్వాకర్లు చెప్పుచున్నట్లుగా ఈ సేవా పరిచర్య విధానమును దేవుడు స్థాపించలేదు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. ఎఫెస్సీ 4:11; అపో.కా 20:28; 1కొరింథీ 4:1; తీతు 1:5

2.) రోమను కాథలిక్ సంఘము, తూర్పు సనాతన సంఘములు మరియు ఎపిస్కోపలియన్లు చెప్పుచున్నట్లుగా ఈ సేవా పరిచర్య అనునది సంఘమునకు ఇవ్వబడలేదుగాని కేవలము అపోస్తలులకు మరియు వారి వారసులు అనగా బిషప్పులకు మాత్రమే ఇవ్వబడినది అను దానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 18:17-20; మత్తయి 16:15-19; యోహాను 20:22-23; మత్తయి 28:19-20; 1పేతురు 2:5,9.

3.) కాల్వనిస్టిక్ సంఘములు, ప్రెస్బుటేరియన్లు, మెథడిస్టులు, ఇవాంజిలికల్ యునైటెడ్ బ్రదరన్‌వారు, ఇవాంజిలికల్ కాంగ్రిగేషనల్, ఇర్వింగైట్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా ఈ సేవా పరిచర్య అనునది మొత్తము సంఘమునకు ఇవ్వబడలేదుగాని సంఘములోని కొందరు ప్రత్యేకమైన వ్యక్తులకు మాత్రమే ఇవ్వబడినది. 1కొరింథీ 3:21-23; 2కొరింథీ 4:5; కీర్తనలు 68:11; 1 కొరింథీ 4:1; 1 పేతురు 2:9; 1పేతురు 5:20,3.

4.) క్వాకర్లు, యూనిటేరియన్లు, ఆత్మలను ఆరాధించువారు, కొన్ని కాల్వనిస్టిక్ సంఘములవారు, మెథడిస్టులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా దేవుని ప్రత్యేమైన పిలుపు లేకుండా ఎవరైనా బహిరంగముగా సంఘములో బోధించవచ్చును అను దానిని మనము తిరస్కరించుచున్నాము. యెహోషువా 3:1; యిర్మీయా 23:21; రోమా 10:15; 1కొరింథీ 12:29; హెబ్రీ 5:4.

5.) ఇర్వింగైట్లు, క్వాకర్లు, మెథడిస్టులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా దేవుని సంఘములో కార్యసాధకత్వములేని వారిని కూడా ఈదినాలలో వెంటనే దేవుడు తన సేవకులుగా పిలువగలడు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. 1తిమోథీ 3:2; 2తిమోథీ 2:2; తీతు 1:5.

6.) తూర్పు సనాతన సంఘములు, ఇవాంజిలికల్ కాంగ్రిగేషనల్ సంఘము, రోమను కాథలిక్ సంఘము, మెథడిస్టులు, మొరేవియన్లు ఇవాంజిలికల్ యునైటెడ్ బ్రదరన్ మొదలగువారు చెప్పుచున్నట్లుగా పరిచారకులుగా పిలువబడుట అను ధన్యత సంఘమంతటికి ఇవ్వబడలేదుగాని ఆత్మీయ సంఘ నాయకులైన బిషప్పులు పెద్దలు మొదలగువారికి ఇవ్వబడినది అను దానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 18:17-20; యోహాను 20:22-23; 1కొరింథీ 3:21-23; 2కొరింథీ 4:5; 1పేతురు 2:9, 5:2-3.

7.) తూర్పు సనాతన సంఘములు, రోమను కాథలిక్ సంఘము, ఇర్వింగైట్లు, మోర్మన్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా యాజకులకు ఇచ్చు అభిషేకమను సంస్కారము పరిశుద్ధాత్మ కుమ్మరింపుకొరకు,కృప ఇవ్వబడుట కొరకును మరియు చక్కని గుణవంతునిగా ముద్రింపబడుటకొరకు మాత్రమే క్రీస్తుచేత స్థాపించబడినది అనుదానిని మనము తిరస్కరించుచూన్నాము. పైవాక్యభాగములను చూడుము.

8.) రోమను కాథలిక్ సంఘము, తూర్పు సనాతన సంఘములు, ఎపిస్కోపలియన్లు ఇర్వింగైట్లు, మోర్మన్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా బిషప్పులచేత అపోస్తలులు ప్రవక్తలచేత, పెద్దలచేత అభిషేకింపబడినవారే నిజమైన సంఘపరిచారకులు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 18:17-20; అపో.కా 1:15-26; అపో.కా 6:1-6

9.) క్వాకర్లు, ఇవాంజిలికల్ యునైటెడ్ బ్రదరన్‌వారు, రక్షణ సైన్యము మరియు కాల్వనిస్టిక్ సంఘములు చెప్పుచున్నట్లుగా సంఘపరిచారకులుగా స్త్రీలు కూడా బహిరంగముగా ఉపదేశింపవచ్చును మరియు ప్రసంగించవచ్చును అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. 1కొరింథీ 14:34, 1తిమోథీ 2:11-12.

10.) రోమను కాథలిక్ సంఘము, తూర్పు సనాతన సంఘము, ఎపిస్కోపలియన్లు, ప్రెస్బుటేరియన్లు, ఇర్వింగైట్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా సంఘప్రణాళికలోని వివిధ పదవులు ర్యాంకులు దైవికముగా ప్రారంభమైనవేకాని మానవులకు సంబంధములేదు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. 1పేతురు 5:1; 1కొరింథీ 3:5; యోహాను 13:13-14; మత్తయి 23:8-10. (సువార్త పరిచర్య అనునది సంఘములో అత్యున్నతమైన కార్యము. దీనిని అధారముగా చేసికొని సంఘములో అన్ని పదవులు తీసుకొనిరాబడినవి. అంతేకాని ఈ పదవులలోకాని ర్యాంకులలోకాని ఎటువంటి బేధాలను ప్రభువు చెప్పలేదు. అందరు సమానులే అన్ని పదవులకూడా సమానమైన హోదా కలిగినవే కారణము కేవలము ప్రభువే అందరికంటే పైవాడు మిగతా సంఘ పదవులలో ఉన్నవారందరు సహోదరులలో ఒక భాగము. మత్తయి 23:8-10).

11.) రోమను కాథలిక్ సంఘము, తూర్పు సనాతన సంఘము, ఇర్వింగైట్లు, మోర్మన్లు చెప్పుచున్నట్లుగా కేవలము వాక్యముచేత పరిచారకులుగా అభిషేకించబడినవారే యాజకులుకాని మిగతా విశ్వాసులు యాజకులు కారు అను దానిని మనము తిరస్కరించుచున్నాము.1 పేతురు 2:9; ప్రకటన 1:5-6; ప్రకటన 5:10, 1కొరింథీ 3:5. (స్పష్టమైన పరిశుద్ధ గ్రంధ లేఖనముల ప్రకారము దేవుని ఎదుట క్రైస్తవులందరు యజకులే కాబట్టి పాతనిబంధన లేవీయుల పద్ధతిలో పరిచారకులు ప్రత్యేకమైన యాజకత్వముచేయరాదు.) హెబ్రీ 7:17-18; 1తిమోథీ 2:5; హెబ్రీ 4:16.

12.) రోమను కాథలిక్ సంఘము మరియు తూర్పు సనాతన సంఘము చెప్పుచున్నట్లుగా యజకులు మాత్రమే పాపములు క్షమించగలరు అను దానిని మనము తిరస్కరించుచూన్నాము. 1 పేతురు 2:9; మత్తయి 18:17-20;యోహాను 20:22-23. (పిలువబడిన మరియు అభిషేకింపబడిన దేవుని వాక్యపరిచారకులు ఈ విధముగా పాపములను క్షమిస్తూ దేవుని పేరిట పాపక్షమాపణ ప్రకటిస్తే మన ప్రియ ప్రభువైన క్రీస్తుకు వారికి తేడా లేకుండా పోతుంది. పాప క్షమాపణ కేవలము క్రీస్తు ద్వారా మాత్రమే సాధ్యము. పరిచారకులకు కేవలము పరిచర్య తాళపు చెవులు మాత్రమే ఇవ్వబడినవి.)

13.) కాల్వనిస్టిక్ సంఘములు, ఎపిస్కోపలియన్లు, ఇర్వింగైట్లు, యూనిటేరియన్లు, స్వతంత్ర ప్రొటెస్టెంట్లు చెప్పుచున్నట్లుగా వాక్యపరిచారకులు నిజముగా మరియి యదార్ధముగా పాపములను క్షమించలేరు గాని వారు పాపవిమోచనమును ప్రకటించగలరు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. మార్కు 2:7-10; మత్తయి 9:8; యోహాను 20:22-23; 2 కొరింథీ 4:5.

14.) రోమను కాథలిక్ సంఘము మరియు తూర్పు సనాతన సంఘములు చెప్పుచున్నట్లుగా యాజకునిముందు రహస్యముగా పాపములను ఒప్పుకొనుట అనునది దేవుని చేత ఆజ్ఞాపించబడినది మరియు పశ్చాతాప సంస్కారములో ఇది ఒక భాగమైయున్నదను బోధను మనము తిరస్కరించుచున్నాము. యోహాను 20:22-23; మత్తయి 9:2; 2 సమూయేలు 12:13. (రహస్యముగా యజకుని యెదుట పాపములను ఒప్పుకొనుట అనునది దేవునిచేత ఆజ్ఞాపించబడలేదుగాని ఇది వ్యక్తిగతముగా తనకుతనే దేవునిసన్నిధిలో చేయుటయే ఉన్నతమైన మార్గము.)

15.) కాల్వనిస్టిక్ సంఘములు చెప్పుచున్నట్లుగా వాక్యపరిచారకులు ముందు రహస్యముగా పాపములను ఒప్పుకొనుటఅనునది పోపుల పద్ధతి కనుక దానిని నిరాకరించవలెను అను దానిని మనము తిరస్కరించుచున్నాము. 2 సమూయేలు 12:13; యాకోబు 5:16.

16.) రోమను కాథలిక్ సంఘమువారు చెప్పుచ్నుట్లుగా పాపపు ఒప్పుకోలులో తాను చేసిన అన్ని పాపములను వరుసగా

ఒప్పుకొనవలసియున్నదని, దీనివలన ఏఏ పాపములు తీవ్రమైనవో వాటికి యాజకుడు పరిహారించుటలో సరిగా తీర్పుతీర్చి ఆ పాపిని సంతృప్తిపరచగలడు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. కీర్తనలు 19:12; మత్తయి 6:12; ప్రకటన 1:5-6; 1తిమోథీ 2:5. (పిలువబడిన మరియు అభిషేకించబడిన వాక్యపరిచారకునికి దేవుని వాక్యమును ప్రకటించుటయు మరియు పరిశుద్ధ సంస్కారములను సక్రమముగా నిర్వహించుటయు తప్ప వేరే పని యేమిలేదు. అతడు పాపికి సంతృప్తి కలిగించునట్లు వారి తీవ్రమైన పాపములను కనుగొని వాటిని క్షమించుటకు తాను న్యాయాధిపతి కాదు. పాపులు ఇటువంటి పనులద్వారా వారి పాపములనుండి రక్షించబడలేరు. కేవలము క్రీస్తు యందలి విశ్వాసమువలన కృపద్వారా మాత్రమే రక్షింపబడగలరు.)

17.) రోమను కాథలిక్ సంఘము, తూర్పు సనాతన సంఘములు, ఎపిస్కోపలియన్లు, ప్రెస్బుటేరియన్లు, మెథడిస్టులు, ఇవాంజెలికల్ యునైటెడ్ బ్రదరన్, ఇవాంజెలికల్ కాంగ్రేగేషనల్‌వారు చెప్పుచున్నట్లుగా పరిచర్య తాళపుచెవులు అనగా పరిచర్యచేయు అధికారము కేవలము ఎన్నికచేయబడిన ఆత్మీయ పరిపాలకులకు తప్ప సంఘమంతటికిలేదు అను బోధను మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 18:15-20; 1తిమోథీ 5:20; 1కొరింథీ 5:11-13; 2కొరింథీ 6-8.

18.) అనేక సంఘములవార చెప్పుచున్నట్లుగా సంఘకాపరి అనువాడు అద్దెకు తెచ్చుకొనుటకును, నెట్టివేయుటకును పనికివచ్చు ఒక ఉద్యోగి మాత్రమే అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. తీతు 2:15; హెబ్రీ 13:7,17.

(గమనిక:- పరిచర్యకు సంబంధించిన బైబిల్ సిద్ధాంతములను కాథలిక్ మరియు కాల్వనిస్టిక్ సంఘములు త్రోసివేసినవి.)

## 24. అంత్యక్రీస్తును గూర్చిన సిద్ధాంతము

## DOCTRINE OF THE ANTICHRIST

ఎ.) మనము నమ్మునదేమనగా ఘనత వహించిన ఈ అంత్యక్రీస్తు అనువాడు రోమను కాథలిక్ పోపుల కాలములోనే ఉద్భవించినాడు. ఎందుకనగా లేఖనములలో చెప్పబడిన మరి ముఖ్యముగా 2 థెస్సలోనికయుల పత్రికలో 2వ అధ్యాయములో అంత్యక్రీస్తు గురించి చెప్పబడిన హేనమైన కార్యములు ఈ రోమను పోపు మరియు అతని అనుచరులు చేయుచున్న కార్యములతో సరియైన పోలికగా ఉన్నది. ఎందుకనగా ఈ రోమను పోపు తాను ఒక్కడే ఈ భూమిమీద క్రీస్తు యొక్క ఉన్నతమైన నామము ధరించినవాడనని క్రీస్తు నామము క్రింద అనేకులను దేవుని వాక్యమునకు దేవుని ఆశీర్వాదములకును దూరపరచుచు తద్వారా ప్రజలను నిత్యనరకమునకు పాత్రులనుగా చేయుచున్నాడు. ఈవిధముగా సంఘములో బహిరంగము ఆరాధనలలోను బూటకపు గుర్తులతోను, సూచనలతోను, గొప్ప మాయలతోను ప్రజలను మోసపరచుచున్న ఇతని గురించి మనము జాగ్రత్త పడవలసియున్నది.

బి.) 2వ థెస్సలోనికయుల పత్రికలో 2వ అధ్యాయములో క్రైస్తవ సంఘమునకు గొప్ప శత్రువుగా చెప్పబడినవాడు ఈ రోమను పోపుగా మనము గుర్తించగలము. కాబట్టి అంత్యక్రీస్తును గురించి ఎదురుచూస్తూ అతని రాక త్వరలోనే జరుగబోయే గొప్ప చారిత్రిక సంఘటనగా భావిస్తున్న అనేకమందికి ఈ రోమను కాథలిక్‌లో అత్యంత శక్తిగలిగిన ఈ పోపు అనువాడే అంత్యక్రీస్తు అను సత్యమును తెలియజెప్పి వారు తప్పులో పడకుండా చూడవలసిన బాధ్యత మన మీద ఉన్నదని నమ్ముచున్నాము.

పైరెండు విషయములకు ఈ వాక్యభాగములను చూడుము. 2 థెస్స 2 అధ్యాయము; 1 తిమోథీ 4:2-3; 2 పేతురు 2:19-21; దానియేలు 11; ప్రకటన 17:9-18; ప్రకటన 13:13; యూదా 8.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1.) రోమను కాథలిక్ సంఘమువారు చెప్పుచున్నట్లుగా పోపు అనబడినవాడు సంఘమునకు బహిరంగ నాయకుడైయున్నాడని, క్రీస్తుకు ప్రత్యామ్నాయింగా, నిజమైన సంఘమునకు ఏమాత్రము సందేహములేని బోధకుడు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. ఎఫెస్సీ 1:22-23; కొలస్సీ 1:18; లూకా 22:25-26; మత్తయి 20:25-28; 1పేతురు 5:2-3; మత్తయి 23:7-11.

2. ) తూర్పు సనాతన సంఘములు, ఎపిస్కోపలియన్లు, మెథడిస్టులు, ఇవాంజిలికల్ యునైటెడ్ బ్రదరన్, మోర్మన్లు, ఇర్వింగైట్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా సంఘముమీద ప్రభుత్వము చేయుటఅనునది కేవలము పోపులు బిషప్పులు మొదలగు సంఘనాయకులకే క్రీస్తుద్వారా అప్పగింపబడినదని సంఘముమీద సంఘ సభ్యులందరికి అధికారము లేదనుదానిని మనము తిరస్కరించుచున్నాము. 2కొరింథీ 1:24, యాకోబు 4:12; అపో.కా 6:6; అపో.కా 15:22-23; అపో.కా 21:22; 3యోహాను 9.

3.) రోమను కాథలిక్ సంఘము చెప్పుచున్నట్లుగా రోమను కాథలిక్ సంఘము అనునది విశ్వాసులందరికి తల్లి మరియు బోధకురాలుగా చెప్పుబోధను మనము తిరస్కరించుచున్నాము. 1కొరింథీ 7:23; యోహాను 3:29-30; 1పేతురు 5:2-3; మత్తయి 23:7-11.

4.) తూర్పు కాథలిక్ సంఘములు, ఇవాంజిలికల్ కాంగ్రిగేషనల్ సంఘము, రోమను కాథలిక్ సంఘము, రక్షణ సైన్యము, మెథడిస్టులు, ఇవాంజిలికల్ యునైటెడ్ బ్రదరన్‌వారు నూతన యెరూషలేము సంఘములు మొదలగువారు చెప్పుచున్నట్లుగా దేవుడు ఆజ్ఞాపించని కట్టడలను కూడా నిర్ణయించుటకు సంఘమునకు అధికారముకలదు అను బోధను మనము తిరస్కరించుచున్నాము. 2థెస్స 2:3-4, 1కొరింథీ 7:23; యాకోబు 4:12; మత్తయి 28:19-20; 1పేతురు 5:2-3; కొలస్సీ 1:18, యెషయా 8:19-20; కొలస్సీ 2:8; గలతీ 1:8, మత్తయి 15:3-9; యెహోషువా 23:6; ద్వితీ.కా 4:2.

5.) తూర్పు సనాతన సంఘములు, ఇవాంజెలికల్ కాంగ్రిగేషనల్, ఎపిస్కోపలియన్లు, రోమను కాథలిక్ సంఘము, రక్షణ సైన్యము, ప్రెస్బుటేరియన్లు, మెథడిస్టులు, యునైటెడ్ బ్రదరన్ ఇన్ క్రైస్ట్, ఇవాంజిలికల్ యునైటెడ్ బ్రదరన్ మొదలగువారు చెప్పుచున్నట్లుగా సంఘ చట్టములను దేవుని ఆజ్ఞలుగా ఖచ్చితముగా మరియు జాగ్రత్తగా పాటించవలసియున్నది. 1 కొరింథీ 7:35, రోమా 12:1; కొలస్సీ 2:16.

6.) రోమను కాథలిక్ సంఘమువారు చెప్పుచున్నట్లు సేవకులుకాని విశ్వాసులకు వాక్య సిద్ధాంతములపై నిర్ణయములు తీసుకొను అధికారములేదనియు, వారికి సంఘ కౌన్సిల్ ఎన్నికలలో ఓటు వేసే హక్కులేదనియు మరియు సంఘ ప్రభుత్వములో పాలుపొందుటకు వారు అర్హులుకాదనియు చెప్పుబోధను మనము తిరస్కరించుచున్నాము. 1కొరింథీ 2:15, 1కొరింథీ 10:15; 1యోహాను 4:1; మత్తయి 7:15; అపో.కా 15:22; అపో.కా 21:22; రోమా 14:12; అపో.కా 17:11.

# 25. సంఘము మరియు ప్రభుత్వమును గూర్చిన సిద్ధాంతము

## DOCTRINE OF THE ANTICHRIST

ఎ.) సంఘము మరియు ప్రభుత్వముఅను ఈ రెండు దేవునిచేత చట్టము చేయబడినవై ఒకదానితోనొకటి కలుపుటకు వీలులేనివిగా ఉన్నవి. ఎందుకనగా అ రెండు పూర్తిగా వేరువేరు గమ్యములతో కూడుకొనినవని మనము నమ్ముచున్నాము.

బి.) సంఘము వలన దేవుడు మనుష్యులను రక్షించుటకు ఉద్దేశించుచున్నాడు అదేవిధముగా ప్రభుత్వము వలన దేవుడు మానవులలో బహిరంగ క్రమమును ఉంచుటకు ఉద్దేశించుచున్నాడని మనము నమ్ముచున్నాము.

పైరెండు విషయములకు ఈ వాక్యభాగములను చూడుము. మత్తయి 22:21; 1తిమోథీ 2:2

సి.) ఈ విథముగా వేర్వేరు ఉద్దేశ్యములతో దేవునిచేత ఏర్పాటు చేయబడిన ఈ సంఘము మరియు ప్రభుత్వము అనునవి సాధించవలసిన కార్యములు వేర్వేరుకూడా ఉన్నవని మనము నమ్ముచున్నాము.

డి.) సంఘమునకు దేవుడు నియమించిన ప్రకారము దేవుని వాక్యము బోధించుటతప్ప మరి ఏ ఇతర కార్యకలాపములను చేయకూడదు మరియు సమాజపరమైన అంశములు సంఘములోనికి రాకుండా జాగ్రత్తపడవలసియున్నది. అదేవిధముగా ప్రభుత్వము సమాజలోని ప్రజలు సరైనరీతిగా జీవించుటకు వీలుగా చట్టములను చేయుచూ క్రమము తప్పిన వారిని సరైనరీతిగా శిక్షించి తీర్పుచేయుటకును దేవుడు నియమించినాడని మనము నమ్ముచున్నాము.

పైరెండు విషయములకు ఈ వాక్యభాగములను చూడుము. యోహాను 18:11,36; రోమా 13:4.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1.) రోమను కాథలిక్ సంఘము మరియు కాల్వనిస్టిక్ సంఘములు చెప్పుచున్నట్లుగా ప్రభుత్వముపై అధికారము సంఘముయొక్క నిర్ణయము, ఆసక్తి వలన నియమింపబడవలెను మరియు ప్రభుత్వమునకు సంఘము దేవుని వాక్యముద్వారా సహాయపడుచుండవలెను అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. రోమా 13:1-2; 1తిమోథీ 2:1-3; 1పేతురు 2:13-15; మత్తయి 17:27; మత్తయి 22:21.

2.) క్వాకర్లు, మెన్నోనైట్లు, షేకర్లు, డ్యుంకర్డ్స్ మొదలగువారు చెప్పుచున్నట్లుగా క్రైస్తవులెవరుకూడా బహిరంగ సమాజకార్యక్రమములలో పాలుపంపులు పొందరాదు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 22:21; రోమా 13:1-2.

3.) దిద్దుబాటు ప్రెస్బుటేరియన్లు చెప్పుచున్నట్లుగా ఒకవేళ ప్రభుత్వరాజ్యాంగ చట్టము దేవుడు సర్వాధికారి అని గుర్తిస్తే అప్పుడు క్రైస్తవులు సమాజకార్యక్రమాలలో పాలుపంపులు పొందవచ్చును అను దానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 22:21; 1తిమోథీ 2:1-3.

4.) మెన్నోనైట్లు, క్వాకర్లు చెప్పుచున్నట్లుగా ప్రజలను శిక్షించుటకును, యుద్ధములు అధికారపూర్వకముగా ప్రకటించుటకు దైవికమైన హక్కు ఏ ప్రభుత్వమునకు లేదు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. రోమా 13:4, ఆది.కా 9:6, మత్తయి 26:52.

5.) మెన్నోనైట్లు, షేకర్లు, క్వాకర్లు, డ్యుంకర్డ్స్, నూతన యెరూషలేము సంఘములు, యెహోవా సాక్షులు మొదలగువారు చెప్పునట్లుగా క్రైస్తవులు సైనికులుమాదిరిగా ప్రభుత్వమునకు ఏమాత్రము సహకరించకూడదు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. లూకా 3:14; మత్తయి 8:5-7, అపో.కా 10:28.

6.) మెన్నోనైట్లు, డ్యుంకర్డ్స్, క్వాకర్లు చెప్పుచున్నట్లుగా క్రైస్తవులు ఎట్టిపరిస్థితులలోను ప్రమాణము చేయకూడదు మరియు చేయించకూడదు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. హెబ్రీ 6:16; ఆది.కా 14:22-23; యోహాను 14:9; 2 సమూయేలు 21:7, 2కొరింథీ 1:23; ఫిలిప్పీ 1:8.

## 26. వివాహమును గూర్చిన సిద్ధాంతము
## DOCTRINE OF THE MARRIAGE

ఎ.) దివ్యమైన వివాహ వ్యవస్థ అనగా ఒకే పురుషుడు మరియు ఒకే స్త్రీని కలిగియుండి జీవితాంతము వారిరువురు ఐక్యతో ఉండవలెను అని మనము నమ్ముచున్నాము.

రోమా 7:2; ఆది.కా 2:24; మత్తయి 19:4-6.

బి.) ఈ వివాహ వ్యవస్థ ద్వారా దేవుడు వారికి బిడ్డలను కలిగించి వారి శరీర ఆత్మీయ అవసరతలు తీర్చునట్లుగాను, మరియు వారికి మంచి అలవాట్లునేర్పి సమాజములో ఒకరికొకరు సహాయముచేసుకొనులాగున వారిని పెంచి మనుష్యులందరితోను సహవాసముతో మెలగులాగున ఈ పద్ధతిని దేవుడు ఏర్పరచి దానిని స్థిరపరచినాడు అని మనము నమ్ముచున్నాము.

ఆది.కా 24:58; ఆది.కా 1:28; ఎఫెస్సీ 5:33; 1కొరింథీ 7:2-5; ఆది.కా 2:22-24; కీర్తనలు 128:2-3.

సి.) వివాహము రద్దుచేయుటకు ఒకే కారణము ఉండవలెను అది వ్యభిచారమని మనము నమ్ముచున్నాము.

మత్తయి 5:32; మత్తయి 19:3-6; రోమా 7:2.

డి.) భార్యాభర్తలలో ఒక అమాయక భాగస్వామి ఇంకొకరిచేత కౄరముగా హింసింపబడి విడిచిపెట్టబడిన యెడల వారితోనే ఉండాలని ఏమిలేదు అని మనము నమ్ముచున్నాము.

1 కొరింథీ 7:15.

ఇ.) వివాహములో ప్రవేశించుటకు ముందుగా ప్రధానము జరుగవలసియుండును. కారణమేమనగా ప్రధానముద్వారా తల్లితండ్రుల అనుమతి తెలుపవడి, వివాహసంబంధమైన కట్టడలు నెరవేర్చబడగలవని మనము నమ్ముచున్నాము.

ఆది.కా 24:58; ఎఫెస్సీ 6:2-3; 1 కొరింథీ 9:5; లేవి.కా 18:6; లేవి.కా 20:11.

ఎఫ్.) సంఘసేవకులుగా ఉండుటకొరకు వివాహమును నిషేధించరాదని మనము నమ్ముచున్నాము.

1 కొరింథీ 9:5

జి.) క్రైస్తవులు వివాహమును సక్రమముముగాను మర్యాదగాను జరుపుటద్వారా వారి ఆత్మలకును ఇతరుల ఆత్మలకును సౌఖ్యమును కలిగించినవారై దేవుని మహిమ వివాహముద్వారా ప్రతిఫలింపజేసినవారగుదురని మనము నమ్ముచున్నాము.

రోమా 13:13; ఎఫెస్సీ 5:3-4; ఫిలిప్పీ 4:8.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1.) రోమను కాథలిక్ సంఘమువారు చెప్పుచున్నట్లుగా వివాహమనునది క్రీస్తుచేత స్థాపించబడిన ఒక సంస్కారము మరియు అది ఆయన కృపను తెలియజేయుచున్నను, పెండ్లికానివారిగా ఉండుట అనునది ఎన్నిక చేసుకొనకూడనిదైనా బ్రహ్మచారిగా ఉండుట దేవునికి ఎంతో సంతోషమును కలుగజేయుచున్నది అను బోధను మనము తిరస్కరించుచున్నాము. ఆది.కా 2:18; మత్తయి 19:4; యోహాను 2:1-11; కీర్తనలు 128; 1తిమోథీ 5:14. (వివాహము అనునది ఒక సంస్కారము కాదు. బ్రహ్మచారిగా ఉండి దేవుని సేవకులుగా మారుట అనునది పోపుయొక్క దౌర్జన్యపూరితమైన చర్య. దీనివలన పోపు తననుతానే అంత్య క్రీస్తుగా నిరూపించుకుంటున్నాడు.) మత్తయి 19:10-12; 1తిమోథీ 4:1-5.

2.) మోర్మన్లు చెప్పుచున్నట్లుగా వివాహమనునది మతములో ఒక భాగమైయున్నది మరియు వివాహము కాకుండా రక్షణలోని సంపూర్ణత్వమునకు ఎవరును రాలేరు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. 1 కొరింథీ 7:7,9, 25, 40.

3.) షేకర్లు చెప్పుచున్నట్లుగా పునరుత్థానుడైన క్రీస్తు బిడ్డలుగా విశ్వాసులైనవారు ఖచ్చితముగా వివాహము చేసుకొనరాదు అను బోధను మనము తిరస్కరించుచున్నాము. హెబ్రీ 13:4; ఎఫేస్సీ 5:3-5; 1కొరింథీ 6:9-10; 7:2; 9:5.

4.) రోమను కాథలిక్ సంఘము చెప్పుచున్నట్లుగా పాదిరీలు వివాహము చేసుకొనరాదు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. 1తిమోథీ 3:2-4; హెబ్రీ 13:4; 1తిమోథీ 2:3; 1కొరింతీ 9:5; మత్తయి 4:7.

5.) మోర్మన్లు చెప్పుచున్నట్లుగా బహుభార్యత్వము అనుదానిని లేఖనము నిషేధించలేదు పైగా దీనిని చేయవలెనని ఆజ్ఞాపించుచున్నది అను బోధను మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 19:4-6.

6.) రోమను కాథలిక్ సంఘమువారు చెప్పుచున్నట్లుగా ఆచారయుక్తమైన ప్రధానమునకు తల్లితండ్రుల అనుమతి అక్కరలేదు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. నిర్గ.కా 20:12; కొలస్సీ 3:20; నిర్గ.కా 22:16-17; సంఖ్యా.కా 30:4-6.

7.) రోమను కాథలిక్ సంఘమువారు చెప్పుచున్నట్లుగా రక్తసంబంధముగురించి మరియు ప్రధానముగురించి ఉన్న లేఖనపూర్వకమైన ఆజ్ఞలనుండి విముక్తిచేయుటకు సంఘమునకు అధికారము కలదు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. యాకోబు 4:12; 1కొరింథీ 7:23; మత్తయి 22:13; మత్తయి 15:3-9; ద్వి.కా 4:2; యెహోషువా 23:6.

8.) రోమను కాథలిక్ సంఘమువారు చెప్పుచున్నట్లుగా ఎంత తీవ్రమైన కారణమున్నను విడాకులు అనునవి మంజూరు చేయకూడదు మరియు అమాయక భాగస్వామికి ఎటువంటి పరిస్థితిలోను పునర్వివాహము చేయకూడదు అను బోధను మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 5:32; 1కొరింథీ 7:10,11, 15.

## 27. మృతుల పునరుత్థానమును గూర్చిన సిద్ధాంతము

## DOCTRINE OF THE RESURRECTION OF THE DEAD

ఎ.) అంత్యదినమందు మృతులైనవారు తిరగి లేచెదరని, వారి ఆత్మలు ప్రస్తుతమున్నట్లుగానే తిరిగి వారి శరీరములను ధరించుకొనునని మనము నమ్ముచున్నాము.

దానియేలు 12:2, యోబు 19:25-27, యోహాను 11:24-25.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1.) రోమను కాథలిక్ సంఘము, గ్రీకు కాథలిక్ సంఘములవారు చెప్పుచున్నట్లుగా ఎవరిపాపములకు ప్రాయిశ్చిత్తము చేయబడలేదో వారు చనిపోయిన తరువాత వారి ఆత్మలు నిత్యజీవములో ప్రవేశించకుండా వారి పాపములు పరిశుద్ధమగువారకు వారు మృతులలోకములోనే యుండవలసియున్నది. అయితే ఈ లోకములో బ్రతికియున్నవారి ప్రార్ధనలద్వారా ఆ చనిపోయినవారి ఆత్మలు మృతులలోకపు శిక్షనుండి తప్పించబడి నిత్యజీవములోనికి వెళ్ళగలరు అను బోధను మనము తిరస్కరించుచున్నాము. లూకా 23:43; లూకా 16:22-23; యోహాను 3:36; యోహాను 5:24; ఫిలిప్పీ 1:23; గలతీ 6:8-10; హెబ్రీ 9:27.

2.) తూర్పు సనాతన సంఘములు చెప్పుచున్నట్లుగా తీర్పు దినము ముందువరకు కూడా నీతిమంతులైనవారి ఆత్మలు పూర్ణ రక్షణను పొందుకొనలేరని, తీర్పు దినమువరకు పాపులైనవారి ఆత్మలు పూర్తి నరకశిక్షను పొందుకొనలేరనియు, అయితే నిరాశాపూర్వకమైన ఆ బంధకములనుండి ఆ ఆత్మలకు విడుదల అనునది క్రైస్తవ సంఘ ప్రత్యేక ఆరాధన ద్వారా విన్నపముల ద్వారా, పేదవారికి దానధర్మములద్వారా మరియు త్యాగపూరితమైన పుణ్యకార్యములద్వారా ఆ ఆత్మలకు విడుదల కలదు అను దానిని మనము తిరస్కరించుచున్నాము. లూకా 23:43; లూకా 2:29; ప్రసంగి 11:3; మత్తయి 7:13-14; సామెతలు 11:7.

3.) షేకర్లు, మోర్మన్లు మరియు ఆత్మలను ఆరాధించువారు చెప్పుచున్నట్లుగా తీర్పు దినమునకు ముందుగా పాపులుగా చనిపోయినవారి ఆత్మలు మారుమనస్సు పొందుకొనుటకు అవకాశముగలదు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. యోహాను 9:4; ప్రసంగి 11:3; సామెతలు 11:7.

4.) యూనిటేరియన్లు చెప్పుచున్నట్లుగా చనిపోయినవారి ఆత్మలు పరలోక ఆనందమునుగాని నరకశిక్షను గాని అనుభవించలేవు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. హెబ్రీ 9:27; లూకా 16:19-31; లూకా 23:43.

5.) అడ్వెంటిస్టులు, ఏడవదిన ఆరాధాన సంఘమువారు చెప్పుచున్నట్లుగా ఆత్మలుకూడా నశింపదగినవి కనుక వెళ్ళిపోయినవారి ఆత్మలు అటు పరలోకమునకుగాని ఇటు నరకమునకుగాని వెళ్ళకుండా సమాధులలోనే నిద్రపోతూఉంటాయి అనుబోధను మనము తిరస్కరించుచున్నాము. ఆది.కా 25:8; యోహాను 17:24; ప్రకటన 6:10; లూకా 16:19-31; 1 కొరింథీ 5:6-8.

6.) యూనివర్సలిస్టులు, ఆత్మలను ఆరాధించువారు, క్రైస్తవ శాస్త్రజ్ఞులు, ఆధునికవాదులు చెప్పుచున్నట్లుగా మానవుల ఆత్మలు చనిపోయిన

తరువాత మరొక మంచి ప్రపంచములో ప్రవేశింపగలవు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. లూకా 16:19-31; మత్తయి 22:31-32; మత్తయి 10:28; మత్తయి 25:41.

7.) యూనిటేరియన్లు, క్వాకర్లు, షేకర్లు, నూతన యెరూషాలేము సంఘములు, యూనివర్సలిస్టులు, రస్సెలైట్లు, క్రైస్తవ శాస్త్రజ్ఞులు, ఆధునికవాదులు మొదలగువారు చెప్పుచున్నట్లుగా శరీర పునరుత్థానము అనునదిలేదను బోధను మనము తిరస్కరించుచున్నాము. దానియేలు 12:2; యోహాను 11:24-25; మత్తయి 22:31-32; 1కొరింథీ 15:12.

8.) ఇర్వింగైట్లు, అడ్వెంటిస్టులు, మోర్మన్లు, రస్సెలైట్లు, ప్రిమెల్లేనరియన్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా తీర్పు దినమునకు ముందుగా క్రీస్తుతోకూడా నీతిమంతులు వెయ్యేండ్లు ఈ భూమిమీద రాజ్యపరిపాలన చేయుదురు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. యోహాను 5:28-29, 2 థెస్స 1:7; అపో.కా 17:31; ప్రకటన 20:4.

## 28. తీర్పును గూర్చిన సిద్ధాంతము

## DOCTRINE OF THE JUDGMENT

ఎ.) అంత్యదినమందు క్రీస్తు సజీవులకును మృతులకును తీర్పు చేయుటకు ప్రత్యక్షముగా వచ్చునని మనము నమ్ముచున్నాము.

అపో.కా 1:11; అపో.కా 17:31; రోమా 14:10; మత్తయి 25:31-46.

బి.) యుగయుగములవరకు క్రీస్తునందు విశ్వాసముంచినవారిని ఆయన తన మహిమలోనికి తీసుకొనును అనిమనము నమ్ముచున్నాము.

సి.) ఆయనను తమ విమోచకునిగా నిరాకరించినవారందరిని నిత్యనాశనమునకు పంపగలడని మనము నమ్ముచున్నాము.

పైరెండు విషయములకు ఈ వాక్యభాగములను చూడుము. 2 కొరింథీ 5:10; మత్తయి 25:31-46.

**లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.**

1.) నూతన యెరూషలేము సంఘములు, షేకర్లు, యూనిటేరియన్లు, యూనివర్సలిస్టులు, క్రైస్తవ శాస్త్రజ్ఞులు, ఆధునికవాదులు చెప్పుచున్నట్లుగా సజీవులకును మృతులకును తీర్పు చేయుటకు క్రీస్తు ఈ లోకమునకు తిరగిరాడని చెప్పు బోధను మనము తిరస్కరించుచున్నాము. 1 థెస్స 5:1-3; మత్తయి 25:31-46.

2. ఏడవదిన ఆరాధన సంఘమువారు చెప్పుచున్నట్లుగా క్రీస్తు న్యాయ పీఠము ఎదుట అందరూ తీర్పు కొరకు రావలసిన అవసరములేదు అనుబోధను మనము తిరస్కరించుచున్నాము. 2 కొరింథీ 5:10; రోమా 14:10.

3.) అడ్వెంటిస్టులు, రస్సెలైట్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా క్రీస్తు యొక్క రెండవ రాకడ సమయమును ముందుగానే గుర్తించవచ్చును అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. మత్తయి 24:36, లూకా 21:34-36; మార్కు 13:32; 2 పేతురు 3:10.

4.) కాంగ్రిగేషనల్ క్రిష్టియన్లు, ఇర్వింగైట్లు, మోర్మన్లు, అడ్వెంటిస్టులు, రస్సెలైట్లు, ప్రిమిల్లేనరియన్లు మొదలగువారు చెప్పుచున్నట్లుగా తీర్పుదినమునకు ముందుగా క్రీస్తు ఈ భూమిమీద వెయ్యేండ్ల పరిపాలనను స్థాపించును అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. లూకా 17:20-21, రోమా 14:17, యోహాను 18:36, 1 కొరింథీ 3:21-23; 2 తిమోథీ 4:18; 1 థెస్స 4:16, యోహాను 14:3; మత్తయి 25:31-46.

# 29. నిత్య జీవము మరియు నిత్య నరకమును గూర్చిన సిద్ధాంతము

## DOCTRINE OF ETERNAL LIFE AND ETERNAL DAMNATION

ఎ.) ఆశీర్వదింపబడినవారు నిత్యజీవమునకు పోవుదురని మనము నమ్ముచున్నాము.

1 థెస్సలొని 4:16-17 ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైనవారు మొదటలేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడా ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము. కాగా సదాకాలము ప్రభువుతోకూడా ఉందుము.

ప్రకటన 2:10 ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవుచున్నాడు. పదిదినములు శ్రమ కలుగును, మరణమువరకు నమ్మకముగా ఉండుము. నేను జీవకిరీటము ఇచ్చెదను.

యోహాను 14:2 నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను.

బి.) అదేవిధముగా అనీతిమంతులు నిత్యనరకములోనికి పోవుదురని మనము నమ్ముచున్నాము.

2 థెస్సలొని 1:7-10 ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడా పరలోకమునుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడనివారికిని ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచువారికి శ్రమయు, శ్రమపొందుచున్న మీకు మాతోకూడా విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే. ఆదినమున తన పరిశుద్ధులయందు మహిమపరచబడుటకును, విశ్వసించినవారందరియందు ప్రశంసింపబడుటకును, ప్రభువు వచ్చినప్పుడు అట్టివారు ఆయన సముఖమునుండియు ఆయన ప్రభావమందలి మహిమనుండియు పారదోలబడి, నిత్యనాశనమను దండన పొందుదురు. ఏలయనగా మేము మీకిచ్చిన సాక్ష్యము మీరు నమ్మితిరి.

అదేవిధముగా మత్తయి 25:35-46 వచనములనుకూడా పరిశీలింపుము.

**<u>లేఖనానుసారముకాని ఈ క్రింది బోధలను మేము తిరస్కరించుచున్నాము.</u>**

1.) యూనిటేరియన్లు, ఆధునికవాదులు, లాడ్జెరి మొదలగువారు చెప్పుచున్నట్లుగా మనుష్యులందరు పరలోకములో నిత్యరక్షణను స్వాస్థ్యముగా పొందుకొందురు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. హెబ్రీ 4:3,9; మార్కు 16:16; యోహాను 3:18,36.

2.) యూనివర్సలిస్టులు, యూనిటేరియన్లు, షేకర్లు, మోర్మన్లు, ఆత్మలను ఆరాధించువారు, అతివాదులు, రస్సెలైట్లు, ఏడవదిన ఆరాధన సంఘమువారు, ఆడ్వెంటిస్టులు, ఆధునికవాదులు చెప్పుచున్నట్లుగా చెడ్డవారు నిత్యనరకములో శ్రమపొందరు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. 2 థెస్స 2:7-10; యెషయా 16:24; దానియేలు 12:2; మత్తయి 25:41; మత్తయి 5:26.

3.) ఏడవదిన ఆరాధన సంఘమువారు, ఆడ్వెంటిస్టులు, రస్సెలైట్లు చెప్పుచున్నట్లుగా చెడ్డవారు పూర్తిగా నిర్మూలనము చేయబడుదురు అనుదానిని మనము తిరస్కరించుచున్నాము. ప్రకటన 14:11; ప్రకటన 21:8; మత్తయి 25:41; మార్కు 9:43-48.

